ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, డిసెంబరు 2, 2008

12 వ శా. స. XV స. వాల్యూం -- IX నంబరు -- 2

శక సంవత్సరము - 1930, అగ్రహాయణం - 11

## TUESDAY, THE 2nd DECEMBER, 2008

**12 L.A. XV S. VOL-- IX No. - 2**

**11 - agrahayan, 1930 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాధ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ కె. నగేష్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచారి |
| | | శ్రీ జి.ఎల్. నవర్సింహారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( పదిహేనవ సమావేశము : రెండవ రోజు)**

**మంగళవారము, డిసెంబరు 2, 2008**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము
వాయిదా తీర్మానముల గురించి
**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము -1)
**3.** సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు
**4.** సభా సమక్షము నందు పెట్టబడిన పత్రములు
**5.** ప్రభుత్వ బిల్లు
**2008,** ఆంధ్రప్రదేశ్ ద్రవ్య బాధ్యత, బడ్జెటు నిర్వహణ (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

6. ప్రకటనలు
   1. ప్యానల్ అధ్యక్షుల పేర్ల పట్టిక
   2. గౌరవ సభ్యులు గంటా శ్రీనివాసరావు రాజీనామా గురించి
   3. గౌరవ సభ్యులు కొలక లక్ష్మణమూర్తి అరెస్టు మరియు విడుదల గురించి
7. సంతాప ప్రతిపాదనలు
   1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కొట్రికి క్రిష్ణమూర్తి మృతిపట్ల
   2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ గోవాడ మల్లిఖార్జునరావు మృతిపట్ల
   3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీమతి జయలక్ష్మి దేవమ్మ మృతిపట్ల
   4. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కలిదిండి విజయ నరసింహ రాజు మృతిపట్ల
   5. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ మృతిపట్ల

8. జీరో అవర్
9. ప్రత్యేక ప్రస్తావన
10. లఘుచర్చ
    బాబ్లీ ప్రాజెక్టు గురించి
11. ప్రకటన
    బిల్సుకు ఎమెండ్‌మెంట్స్ గడువు గురించి
12. సభా కార్యక్రమము
    డీజిల్, పెట్రోలు, వంట గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ నిరసన చేస్తున్న ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడం గురించి

-------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today. One given notice of by Sri G Kishan Reddy garu 'regarding the need to enhance the remunerative prices to Cotton and Groundnut crops due to low yielding on account of inferior quality of seeds' is disallowed.

The other Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu 'regarding providing the need to enhance the salaries of employees appointed under Indira Kranthi Scheme by regularizing their services and to strengthen the I.K.P. Employees and also for construction of buildings for women society in all villages in Metpally constituency' is also disallowed.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరల తగ్గింపు

ప్రశ్న నెం.11 (10029 )

సర్వశ్రీ యనమల రామకృష్ణుడు (తుని), దేవినేని ఉమా మహేశ్వర రావు (నందిగామ), జి . సాయన్న (సికింద్రాబాద్ – కంటోన్మెంటు), జి ఎస్ ఎస్ శివాజీ (సోంపేట), కె అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం), కె . వెంకటేశ్వర రావు (గుడివాడ) – గౌరవనీయులైన ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ ముడిచమురు, అంతర్జాతీయంగా పెరిగిన కారణంగా గత 5 సంవత్సరాలలో అనేక పర్యాయాలు పెట్రోలు, డీజిలు, గ్యాస్‌ధరలు పెరిగినందువల్ల రాష్ట్రప్రజల జీవన ప్రమాణాలపై పడిన భారం ఎంత ?

ఆ ఇటీవల పెట్రోలు, డీజిలు, గ్యాస్ ధరలు గణనీయంగా తగ్గినప్పటికీ, కేంద్రప్రభుత్వం వాటి ధరలను తగ్గించక పోవడానికి సంబంధించిన కారణాలను రాష్ట్రప్రభుత్వం విశ్లేషించడం జరిగిందా ?

ఇ భారాన్ని తగ్గించి, వినియోగదారులకు, సాధారణ, మధ్యతరగతి ప్రజలకు సహాయం అందించేందుకు ఏవేని ప్రత్యామ్నాయ చర్యలను చేపట్టాలని ప్రతిపాదించడం జరిగిందా ?

ఈ ఆ విషయమై కేంద్ర ప్రభుత్వాన్ని వత్తిడి చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ?

**వాణిజ్య పన్నుల శాఖమంత్రి (ఆహార, పౌర సరఫరాలు శాఖమంత్రి తరపున ) (శ్రీ కొణతాల రామకృష్ణ, )ః**

అ. ఈ విషయం కేంద్రప్రభుత్వానికి సంబంధించింది . ఆయిల్ కంపెనీ నుండి సేకరించిన సమాచారంం ఆధారంగా, 4 నుండి ఇప్పటివరకు వరుసగా లీటరుకు రు . 18 . 71, రు . 13 . 81ల నికర పెరుగుదలతో పెట్రోలు, డీజిలు ధరలు 10 సార్లు పెంచి 6 సార్లు తగ్గించడం జరిగింది, ఎల్‌పిజి విషయంలో, గృహావసరాలకు సంబంధించిన 14 . 2 కిలోగ్రాముల ఎల్‌పిజి సిలెండరు ధర సిలెండరుకు రు . 37 .21ల నికర పెరుగుదలతో 2004 నుండి ఇప్పటివరకు 4 సార్లు పెరిగింది .

ఆ ఈ విషయం, కేంద్రప్రభుత్వం, అంతర్జాతీయ మార్కెటులోని ప్రస్తుత ఆయిల్‌ధరల ఆధారంగా కేంద్రప్రభుత్వంతో జరిపిన పూర్వ సంప్రదింపుల తరువాత దేశావ్యాప్తంగా పెట్రోలియం ధరలను నిర్ధారించునట్టి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు సంబంధించినది .

ఇ ఎటువంటి ప్రత్యామ్నాయ చర్యలను ప్రతిపాదించడం జరగలేదు . అయితే, వినియోగదారులపై భారాన్ని తగ్గించేందుకు 7 . 6 . 2008 నుండి ప్రతి గృహ వినియోగ ఎల్‌పిజి రీఫిల్‌పై రాష్ట్రప్రభుత్వం రు . 50 ల సబ్సిడీ ఇచ్చింది .

ఈ కేంద్రప్రభుత్వం, ఆయిల్ కంపెనీలు, ఈ విషయాన్ని పరిశీలిస్తున్నాయి . తదనుసారంగా తగినచర్య తీసుకోవడమవుతుంది .

శ్రీ వై . రామకృష్ణుడు ః అధ్యక్షా, ఈ ప్రైస్‌రైజ్ అనేది బర్నింగ్ ఇష్యూగా తయారయింది . ప్రైస్‌రైజ్ రోజురోజుకు పెరగడం, మన ఇన్‌ప్లేషన్ చూస్తే 13 శాతం పెరిగిన తరువాత కొన్ని మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఐటమ్స్‌లో తగ్గింది తప్ప ఫుడ్ ప్రొడక్ట్స్, ఆర్టికల్స్‌లో తగ్గలేదు . ఈ ఇన్‌ఫ్లేషన్ పెరిగినందున కామన్‌మ్యాన్ గానీ, మిడిల్‌క్లాస్ ఫ్యామిలీస్ గానీ చాలా ఇబ్బంది పడుతున్నారు . ఆ రోజు కేంద్ర ప్రభుత్వంగానీ, రాష్ట్రప్రభుత్వంగానీ చెప్పింది క్రూడాయిల్ ప్రైస్ ఇంటర్నేషనల్ మార్కెట్‌లో

పెరుగుతుంది కాబట్టి ధరలు పెరగడం చాలా సహజం అని మాట్లాడడం జరిగింది. ఈ రోజు దాదాపు క్రూడాయిల్ ప్రైస్ 60 శాతం వరకు తగ్గింది. ఈ విధంగా తగ్గిన తరువాత ఏదైతే ఆ రోజు కేంద్రప్రభుత్వంగానీ, రాష్ట్రప్రభుత్వంగానీ చెప్పారో, క్రూడాయిల్ రేటు ఇంటర్నేషనల్‌గా పెరుగుతుంది కాబట్టి ఆటోమ్యాటిక్‌గా ఇన్‌ఫ్లేషన్ పెరుగుతుంది, అన్ని ధరలు పెరుగుతాయని చెప్పారు. ఇపుడు తగ్గిన తరువాత కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు దీనిని తగ్గించాల్సిన అవసరం ఉంది. క్రూడాయిల్ రేటు ఎప్పుడయితే 60 శాతం తగ్గిందో దానికి సంబంధించి ప్రైస్‌రైజ్‌ను కూడా 60 శాతం తగ్గించాల్సిన అవసరం ఉంది. అటువంటటిదానిపై కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఎటువంటి చర్య తీసుకోలేదు. కానీ మంత్రిగారు ఇది కేంద్రప్రభుత్వానికి సంబంధించిదని ఒకమాట చెప్పారు. కేంద్రప్రభుత్వానికి సంబంధించినా, రెగ్యులేట్ చేసే అధికారం రాష్ట్రప్రభుత్వానికి ఉంది. ఆ విధంగా చేయాల్సిన బాధ్యత ఉంది ఇప్పటివరకు ప్రైస్‌రైజ్ తగ్గించడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కేంద్రప్రభుత్వాన్ని ఈ విషయంపై ఇంతవరకు సంప్రదించారా ? ఈ రోజు ధనిక, పేద వర్గాల మధ్య అంతరం పెరుగుతున్నది. పేదప్రజల కష్టాలు పెరుగుతున్నాయి. జిఎస్‌డిపి తగ్గిపోవడం గానీ, పర్చేజింగ్ పవర్ తగ్గిపోతున్నది. పర్చేజింగ్ పవర్ తగ్గి ధరలు పెరిగిపోతుంటే సామాన్యుడు చాలా ఇబ్బందులలో ఉన్నాడు. సామాన్యప్రజలను ఆదుకోడానికి, ధరలు తగ్గించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ? కేంద్రప్రభుత్వంతో ఏవిధమైన మంతనాలు జరిపారు ? కేందప్రభుత్వం తగ్గించే సూచన కనిపిస్తుందా ? 60 శాతం క్రూడాయిల్ రేటు ఇంటర్నేషనల్‌గా తగ్గితే, దానికనుగుణంగా ధరలు తగ్గించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఇప్పటివరకు అటువంటి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోలేదు. భవిష్యత్తులో ఏమన్నా చేస్తారా ?

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు : అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా పెట్రోలు, డీజిలు వాడకం మొత్తం ఎంత జరుగుతున్నది ? ఈ రోజు స్పెషల్ పెట్రోలు, ప్రీమియం పెట్రోలు, ప్రీమియం డీజిలు అని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా అన్నిప్రధాన నగరాలలో, పట్టణాలలో ఈ విధంగా దోపిడీ చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా, స్పెషల్ పెట్రోలు , ప్రీమియం పెట్రోలు మీద రు. 5, అలాగే స్పెషల్ డీజిలు, ప్రీమియం డీజిలు మీద రు. 4 లు వసూలు చేస్తుంటే రాష్ట్రప్రభుత్వానికి బాధ్యత లేదా ? విమానాలకు ఇంధనం పన్ను 33 నుండి 4 శాతానికి తగ్గించారు. రైతుప్రభుత్వం అని చెప్పే మీరు ట్రాక్టర్లకు ఎందుకు తగ్గించలేదు ? ఆయిల్ స్పేర్స్‌కు ఎందుకు తగ్గించలేకపోయారు. ఈ అమ్మకం పన్నుద్వారా గత నాలుగున్నర సంవత్సరాలుగా మీకు ఎంత ఆదాయం వచ్చింది ? దీనికి తగ్గించడానికి ఎందుకు ప్రయత్నం చేయలేదు ? చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, సంవత్సరానికి పెట్రోలియం ప్రొడక్ట్స్‌కు సంబంధించి పెరుగుదల, తరుగుదలగానీ పూర్తిగా కేంద్రప్రభుత్వం ఆయిల్ కంపెనీలకు నిర్ధారించే దానిపైన ఆధారపడి ఉంటుంది. వాస్తవానికి కేంద్రప్రభుత్వం భారాన్ని చాలా ఎక్కువగా భరిస్తూ, సామాన్యుడికి ఈ భారాన్ని భరించే పరిస్థితి కష్టం కాబట్టి, కేంద్రప్రభుత్వమే భరిస్తూ, ఇప్పుడు ఉన్న బ్యారల్ 40 డాలర్స్ 2003-04 లో ఉన్నపుడు, క్రూడ్ కాస్ట్ 150 డాలర్ల వరకు ఆగస్టు వచ్చేప్పటికి పెరిగివున్న పరిస్థితి ఏర్పడింది. సుమారు రెండు లక్షల కోట్లు లోటు దీనిద్వారా క్రాస్ సబ్సిడైజేషన్ వలన ఏర్పడుతున్నది. అయినపటికీ సామాన్యుడికి 67 డాలర్స్ బేస్‌వాల్యూ మీద తీసుకుని ధరలు పెరుగుదల చేశారు తప్ప మిగిలింది సామాన్యుడికి పాసాన్ చేయలేదు. గతంలో ఎన్‌డిఏ ప్రభుత్వం

18 డాలర్లుగా బ్యారల్ ధర పెరిగితే పూర్తిగా సామాన్యుడికే పాసాన్ చేశారు . ఇప్పుడు అట్లా కాకుండా ఇంటర్నేషనల్ మార్కెట్‌లో బ్యారల్ ఈరోజు ఉదయానికి 50 డాలర్లు ఉంది . ఇప్పుడు ప్రభుత్వం కూడా ఈ మధ్యనే పెట్రోలియం శాఖమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది . కొన్ని రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టి అది ఎలక్షన్ యాక్ట్ వయొలేషన్ అని చెప్పి తగ్గించే ఆలోచనలో ఉన్నామని ప్రకటించినా, వారికి నోటీసులు ఇచ్చే కార్యక్రమం జరిగింది . ఇప్పటికి కేంద్రానికి 1 లక్ష 50 వేల కోట్లు డెఫిసిట్ ఆయిల్‌పూల్ ఎకౌంట్‌లో ఒక్క పెట్రోలియం ప్రొడక్ట్స్‌లోనే ఉంది . ఇవన్నీ భరిస్తూ, సామాన్యుడికి పాసాన్ చేయకుండా బడ్జెట్ ద్వారా భరించాలని నిర్ణయం తీసుకోవడంతో, ఎన్నికలు అయిన తరువాత కేంద్రప్రభుత్వం దీనిపైన తీవ్రంగా ఆలోచించి తగ్గించే ఆలోచనతో ఉందని తెలియజేస్తున్నాను .

ఉ. 8.40

MR SPEAKER: Before we take up the supplementaris, pertaining to what the government has stated, it will be much better if we convert it into the debate. The House cannot do anything.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, స్టేట్ గవర్నమెంట్ కూడా చేయవచ్చు. ఎందుకంటే స్టేట్ గవర్నమెంట్ కూడా ఒక వైపు రెవిన్యూస్ పెరుగుతున్నాయని చెబుతున్నారు తప్ప ధరలు విపరీతంగా పెరిగినపుడు ఆల్టర్‌నేటివ్ మెజర్స్‌ను స్టేట్ గవర్నమెంట్ తరపున ఆలోచించడం లేదు. మీరు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చేస్తుందని చెబుతున్నారు కాని వారేమీ చెప్పడంలేదు.

గత 2 సంవత్సరాల నుంచీ ఇన్‌ఫ్లేషన్ విపరీతంగా పెరుగుతోంది. ఫుడ్ ఆర్టికల్స్, ఫుడ్ ప్రొడక్ట్స్ మీద ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతూ పోతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమీ పట్టించుకోవడంలేదు. మా హయాంలో కూడా ఈ విధంగా రేట్లు పెరిగినపుడు అనేక రకాలైన ఆల్టర్‌నేటివ్ మెజర్స్ చేపట్టడం జరిగింది. ప్రతిరోజూ మానిటర్ చేసే వాళ్లము. రైతు బజార్లను పెట్టాము, ప్రజల మీద భారం పడకుండా ఎలక్టెడ్ గవర్నమెంట్స్ చేయవలసిన బాధ్యత వున్నది. స్టేట్ గవర్నమెంట్స్ ఆ విధంగా చేయాలి. మా పరిధిలో లేదంటే, మీరు రెగ్యులేట్ చేసే అవకాశం వుంది. మీరు కన్సెషన్లు ఇచ్చే అవకాశం వుంది. గ్యాస్ మీద మీరు రు.50 ఎట్లా తగ్గించారు ? ఆ విధంగా మీరు పెట్రోలియం, డీజిల్ రేట్ల విషయంలో కూడా చేయవచ్చు కదా. మిమ్మల్ని కూడా ఎన్నుకున్నారు కదా. మరి ఎన్నుకున్నపుడు ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ధరలను అరికట్టడంలో ఫెయిల్ అయ్యాయి ? ఇంత భారం సామాన్యుడి మీద పడుతూ వుంటే ఇప్పటి వరకూ ఎటువంటి చర్యా తీసుకోలేదు. ఇంతకు ముందు 170 డాలర్లు ఒక బారెల్ మీద రేటు వుంటే, ఇప్పుడు అది 50 డాలర్లకు వస్తే, ఆ వ్యత్యాసాన్ని కామన్ మేన్‌కు అందించడం లేదనేదే మా ప్రధానమైన ప్రశ్న. దాని మీద చర్య తీసుకోవడం లేదు.

మేము అడిగితే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అంటారు, వారిని అడిగితే వారు ఇది స్టేట్ గవర్నమెంట్స్‌కు సంబంధించిందని అంటారు. ఈ విధంగా రెండు ప్రభుత్వాలూ దోబూచులాడుతూ పేదల మీద విపరీతమైన భారం పడుతున్నప్పటికీ ఎవరూ కూడా పట్టించుకోవడం లేదు. ఒక కాంక్రీట్ డెసిషన్ తీసుకుని ఏ విధంగా మధ్యతరగతి ప్రజలను ఆదుకుంటారో మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్(కర్నూలు) : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఆయిల్ కంపెనీల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా చెబుతున్నారు తప్ప కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడామనే మాట ఇందులో ఎక్కడా లేదు. అంటే రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ కంపెనీల మీద ఆధారపడుతుంది తప్ప, వారు ఇచ్చే స్టాటిస్టిక్స్ మీదనే ఆధారపడుతుంది తప్ప కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడే అలవాటు మన రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కడా వున్నట్లుగా లేదు. పెట్రోలియం ధరలు పెరిగితే నిత్యావసర వస్తువుల మీద ఆ ప్రభావం పడి, ప్రజా జీవితం మీద అది ప్రతిబింబిస్తుంది. అది కేంద్ర ప్రభుత్వ వ్యవహారమే కావచ్చు. కాని అంతర్జాతీయ మార్కెట్‌లో గణనీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు పడిపోతున్నపుడు, రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి ఏమైనా టేకప్ చేసిందా ? ఈ రకంగా అంతర్జాతీయ మార్కెట్‌లో రేట్లు పడిపోతున్నాయి, అందుకని తగ్గించండని రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా కేంద్ర ప్రభుత్వాన్ని అడిగిందా లేదా అనేది చెప్పండి.

మా ప్రభుత్వం రైతు ప్రభుత్వం, రైతు ప్రభుత్వమని అంటారు. ఒక ఎకరం భూమిని ట్రాక్టర్‌తో దున్నితే గతంలో రు.400 – రు.500 మధ్య రేటు తీసుకునేవారు. కాని ఈ డీజిల్ రేట్లు పెరిగిన తరువాత ఒక ఎకరం దున్నడానికి రు.600 తీసుకుంటున్నారు. మరి ఇది రైతు మీద భారం కాదా ? ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. ఇంత సీరియస్ ఇస్యూ అయినపుడు మీరు నెగోషియేట్ చేసారా లేదా ? వెస్ట్ బెంగాల్‌లో పెట్రోలియం ధరలు పెరిగినపుడు అక్కడి రాష్ట్ర ప్రభుత్వం అమ్మకం పన్నును తగ్గించడం జరిగింది. ఆ పెరిగిన ధరల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే తీసుకున్నది. ఇక్కడ మన రాష్ట్ర ప్రభుత గ్యాస్ మీద పెరిగిన భారాన్ని కొంత వరకూ తీసుకున్నది. అమ్మకంపన్ను మన రాష్ట్రంలోనే హయ్యస్ట్. దానిని తగ్గించవచ్చు కదా ? పెట్రల్, డీజిల్ రేట్లు పెరిగిన నేపధ్యంలో మీరు అమ్మకం పన్నును తగ్గిస్తారా లేదా ? ఎలక్షన్లు అయ్యాక కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుందో లేదో తెలియదు కాని, అమ్మకం పన్నును రాష్ట్ర ప్రభుత్వం తగ్గిస్తుందో లేదో స్పష్టమైన ఒక ప్రకటనను చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. రాజేందర్ (కమలాపురం): అధ్యక్షా, బారెల్‌కు రు.10 డాలర్లు పెరిగితే ఆయిల్ కంపెనీలు లాస్ అవుతున్నాయి, లాస్ అవుతున్నాయని ప్రచారం చేసి వితిన్ డేస్‌లోనే వారు రేట్లు పెంచుకున్నారు. 150 డాలర్లు నుంచి రు.50 డాలర్లకు బారెల్ ధర పడిపోయినప్పటికీ, ఇంత వరకూ రేట్లు తగ్గించకపోవడంలో ప్రభుత్వ ఆంతర్యమేమిటి ? ఇంతకు ముందు గఫూర్ గారు చెప్పినట్లుగా, అమ్మకం పన్నులో మన రాష్ట్రం హయ్యస్ట్. పెట్రోల్ మీద 33 శాతం, డీజిల్ మీద 22.25 శాతం వున్న అమ్మకం పన్నును కొంచమైనా తగ్గించవచ్చు కదా ? ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన రెసిషన్‌తో విలవిలలాడుతున్నారు. అనేక ప్రైవేటు కంపెనీలు ఉద్యోగులను తీసివేయడమే కాదు, ఉద్యోగస్తుల జీతాలను కూడా తగ్గిస్తున్న దౌర్భాగ్యకరమైన పరిస్థితులు వచ్చాయి. చాలా మంది పెద్ద పెద్ద ఆర్థికవేత్తలు పేపర్లలో వ్రాసిన ఆర్టికల్స్ ఏమిటంటే, రు.4000లతో బ్రతికే ఒక కుటుంబం ఈ రోజు బ్రతికేందుకు రు.8000 కావలసి వస్తోంది. అంత ఆర్థిక సంక్షోభంలో వున్న ఈ పరిస్థితులలో ఈ సమస్యను గురించి ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమైన విషయం .

కొనబోతే కొరివి, అమ్మబోతే అడివి అన్నట్లుగా వున్న ఈ పరిస్థితులలో సామాన్యుడికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, మధ్యతరగతి ప్రజల మీద భారం పడకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, ఎన్‌డిఎ ప్రభుత్వం వున్నపుడు అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరిగినపుడు మన దగ్గర రేట్లను పెంచేందుకు, రేట్లు త గ్గినపుడు మన దేశంలో రేట్లను

తగ్గించడానికి వీలు కల్పిస్తూ ఒక చట్టాన్ని తీసుకువచ్చారు. ఇప్పుడు ఎలక్షన్లు వున్నాయి కాబట్టి తగ్గించలేమని అంటున్నారు. ఎస్సెన్షియల్ కమాడిటీస్‌కు సంబంధించి ఎలక్షన్లతో సంబంధం వుందని నేను భావించడంలేదు. దాని మీద ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 143 డాలర్ల నుంచి సుమారు 50 డాలర్లకు తగ్గించడం జరిగింది. ఇంత తగ్గినా కూడా మన దగ్గర రేట్లు తగ్గించకపోవడంలో ఆంతర్యమేమిటంటే, రిలయన్స్ వంటి ప్రైవేటు ఇండస్ట్రీలకు సహాయం పూర్తి స్థాయిలో చేయాలనే వీరి ఉద్దేశ్యంగా కనపడుతుంది.

అట్లాగే విమాన ఛార్జెస్‌కు సంబంధించి రు.71000 నుంచి రు.45000 లకు తగ్గించారు. విమాన ఛార్జెస్‌ను తగ్గిస్తారు కాని, సామాన్యవర్గాలపై భారం పడుతూ వుంటే, ప్రేక్షక పాత్ర వహిస్తారా ? డీజిల్ ఛార్జెస్‌ను పెంచినందువల్ల రైతులు అప్పుల పాలయ్యే పరిస్థితి వుంది. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. పెట్రోల్ మీద 33 శాతం చొప్పున, డీజిల్ మీద 22.25 శాతం చొప్పున అమ్మకం పన్నును పెంచి, ప్రభుత్వ ఖజానాను నింపుకోవడం తప్ప సామాన్యుడికి ఉపయోగంలేదు. దీని మీద మంత్రి గారు స్పష్టమైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి (బాపట్ల): అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధర రు.50 లను మన రాష్ట్ర ప్రభుత్వమే ఈనాడు భరిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బారెల్ ధర బాగా తగ్గిపోయినప్పటికీ, కేంద్ర మంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఎలక్షన్ కోడ్ వుందని చెప్పడం జరిగింది. 5 రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్నాయి, ధరలు ఎట్లా తగ్గిస్తారని ఇ.సి. నోటీసు కూడా ఇవ్వడం జరిగింది. ఇప్పుడు మార్కెట్‌లో చూస్తే, డీజిల్‌కు సంబంధించినంత వరకు ఏ బంక్‌కు వెళ్లినా ఒరిజినల్ డీజిల్ లేదు, రిఫైన్డ్ డీజిల్ మాత్రమే వున్నదని చెప్పి లీటరుకు రు.3, 4 ఎక్కువ వసూలు చేస్తున్నారని అంటున్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుతవ్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్ నగర్): అధ్యక్షా, పెట్రోలియం, డీజిల్, ఇతర పెట్రోలియం ఉత్పత్తులపై రాష్ట్ర ప్రభుత్వానికి సాలీనా ఎంత లాభం వస్తుంది ? అమ్మకం పన్ను కాని, అన్ని రకాల పన్నులు కలుపుకుంటే మొత్తం ఎంత ఆదాయం వస్తోంది ? ఈ రోజు విమాన ఛార్జీల మీద మనం టాక్స్ తగ్గించాము. దాని ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఎంత నష్టపోతున్నది ? ఈ రెండింటికీ స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, వాస్తవానికి ఇది కేవలం పెట్రోలియం ఉత్పత్తులకు సంబంధిన ప్రశ్న. పెద్దలు రామకృష్ణుడు గారు మాట్లాడుతూ, ఇతర వస్తువుల గురించి కూడా అడిగారు. సాధారణంగా పెట్రోలియం ఉత్పత్తు ల రేట్లు పెరిగినపుడు ఇతర ధరలు కూడా పెరగడం జరుగుతుంది. అదర్ ఇంప్లికేషన్లు కూడా వుంటాయి. అందుకే గతంలో ముఖ్యమంత్రి గారు, వంటగ్యాస్ మీద కేంద్ర ప్రభుత్వం రు.50 పెంచినపుడు అది కన్‌జూమర్‌కు పాసాన్ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వమే భరించే విధంగా నిర్ణయం తీసుకున్నారు. అందువల్ల సుమారు రు.312 కోట్ల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించడానికి సంసిద్ధత వ్యక్తం చేసారు. ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది.

అంతే కాకుండా ధరల పెరుగుదల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఏదైతే పప్పు దినుసులు – రెడ్ గ్రామ్‌ను రు.30 లకే చౌక ధరల దుకాణాల ద్వారా సరఫరా చేయాలని నిర్ణయం తీసుకుని ఆ విధంగా సరఫరా చేయడం జరుగుతోంది. పామ్ ఆయిల్ కూడా రు.30 లకే సరఫరా చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ధరలను నియంత్రించే విషయంలో ఈ రెండు చర్యలూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలే.

పెట్రోలియం ఉత్పత్తులకు సంబంధించి కేంద్రాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కోరడం జరిగింది. కేంద్రం కూడా ఇదివరకే సానుకూలంగా స్పందించింది, త్వరలోనే నిర్ణయం తీసుకుంటుంది. దీని మీద ఎక్కువ మాట్లాడితే ఎన్నికల సంఘం కోడ్ సమస్య ఒకటుంది.
ఉ.8.50

దీనితోపాటుగా ఎల్‌పిజి విషయంలో గతంలో అయితే రాష్ట్ర ప్రభుత్వం టాక్స్ 16 శాతం వుండేది. దానిని ఇప్పుడు 4 శాతానికి తగ్గించడం జరిగింది. దాని మీద సుమారు రు.200 కోట్ల ఆదాయం తగ్గుదల రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చింది. ఈ విధంగా టాక్స్ తగ్గించే నిర్ణయం కూడా మా ప్రభుత్వం తీసుకుంది. వెస్ట్ బెంగాల్ వారు పెట్రోలియం ఉత్పత్తుల మీద టాక్స్ తగ్గించే కార్యక్రమం చేసారని చెప్పారు. మనం వంట గ్యాస్ మీద తగ్గించే కార్యక్రమం చేసాము. వారు వంట గ్యాస్ మీద ఒక్క పైసా కూడా తగ్గించలేదే ? ఇది ఈ ప్రభుత్వ విధానం .

నేను ఇప్పటికీ కూడా చెబుతున్నాను, కేంద్ర ప్రభుత్వానికి సుమారు రు.1.5 లక్షల కోట్ల ఆయిల్ పూల్‌లో డెఫిసిట్ వున్నప్పటికీ, ఇదంతా పాసాన్ చేయకుండా ప్రభుత్వమే భరిస్తూ, రేట్లు తగ్గించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇది రైతు పక్షపాత ప్రభుత్వంగా కనిపించడం లేదు, డీజిల్ రేట్లు బాగా పెంచారని అన్నారు. వాస్తవానికి ఎన్‌డిఏ ప్రభుత్వ కాలంలో 18 డాలర్లు క్రూడ్ ఆయిల్ రేట్లు పెరిగితే డీజిల్‌ను సుమారు 115 శాతానికి పెంచారు. అప్పుడు రు.16 డీజిల్ రేటు పెరిగింది. అంటే అప్పుడు ఇంటర్నేషనల్ మార్కెట్‌లో 18 డాలర్లు పెరిగితేనే మీరు రు.16 పెంచారు. ఇప్పుడు సుమారు రు.100 డాలర్లు పెరిగితే మేము మాత్రం రు.13.80 పెంచడం జరిగింది. దయచేసి వాస్తవాలను గమనించాలని కోరుతున్నాను.

అప్పుడు ఇంటర్నేషనల్ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ రేట్లు పెరిగినందువల్ల కేంద్ర ప్రభుత్వానికి వచ్చిన నష్టం మొత్తాన్ని ప్రజల మీద టాక్సుల రూపంలో రుద్దారు. కాని ఇప్పుడు ఈ ప్రభుత్వం మాత్రం ఆ విధంగా చేయలేదు. ఇప్పుడు 58 శాతం మాత్రమే ధరలు పెరిగాయి. గతంలో 115 శాతం డీజిల్ మీద పెంచారు. పెట్రోలియం మీద 37 శాతం పెంచారు. మీది నిజంగా రైతు బాంధవ ప్రభుత్వమే అయితే, డీజిల్ మీద రేట్లు తగ్గించాల్సింది. ఇప్పుడు మా ప్రభుత్వం రైతు బాంధవ ప్రభుత్వం కాబట్టి డీజిల్ మీద తక్కువ పెంచే కార్యక్రమం చేయడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ, మారుతున్న పరిణామాల వల్ల ఇప్పుడు రేట్లను తగ్గించే కార్యక్రమాన్ని పరిశీలించడం జరుగుతుంది, ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడారు, త్వరలోనే దానిపై ఒక సానుకూలమైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం) ః అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పెట్రోల్ మీద రు.1800 కోట్లు, డీజిల్ మీద రు.4950 కోట్లు, మొత్తం రు.6,750 కోట్ల అదనపు భారం ప్రజలపై పడింది. ఆ డిటెయిల్స్ అన్నీ నా దగ్గర వున్నాయి, మంత్రి గారి దగ్గర కూడా వుంటాయి.

రెండో విషయం ఏమిటంటే, పెట్రోల్ పైన, డీజిల్ పైనా భారత దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనంత రేటు ఇక్కడుంది. ఢిల్లీలో పెట్రోల్ పైన 20 శాతం, డీజిల్ పైన 12.5 శాతం వుంటే, ఉత్తర ప్రదేశ్‌లో పెట్రోల్ పైన 25 శాతం, డీజిల్ పైన 21 శాతం వున్నాయి. గుజరాత్‌లో పెట్రోల్ పైన 28 శాతం, డీజిల్‌పైన 24 శాతం వుంటే, మధ్యప్రదేశ్‌లో పెట్రోల్ పైన 22.75 శాతం, డీజిల్ మీద 8.34 శాతం వున్నాయి. మన రాష్ట్రంలో మాత్రం 33 శాతం పెట్రోల్ పైన, డీజిల్ పైన 22.5 శాతం చేశారు. మంత్రి గారూ, దీనిని దోపిడీ అంటారా మరేమంటారో చెప్పాలి.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

అది మేము పెంచింది కాదు, మీరే పెంచారు. అవన్నీ కావాలంటే నేను ప్రూవ్ చేస్తాను. ఇక రెండో విషయం ఏమిటంటే, టర్నోవర్ టాక్స్. మేము అధికారంలో వున్నపుడు 2 శాతం టర్నోవర్ టాక్స్‌ను డీలర్లే భరించే విధంగా ఇన్‌సిస్ట్ చేయడం జరిగింది. ఆ విధంగా టర్నోవర్ టాక్స్ 2 శాతాన్ని డీలర్లే భరించేవారు. అంటే ఆయిల్ కంపెనీలే భరించేవి. మీరు వచ్చిన తరువాత ,' వ్యాట్ 'ను కూడా దీంట్లో కలిపి పెంచారు.

మేము రైతు ప్రభుత్వమని మంత్రి గారు చెబుతున్నారు. రైతుకు డీజిల్ మీద టాక్స్ 22.25 శాతం అయితే విమానాలలో ప్రయాణించే వారికి మాత్రం 4 శాతం టాక్స్ వుంటుంది. మీది రైతు ప్రభుత్వమా ? లేక రైతు దగా ప్రభుత్వమా అనేది మీరు ఆలోచించుకోవలసిన అవసరం వుంది. పేద వారు, మధ్య తరగతి వారు ఆర్‌టిసి బస్సులలో, ఆటోలలో ప్రయాణిస్తారు. అటువంటి వారికి మీరు వేసే టాక్స్ 22.25 శాతం . విమానాలలో తిరిగే వారికి మాత్రం మీరు వేసే టాక్స్ 4 శాతం. మీ ప్రభుత్వం పేదల ప్రభుత్వమా, లేక కోటీశ్వరుల ప్రభుత్వమా అనేది ఆలోచించుకోవాలి.

వారి దగ్గర డబ్బులు లేవు, వారిపై టాక్స్ ఎక్కువ. మీరు విమానాలలో కంఫర్టబుల్‌గా పోవాలి. అందుకు టాక్స్ తక్కువ. అటువంటి వారికి మీరు పూర్తిగా సహకరిస్తారు. ఆర్‌టిసి బస్సులలో, ఆటోలలో తిరిగే పేదవారికి, మధ్య తరగతి వారికీ మీరు సహకరించే పరిస్థితులలో లేరు.

ఇంకొక విషయం ఏమిటంటే, లోక్‌సభలో చిదంబరం గారు చెబుతారు, క్రూడ్ ఆయిల్ ధర 67 డాలర్లకు తగ్గితే మేము కన్‌సిడర్ చేస్తామని అంటారు. నెక్స్ట్ డే మీ ప్రధాన మంత్రి గారు అంటారు, ఎట్టి పరిస్థితులలో కూడా తగ్గించడానికి వీలు లేదని అంటారు. ఇంకొక ప్రక్కన పెట్రోలియం మంత్రి గారంటారు, ఇప్పట్లో ధరలు తగ్గించడానికి వీలు లేదని అంటారు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

ఆయన దేశానికి ప్రధానమంత్రే కావచ్చు, మీ పార్టీకి చెందిన ఆయన కాబట్టి మీ ప్రధానమంత్రే. అది గుర్తు పెట్టుకోండి. రాబోయే రోజులలో ఇవన్నీ ప్రజలే నిర్ణయిస్తారు. 20-11-2008 నాడు క్రూడ్ ఆయిల్ ధర 48.70 డాలర్లు వుంది. 67 డాలర్లకు వస్తేనే తగ్గిస్తామని ఆ రోజు ఫైనాన్స్ మినిస్టర్ మాట్లాడితే మరి

48.70 డాలర్లకు తగ్గితే రేట్లు ఎందుకు తగ్గించలేదని అడుగుతున్నాను. ఎందుకు ఇంత కాలయాపన అంటున్నాము. మీరు ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారా ? ఈ విధమైన బాధలు వున్నాయని మీరు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారా అని అడుగుతున్నాను. మీరు ఎప్పుడూ ఆ ప్రయత్నమే చేయలేదు. ఎప్పుడు ధరలు పెరిగితే అప్పుడు మీ ఆదాయం పెరుగుతుందని ఆలోచిస్తారు తప్ప మరొకటి కాదు. 33 శాతం రాష్ట్ర ప్రభుత్వం టాక్స్, 17 శాతం సెంట్రల్ ఎక్సైజు, రోడ్ సెస్ కొంత, మొత్తం కలుపుకుంటే, 52 శాతం టాక్సుల రూపేణా పోతోంది. అటు రాష్ట్రం కాని, ఇటు కేంద్రం కాని డబుల్ టాక్స్ పెంచుకునే పరిస్థితి వచ్చింది.

మీరు వచ్చిన తరువాత 4-6-2004 నాడు పెట్రోల్ రేటు రు.37.84 వుంటే, ఈ రోజు అది రు.56.65 అయింది. అంటే రు.18.81 పెరిగింది. అంటే 50 శాతం కంటే ఎక్కుగా పెంచారు. డీజిల్ విషయంలో అయితే రు.24.48 ఆ రోజు వుంటే ఈ రోజు దానిని రు.38.25 చేసారు. అంటే రు.13.76 పెంచారు. అంటే 50 శాతం కంటే ఎక్కువగా పెంచారు. రెండింటిలో కూడా మీరు 50 శాతం కంటే ఎక్కువగా పెంచి ఈ రోజు మాట్లాడుతున్నారు.

గ్యాస్‌కు రు.100 తగ్గిస్తామని మీ ఎలక్షన్ మానిఫెస్టోలో చెప్పారు. మీరు అధికార ంలోకి వచ్చిన తరువాత, కేంద్ర ప్రభుత్వం రేటు పెంచితే మీరు నిమ్మకు నీరెత్తినట్లుగా కూర్చున్నారు. ఆడవారిని మీరు దగా చేసారు. 9 సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా, ఎన్నో గ్యాస్ కనెక్షన్లను అడిగిన వారందరికీ ఇచ్చాము. మీరు వచ్చాక సబ్సిడీ ఇవ్వాలని గ్యాస్ ఇవ్వడమే మానేసారు. బ్లాక్ మార్కెట్‌లో రు.500 నుంచి రు.800 వరకూ పెట్టి గ్యాస్‌ను కొనే దుస్థితి మహిళలకు వచ్చింది. మీకు కావాలంటే నేను చూపిస్తాను, నేను ప్రూవ్ చేస్తాను. ఇవన్నీ ఫాక్ట్స్ అండీ.

మంత్రి గారు మాట్లాడుతూ పప్పు ధాన్యాలపై సబ్సిడీ ఇస్తున్నామని అన్నారు. పప్పు ధాన్యాలు ఎక్కడున్నాయి, మీ ఇళ్లలో వున్నాయేమో నాకు తెలియదు కాని, ఫెయిర్ ప్రైస్ షాపులలో మాత్రం లేవు. పేపర్ల మీద వున్నాయి. పేపర్ల మీద చూపిస్తూ ప్రజలను మోసం చేసే పరిస్థితికి వచ్చారు. అందు చేత రైతులకు, పేద వారికీ రేట్లను తగ్గించే విషయం గురించి ఆలోచించండి. కోటీశ్వరులను మరింత కోటీశ్వరులుగా చేస్తూ, వారికి మేలు చేసారు మీరూ, మీ సెంట్రల్ గవర్నమెంటూ.

**ఉ.9.00**

ఈ రోజు విమానాలకు ఉపయోగించుకునే ఫ్యూయల్ ధరలు మాత్రమే ఎందుకు తగ్గించారు?కామన్ మ్యాన్‌కు అవసరమైన పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు పెంచాల్సిన అవసరమొచ్చిందని నేను కేంద్రాన్ని అడుగుతున్నాను. అదేమాదిరిగా మీరు ఇంకొక మాట చెప్పారు. మీరు 2004లో ఎన్నికలు జరిగిన సందర్భంలో ఆ రోజున ఎన్‌డిఎ గవర్నమెంటు ధరలు బాగా పెంచిందని మేము అధికారంలోకి వస్తే తగ్గిస్తామని చెప్పారు. మీ ఎలక్షన్ మ్యానిఫెస్టోలో డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గిస్తామని ఉపన్యాసాలు కూడా ఇచ్చారు. ఎన్‌డిఎ గవర్నమెంటు ధరలు బాగా పెంచిందని అప్పుడు మాట్లాడి మీరు ఓట్లు రాబట్టుకొని ఇప్పుడు 50, 60 శాతం పెంచారంటే దీనిని ఏ విధంగా జస్టిఫై చేసుకుంటారో మంత్రి గారు చెప్పాల్సిన అవసరముంది.

శ్రీ కొణతల రామకృష్ణ: అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు చాలా విపులంగా ఉపన్యాసమిచ్చారు. వారు చెప్పిన వాటన్నిటికీ ఇంచుమించు నేను సమాధానం చెప్పటం జరిగింది. తమరు అనుమతిస్తే ఇంకా విపులంగా చెప్పటానికి కూడా సిద్ధంగా వున్నాను. ఎల్పిజి మీద రు. 50 ఈ ప్రభుత్వం తగ్గించటం ద్వారా రు. 312 కోట్ల భారాన్ని భరిస్తోందని ఇంతకుముందే చెప్పాను. అంతే కాకుండా మేము అధికారంలోకి వచ్చేసరికి దాని మీద సేల్స్ ట్యాక్స్ 16 శాతం వుంటే ఇప్పుడు మేము నాలుగు శాతానికి తగ్గించటం జరిగింది. పెట్రోల్, డీజిల్ ధరలు దేశంలో ఎక్కడా లేని పద్ధతుల్లో ఇక్కడే వున్నాయని చెబుతున్నారు. ఆ ఘనత ప్రతిపక్ష నాయకులకే దక్కుతుంది. ఎందుకంటే వారు మద్దతిచ్చిన ఎన్డిఎ అధికారంలో వున్నప్పుడే వాటి ధరలను పెంచిన పుణ్యం వారికే దక్కుతుంది. కొత్తగా మేము పెంచిదేమీలేదు. ఇంకా మేం వచ్చిన తరువాత తగ్గించే కార్యక్రమం చేస్తున్నాము.

(డాక్టర్ నాగం జనార్థన రెడ్డి మరియు శ్రీ N. దివాకర్ రావు గారలచే అంతరాయం )

వారు మద్దతిచ్చిన ఎన్డిఎ అధికారంలో వున్నప్పుడు 2002లో అడ్మినిస్ట్రేటివ్ ప్రైస్ మెకానిజం అనే ఒక సిస్టం తీసుకొచ్చి అంతర్జాతీయంగా పెట్రోలియం క్రూడ్ ధరలలో పెరుగుదల లేక తరుగుదల వుంటే వాటిని ఎప్పటికప్పుడు పాసాన్ చేయాలనే ఒక చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేయటం జరిగింది. పెట్రోల్, డీజిల్ ధరల విషయంలో ఇది రైతు బాంధవ ప్రభుత్వం కాబట్టి ఎట్లా పెంచుతారంటూ ప్రతిపక్ష నాయకులు చాలా గొడవ పెడుతున్నారు. వారు మద్దతిచ్చిన ఎన్డిఎ అధికారంలో వున్నప్పుడు ఒక బ్యారల్‌కు 18 డాలర్లు పెరిగితే 115 శాతం మేరకు అంటే రు.16 పెంచారు. ఇప్పుడు వంద డాలర్లు పెరిగితే మేం కేవలం రు. 13.80 పైసలు మాత్రమే పెంచాము. వారు అధికారంలో వున్నప్పుడు పెంచితే అది ఒక రకంగా సమంజసమంటారు. వారు అధికారంలో లేనప్పుడు మేం పెంచితే ఇది అన్యాయమని చెప్పటం చాలా అన్యాయం. వారు ప్రధానంగా డీజిల్ ధరల గురించి ప్రస్తావించారు కాబట్టి నేను దాని గురించి స్పష్టంగా చెబుతున్నాను. అప్పుడు 18 డాలర్లకే అంత పెంచితే ఇప్పుడు వంద డాలర్లకు సమారు 250 శాతం పెరిగింది. అయినప్పటికీ సామాన్యునిపై భారం పడకూడదని మేం కేవలం రు. 13.81 పైసలు మాత్రమే పెంచటం జరిగింది. ఎన్డిఎ హయాములో పాసాన్ చేసినట్లు మేం కూడా నిర్ణయం తీసుకొనివుంటే ఇంకొక రు. 40 లేదా రు. 50 పెంచాల్సివుండేది. కాని మేం ఆ కార్యక్రమం చేయలేదు. సామాన్యుల మీద భారం పడకూడదనే వుద్దేశంతో కేంద్రం ఆ నష్టాన్ని భరిస్తున్నది. ఆ ప్రకారం మొన్న ఆగస్టు నాటికే సుమారు రెండు లక్షల కోట్ల రూపాయలు భరించటం జరిగింది. ఇప్పటి వరకు ఇంకొక లక్షా 50 వేల కోట్లు వుంటుంది. అయినాసరే కేంద్రం భరించటానికి సిద్ధపడి వినియోగ దారులకు బెనిఫిట్‌ను పాసాన్ చేయాలనే ఆలోచనతో వుంది. ఇక పెట్రోల్ విషయానికి వస్తే గతంలో ఎన్డిఎ ప్రభుత్వం 37 శాతం అంటే రు.16.94పైసలు పెంచారు. ఇప్పుడు మేం 50 శాతం పెంచటం జరిగింది. అంటే డీజిల్ ఎక్కువగా పెంచితే సామాన్యులపై అధిక భారం పడుతుందన్న ఉద్దేశంతోనూ, మాది రైతు బాంధవ ప్రభుత్వం కాబట్టి పెట్రోల్ ధరలు కొంచెం ఎక్కువగా పెంచటం వలన సామాన్యునిపై భారం తగ్గించటానికే అటువంటి కార్యక్రమం చేపట్టాము. మాది రైతు బాంధవ ప్రభుత్వం కనుకే ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం కాని, అక్కడ కేంద్ర ప్రభుత్వం కాని డీజిల్, పెట్రోల్‌మరియు ఫర్టిలైజర్స్ విషయంలో మా ప్రభుత్వాలు భరిస్తున్నసబ్సిడీల గురించి తెలియజేస్తాను. వారు అధికారంలో వున్నప్పుడు 2003-04లో రు. 15 వేల కోట్లు మాత్రమే ఫర్టిలైజర్స్ మీద క్రాస్‌సబ్సిడీ ఇవ్వగా మేం అధికారంలోకి వచ్చిన తరువాత లక్షా 30 వేల కోట్లు రైతులకు బెనిఫిట్‌గా పాసాన్ చేయటం జరిగింది. అట్లాగే కిరోసిన్ మీద రు. 25 వేల కోట్లు క్రాస్ సబ్సిడీగానూ, ఎల్పిజి మీద సుమారు రు. 30 వేల కోట్లు కేంద్రం సబ్సిడీగా భరించేకార్యక్రమం చేస్తున్నది. వాటితో పాటు గత ఏడాది రు. 75 వేల కోట్ల రూపాయల డెఫిసిట్‌ను వాటి కోసం బడ్జెట్‌లో భరించటం జరిగింది. ఇప్పుడు ఫర్టిలైజర్స్‌మరియు పెట్రోలియం ప్రాడక్ట్స్ రెండింటికీ కలిపి సుమారు రెండు లక్షల 50 వేల కొట్లు కేంద్రం సబ్సిడీగా భరించి సామాన్యుడికి మేలు చేసే కార్యక్రమం చేస్తున్నది. ఇన్ని చేస్తున్నా రైతులకు ఏమీ చేయటం లేదని వారు చెప్పడం చాలా విచారించదగిన విషయం. ఇక పప్పు దినుసలు రు.

30కి కిలో చొప్పు ఎక్కడా ఇవ్వటం లేదని కేవలం కాంగ్రెస్ నాయకుల ఇళ్లలో మాత్రమే ఇస్తున్నారంటూ మాట్లాడారు. వారి సొంత గ్రామంలోని ఏదైనా ఒక రేషన్ దుకాణం వద్దకెళ్లి కూర్చొని చూస్తే రు. 30కి ఒక కిలో చొప్పున కంది పప్పును ఎంతమంది నిరుపేదలు రేషన్‌షాపుల ద్వారా కొనుక్కుంటున్నారో తెలుస్తుంది. ఈ విధంగా వాస్తవాలు వదిలిపెట్టి వారు అధికారంలో వున్నప్పుడు ఒక రకంగా, అధికారంలో లేనప్పుడు మరో రకంగా తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడటం చాలా అన్యాయం. కాబట్టి సవరించుకొని మాట్లాడాలని ప్రతిపక్షనాయకులకు మీ ద్వారా మనవి చేస్తున్నాను.

(అంతరాయం )

MR. SPEAKER: That is enough. మనం మొదటి ప్రశ్నపైనేవున్నాము. Already you have taken thirty-five minutes for this question alone.

( ప్రొటెస్ట్ చేస్తామంటూ ప్రతిపక్ష పార్టీల అభ్యర్థన ....... అంతరాయం )

MR. SPEAKER: This question has been dwelt quite elaborately. Let us leave it here. The Minister has given the Government version. మీరు ధరలు తగ్గించాలని కోరుతున్నారు. ఆ విషయంలో గవర్నమెంట్ వర్షన్ ఏమిటన్నది వాళ్లు చెప్పారు. ఎలక్షన్ కమీషన్ యొక్క ఇన్‌స్ట్రక్షన్స్ వున్నాయి. ధరలు తగ్గించే విషయంలో కేంద్రం దృష్టికి తీసుకెళతామని చెబుతున్నారు కదా? మీరు చెప్పేది మీరు చెబుతున్నారు. వారు చెప్పేది వారు చెబుతున్నారు. ఇప్పటికే 40 నిమిషాలయిపోయాయి. (Addressing Sri N. Chandrababu Naidu) Do you want to register your protest?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నేను చాలా స్పెసిఫిక్‌గా అడిగాను. రాష్ట్ర ప్రజానీకం కూడా తెలుసుకోవాల్సిన అవసరముంది. విమానాలకుపయోగించే ఫ్యూయల్‌ను కేంద్ర ప్రభుత్వం ఇటీవల తగ్గించిన మాట వాస్తవమా కాదా? అదేమాదిరిగా ఫ్యూయల్‌పై ట్యాక్సును గతంలో వున్న 33 శాతం నుంచి 4 శాతానికి తగ్గించి పేదరైతులకుపయోగపడే డీజిల్‌కు మా త్రం 22.25 శాతం ఛార్జ్ చేస్తూ దీనిని ఏ విధంగా జస్టిఫై చేసుకుంటారో మంత్రి గారు చెప్పాలి. మీది పేదల ప్రభుత్వమంటూ ఈ విధంగా రౌండాఫ్ చేసుకుంటూ పోతూ పేదల మీద భారం మోపుతున్నారు. ఎన్నికల సందర్భంలో మీ ముఖ్యమంత్రి చెప్పాతే. మీ నాయకురాలు సోనియా గాంధీ గారు చెప్పారు. ఎన్‌డిఏ ప్రభుత్వంలో పెరిగిపోయినపెట్రోల్, డీజిల్ ధరలు మేం అధికారంలోకి వచ్చాక తగ్గిస్తామన్నారు. గ్యాస్ సిలిండర్‌కు రు. వంద చొప్పున తగ్గిస్తామని చెప్పారు. మీ ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా పెట్టారు. ఈ రోజు మీరు పెట్రోల్‌పైన చూస్తే61.32 శాతం అంటే దాదాపు 62 శాతం ట్యాక్సుల రూపేణా కేంద్రం కాని, రాష్ట్రం కాని వసూలు చేసుకుంటున్నారు.డీజిల్ పైన 42.26 శాతం వసూలు చేస్తున్నారు. ఇంటర్నేషనల్ మార్కెట్లో ధరలు పెరిగాయంటున్నారు. ఇంటర్నేషనల్ మార్కెట్లో ధరలు పెరిగితే మీరు ట్యాక్సులు తగ్గించుకోమని మేము ఎన్నో సార్లు చెబుతూనే వున్నా మీరు తగ్గించటం లేదు. వెస్ట్‌బెంగాల్లో తగ్గించారు కాని మీరు మాత్రం తగ్గించటం లేదు.

ఉ.9.10

ఈరోజు క్రూడ్ ఆయిల్ బ్యారెల్‌కు 67 డాలర్లు తగ్గడం వల్ల మేము కూడా పెట్రోలు ధరలు తగ్గించే విషయాన్ని కన్సిడర్ చేస్తామన్నారు, కానీ ఇంతవరకు కన్సిడర్ చేయలేదు. అంటే మీ ఉద్దేశ్యం – ప్రతిపక్ష పార్టీలు ఆందోళనలు చేసినపుడు చూద్దాం, అంతవరకు దోచుకుందామనే ఆలోచన తప్ప మరొకటి కనబడడం లేదు. మేము చాలా స్పష్టంగా చెబుతున్నాం .

శ్రీ కొణతల రామకృష్ణ ః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు చాలా ఆందోళన వెలిబుచ్చుతున్నారు. అధికారంలో ఉన్నపుడు రైతులపట్ల ఈ రకమైన ఆందోళన వారికి వుండివుంటే చాలా మేలు జరిగేది. ఆనాడు

వాళ్లు ఎరువుల మీద రూ. 15 వేల కోట్ల క్రాస్ సబ్సిడీ ఇస్తే, ఇది రైతు బాంధవ ప్రభుత్వం కాబట్టి ఈ నాడు ఒక లక్ష ముప్పై వేల కోట్ల రూపాయల క్రాస్ సబ్సిడీ ఇవ్వడం జరిగింది. దీన్ని పాస్ ఆన్ చేయకుండా గవర్నమెంటే భరిస్తోంది. పెట్రోలియం ప్రొడక్ట్స్‌కు సంబంధించి అంతర్జాతీయ మార్కెటులో క్రూడ్ ఆయిల్ ధరలు విపరీతంగా పెరిగినప్పుడు దాని మీద రూ. 2లక్షల కోట్ల భారాన్ని కేంద్ర ప్రభుత్వం భరించడానికి సిద్ధపడి, అది పాస్ ఆన్ చేయకుండా ఆపింది. ఇప్పటికి కూడా ఇంకా లక్షా యాభైవేల కోట్ల రూపాయల ఆయిల్‌పూల్ డెఫిసిట్ వుంది.

ఇకపోతే ఎటియఫ్ గురించి అడిగారు. ఎటియఫ్ మీద ట్యాక్స్ తగ్గించిన మాట వాస్తవమే, నాలుగు శాతానికి తగ్గించాం . హైదరాబాదు బాగా అభివృద్ధి చెందాలి, ఈ రాష్ట్రంలో పరిశ్రమలు బాగా అభివృద్ధి చెందాలని, ఇతరత్రా అభివృద్ధి జరగాలనే ఉద్దేశ్యంతో నిర్ణయం తీసుకుని తగ్గించాం, దాని వల్ల చాలా మేలు జరుగుతోంది. ఈ ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చాలా బాగా జరుగుతున్నాయి. ఫర్టిలైజర్స్ విషయంలో గానీ, కిరోసిన్, పెట్రోలియం ప్రొడక్ట్స్ విషయంలో గానీ గత యన్‌డిఏ ప్రభుత్వ అంచనాలకు దొరకకుండా కేంద్రప్రభుత్వం క్రాస్ సబ్సిడీ ఇస్తోంది. ఇన్ని చేస్తున్నప్పటికీ కూడా వాళ్లు ఆ రకంగా మాట్లాడడం బాగాలేదు. ఏదైనా ట్యాక్స్ పెంచడం జరిగిందంటే అది వారి హయాంలోనే జరిగింది. వాళ్లు రెండు రూపాయలకు కేజీ బియ్యం ఇవ్వలేమని చెప్పి రూ. 3.50 లకు పెంచారు, ఆరోజు వారికి పేద ప్రజలు జ్ఞాపకం రాలేదు. దాన్ని మళ్లీ రూ. 3.50 పైసల నుంచి రూ. 5.25 పైసలకు పెంచారు. ఎందుకంటే క్రాస్ సబ్సిడీ ఇవ్వడం వల్ల నష్టమే తప్ప లాభం లేదని చంద్రబాబు నాయుడుగారు తన ' మనసులో మాట ' లో చాలా స్పష్టంగా చెప్పారు.

ఆర్‌టిసి గురించి అడిగారు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్యుల మీద ఎటువంటి భారం పడలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్టీసి కట్టే ట్యాక్సులను బాగా తగ్గించాం . రూ. 550 కోట్ల విలువ చేసే ఇన్‌పుట్స్‌ను ఆర్టీసికి ఇచ్చి లాభాలు వచ్చే కార్యక్రమాలు చేశాం . సామాన్యుల మీద ఎప్పుడూ భారం పడలేదు. కరెంటు ఛార్జీలు కూడా ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఒక్క పైసా కూడా పెంచిన దాఖలాలు లేవు. వాళ్లు అధికారంలో వున్నపుడు కరెంటు ఛార్జీలు ఎన్నిసార్లు పెంచారో ప్రజలకు తెలుసు . ఒక్క రూపాయి కూడా రోల్ బ్యాక్ చేయలేదు. యూనిట్ ఛార్జీ ఒక్క రూపాయి తగ్గించమని అడిగితే మరి ఆనాడు ఏమి జరిగిందో మాకంటే కామ్రేడ్ మిత్రులకే బాగా తెలుసు . దయచేసి వారు వాస్తవాలను గమనించవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

MR. SPEAKER : Chandra Babu Naidu garu, do you want to register your protest? (Addressing other Party Floor Leaders) Are you all protesting? O.K., Chandra Babu Naidu garu, ఇప్పటికే ఈ ప్రశ్నకు సంబంధించి చాలా చర్చ జరిగింది కాబట్టి, without any repetition, kindly be brief on your protest.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇష్యూ చాలా పెద్దది. మీరేమో చాలా బ్రీఫ్‌గా చెప్పమంటున్నారు . భారతదేశమంతా ఈ విషయంపై ఆందోళన జరుగుతోంది. ఈనాడు మన రాష్ట్రంలో కూడా అన్ని జిల్లాలలో ఆందోళనలు జరుగుతున్నాయి. ఈవిధంగా రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయి కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం కన్సిడర్ చేస్తుందేమోననుకుంటే, ఇంతకుముందే మనం చూశాం మంత్రిగారు సమాధానం దీనిపై ఎలా వుందో . అధ్యక్షా, మేము ఎందుకు ప్రొటెస్ట్ చేస్తున్నామంటే –

విమానాలకు మాత్రమే వాడే ఇంధనం పై వేసే ట్యాక్స్‌ను 33 శాతం నుంచి 4 శాతానికి తగ్గించామని మంత్రిగారే ఒప్పుకుంటున్నారు. విమానాలు సరిగా నడవడం లేదని ఇటీవల కేంద్రప్రభుత్వం 40 శాతం ట్యాక్స్‌ను తగ్గించింది. అక్కడేమో 40 శాతం తగ్గించారు, ఇక్కడ మీరు 33 శాతం నుంచి 4 శాతానికి తగ్గించారు. అంటే మొత్తం 69 శాతం తగ్గించారు. అయితే పేదవారి మీద మాత్రం 62 శాతం వేశారు. విమానాలకు సంబంధించిన ట్యాక్సులు తగ్గించుకుని పేదవారిపై చాలా స్పష్టంగా పెనుభారం వేశారు. ఆటోలు తోలుకునే వారి మీద భారం వేశారు, పేదవారి రవాణాపై భారం వేశారు, ఆర్టీసి పై భారం వేశారు. పేద రైతులు మళ్లీ వెనక్కిపోతున్నారు, డీజిల్ ధరలు పెరిగిన తర్వాత ఖర్చు ఎక్కువ అవుతుందని చెప్పి మళ్లీ ఎద్దులతో కాడీ కట్టుకుని వ్యవసాయం చేసే పరిస్థితికి తీసుకొచ్చారు. మీరు రైతు ప్రభుత్వమని చెప్పుకుంటున్నారు గానీ రైతులకు ఒరిగిందేమీ లేదు. మేము చాలా స్పష్టంగా చెబుతున్నాం, ఈరోజు కాటన్ కొనే నాథుడే లేడు. మీరు చెప్పే ఎక్స్‌టెన్షన్ సర్వీసులు లేకపోవడంతో వేరుశనగ మొత్తం తెగులొచ్చి పాడైపోయింది. మొన్న తుఫాను, వరదలు వచ్చి వరిధాన్యం పాడైపోతే దాని మీద మాట్లాడే పరిస్థితిలో మీరు లేరు. రైతు ప్రభుత్వమని మాటల్లో చెబుతున్నారే తప్ప వారి కోసం నిజంగా చేపడుతున్న చర్యలేమీ లేవు . రైతులను ఎన్ని విధాలుగా బాధలు పెట్టాలో అన్ని విధాలుగా బాధలు పెట్టే పరిస్థితి వచ్చింది.

ట్యాక్సులు పెంచలేదన్నారు. టర్నోవర్ ట్యాక్స్‌ను గతంలో డిస్ట్రిబ్యూటర్స్‌కు డీజిల్ కంపెనీలే చెల్లించే పరిస్థితి వుంటే, నేడు మీరు దాన్ని కూడా కన్జ్యూమర్‌కే యాడ్ చేసే పరిస్థితికి వచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొత్తం అన్ని రాష్ట్రాలలోకంటె హైయస్ట్ ట్యాక్సేషన్ మన దగ్గరే వుంది. ఆవిధంగా మీరు ఎక్కడ వీలైతే అక్కడ ట్యాక్సులు పెంచుకుంటూ పోతున్నారు. రౌండ్ ఫిగర్ చేశారు. ఆవిధంగా పెంచి పేదలను దెబ్బతీసే పరిస్థితి వుంది. మీరు గతంలో చెప్పారు, ఎప్పుడైనా ధరలు పెరిగినపుడు, 20 శాతం సీలింగు పెట్టుకుని అక్కడికే నియంత్రణ చేస్తామని మీరే చెప్పారు. అలాంటపుడు మీరు ఎందుకు మీ మాట మీద నిలబడలేకపోతున్నారని అడుగుతున్నాను. మీరు గనుక పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గించి వున్నట్లయితే, అన్ని నిత్యావసర ధరలు తగ్గి వుండేవి. కానీ మీరు కావాలని చేయడం వల్ల నేడు నిత్యావసర వస్తువుల ధరలు అధికమై పేదవాళ్లు పెనుభారం మోయవలసిన పరిస్థితి ఏర్పడింది. దీనికి నిరసనగా ....

ఆర్‌టిసి చార్జెస్ పెంచలేదన్నారు. ఆర్టీసి ఉద్యోగులు ఆందోళనలు చేస్తున్నారు. ఆర్టీసి ఛైర్మన్ యం . సత్యనారాయణరావు గారు కూడా ఇక్కడే వున్నారు. ఆర్టీసిని మొత్తం నిర్వీర్యం చేసే పరిస్థితికి వచ్చారు. సెట్విన్ బస్సులను అనుమతించడంపై ఆర్టీసి ఎంప్లాయిస్ ఆందోళన చేసే పరిస్థితికి వెళ్లారు. ఆర్టీసిలో మాత్రం నష్టాలు చూపిస్తున్నారు. పెద్దలు సత్యనారాయణరావుగారు అడిగిన విషయాన్ని కన్సిడర్ చేస్తారని అనుకున్నాం . విమానాలకు తగ్గించిన వాళ్లు సత్యనారాయణరావు గారి మాట విని ఆర్టీసి కి కూడా తగ్గించి వుంటే చాలా రేట్లు తగ్గి వుండేవి. అది కూడా మీరు తగ్గించలేదు. ఆర్టీసి బస్సులలో ఎక్కేది పేద వాళ్లే తప్ప డబ్బులున్న వాళ్లు ఎక్కడం లేదు. పేద వారికి రవాణా సదుపాయం కల్పించేది ఆర్టీసియే . దానికి సంబంధించిన విషయాలను పట్టించుకోకపోవడం చాలా దారుణం . ఈ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం తాము ఎన్నికల్లో చెప్పిన మాటలను నిలబెట్టుకోలేకపోతున్నారు. పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గిస్తామని ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం చెప్పింది. ఆరోజు యన్‌డిఏ ప్రభుత్వం పెంచిందన్నారు, యన్‌డిఏ పెంచిందని చెప్పి మీరు ఎన్నికలలో ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చారు. వాళ్లు పెంచారని చెప్పడం, తెలుగుదేశం ప్రభుత్వం పెంచిందని, మేము తగ్గిస్తామని చెప్పిన పెద్ద మనుష్యులు తగ్గించలేదు. దీనికి నిరసనగా ....

అధ్యక్షా, ఈరోజు మంత్రిగారు ఒకటి ఆలోచించవలసిన అవసరం వుంది. ప్రతి వంట గ్యాస్ సిలిండర్‌కు రూ. 100 లు తగ్గిస్తామన్నారు, ప్రతి ఒక్కరికి వంట గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. ఈరోజు గ్యాస్ ఇవ్వడం లేదు. రూ. 100 లు పెంచారు. దీనికి నిరసనగా....

ఓవరాల్‌గా చూస్తే, అంతర్జాతీయ మార్కెటులో క్రూడ్ ఆయిల్ ధరలు బాగా తగ్గాయి. ప్రపంచ దేశాలన్నీ పెట్రోలియం, డీజిల్ ధరలను తగ్గించారు. అమెరికాలో కూడా తగ్గించారు. కానీ ఈ ప్రభుత్వం మాత్రం ఎన్ని రోజులు వీలైతే అన్ని రోజులు కలెక్ట్ చేసుకుని దోపిడీ చేయాలనే ఆలోచన చేస్తోంది. వీటన్నింటికి నిరసనగా ... తెలుగుదేశం పార్టీ సభ నుంచి వాకౌట్ చేస్తోంది.

(సభ నుంచి తెలుగుదేశం పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు.)

MR. SPEAKER : (Addressing Sri Nomula Narasimhaiah) You should be very brief. The thing here is..... Members are not running out of fuel. మిమ్ములను ఎలా చేస్తే సాయంత్రం వరకు మాట్లాడుతూనే వుంటారు. But I am running out of time. After 9.30 a.m., only single supplementaries will be allowed. By 10.15 a.m. we have to close the Question Hour. ఇప్పటికీ మనం మొదటి ప్రశ్నలోనే వున్నాం . అందుకొరకు దయచేసి register your protest in brief. మళ్లీ మీ ప్రశ్నలే వున్నాయి. నర్సింహయ్యగారూ, keeping this in view, kindly be brief.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, తమరు చేసిన సూచన మేరకే ఈరోజు మేము వాయిదా తీర్మానం ఇవ్వలేదు, ఎందుకంటే ఇది ప్రజాప్రాముఖ్యత గల అంశం కాబట్టి . దయచేసి మీరు ఆ కోణం నుంచి అర్థం చేసుకోండి. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఎడల conscious గా లేదు. ఎందుకంటే –ఒకసారి 'బి' ప్రశ్నకు మంత్రిగారు ఇచ్చిన సమాధానం చూస్తే అర్థమవుతుంది, ఎంత నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారన్నది. రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ వుండి, కేంద్ర ప్రభుత్వం ఎక్కడో అమెరికాలో వున్నట్లు, బయట వున్నట్లు మాట్లాడకుండా , వాళ్లు కోఆర్డినేట్ చేసుకుని చెప్పకుండా, అసలు ఏమి జరుగుతోందనే విషయంపై ఆలోచన చేయకుండా సమాధానం ఇచ్చినట్లుగా పరిస్థితి వుంది.

ఉ. 9.20

ఈ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మీరు ఇక్కడ ఉన్నారు. అప్పుడు చాలామంది ఒంటికాలు మీద లేచి ప్రజల కోసం ఉన్నామని చెప్పారు. కాని రాజుగారి గుర్రం రానురాను గాడిద అయిందన్నట్టుగా ఉంది. ట్యాక్స్ ఎక్జెంప్ట్ చేయడం కోసం బిల్ పెట్టారు. కాని రైతుకు సంబంధించి ఏమి చేయరు. మీరు ఎప్పుడూ విమానాలలో విదేశాలకు వెళుతుంటారు కాబట్టి నాకంటే మీకు ఎక్కువ తెలుసు. నేను అప్పుడప్పుడు మాత్రమే విమానాలలో వెళతాను.

మిస్టర్ స్పీకర్: నేను పది సార్లు వెళ్లి వస్తే మీరు అవన్నీ కలిపి ఒక్కసారే వెళతారు.

శ్రీ నోముల నర్సింహయ్య: విమాన యజమానులకు మాత్రమే ఆ డబ్బులు పోతున్నాయి. వారు దోచుకునే పద్ధతిలో ఉన్నారు. మీది రైతు ప్రభుత్వం అంటున్నారు కాబట్టి రైతులకు కొంచెం వెసులుబాటు ఇస్తే

కోట్లాదిమంది రైతులకు లాభం జరిగేది. మనం దిగుమతి పన్ను, సెంట్రల్‌ట్యాక్స్, రోడ్ ట్యాక్స్, వాణిజ్య ట్యాక్స్ తగ్గించడానికి వీలుంది. వండింది వండినట్లుండాలి కాని బిడ్డలు మంచిగుండాలంటే ఎలా? మీరు చేసిన నిర్వాకం వల్ల రైతు, వినియోగదారుడు అల్లాడిపోతున్నాడు. వంద శాతం భారం ప్రజల మీద, అన్ని రంగాల మీద పడింది. వారు పెంచారు కాబట్టి పెంచామంటే ఎలా? ఎన్‌డిఎకి పట్టిన గతి మీకు కొద్ది రోజులలో పట్టబోతుంది. కేంద్ర ప్రభుత్వం లక్షా యాభైవేల కోట్ల రూపాయలు భరిస్తుందని మంత్రిగారు చెబుతున్నారు. పెట్రోల్ ధరల పెరగక ముందు, పెరిగిన తరువాత మీ ఆదాయం ఎంత వస్తుందో లెక్క చేశారా? కోట్లాది రూపాయలు ఏమి చేస్తున్నారు? అన్ని రకాలుగా పెంచి వాటిని దాస్తున్నామని చెప్పడం దుర్మార్గం . బ్రాండెడ్ డీజిల్ విషయంలో ఏమి జరుగుతుందో మంత్రిగారికి తెలుసు. దీపం దీపం అంటూ దీపం ఆర్పుతున్నారు. మహిళలకు గ్యాస్ సిలిండర్ ఇస్తామని గ్యాస్ ఇవ్వడం లేదు. సివిల్ సప్లైస్ మినిస్టర్‌గారు బయట ఉన్నారు. గ్యాస్‌కు సంబంధించి ఈ ప్రభుత్వం దగా చేస్తుంది. రెండు మూడు నెలలైనా గ్యాస్ రాని పరిస్థితి ఉంది. అన్ని రంగాల ప్రజలను హింసిస్తున్నారు. ఇప్పుడు ఎన్నికలు అడ్డమంటున్నారు. వెనుకటికి ఒకాయన పొద్దంతా కూర్చుని జానెడు నేశాడట, పొద్దుపోయిన తరువాత దీపం తీసుకువస్తే దిగ నేస్తానని చెప్పాడంట. వారి కథ అలాగ ఉంది. పెద్దలకు దోచిపెడుతున్నారు. కాకులను కొట్టి గ్రద్దలకు పెడుతున్నట్లుగా కేంద్రంలో, రాష్ట్రంలో పాలన సాగుతుంది. లెఫ్ట్ పార్టీలు మద్దతు ఇచ్చి మీ చెవులు వంచాయి కాని మీరు ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. పెట్రోలియం ధరలు దిగే వరకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్దయెత్తున పోరాటాలు చేస్తున్నారు. వీటికి నిరసనగా సిపిఎమ్ పార్టీ తరపున నిరసిస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఎమ్ పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

మిస్టర్ స్పీకర్: అందరూ సీనియర్ మెంబర్స్. పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తే ఎలా? నిరసన కాబట్టి బ్రీఫ్‌గా చెప్పండి. రెపిటీషన్ అవుతుంది.

శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, మన విధానాలను చూసి బయట ప్రజానీకం అసహ్యించుకుంటున్నారు. బలహీన వర్గాల కోసం, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఉన్నామని మనం చెబుతాము. కాని ఇక్కడ ప్రతి విధానం వ్యాపారస్తుల లాభం కోసం చేస్తున్నారు. విమానాలకు 33 శాతం నుండి నాలుగు శాతం ట్యాక్స్ పెంచారు. రైతాంగం పట్ల, మామూలు ప్రజల పట్ల నిజాయితీ లేకపోవడం చాలా బాధాకరము. పేద ప్రజలకు కుంట భూమి ఇవ్వడానికి చేతులు రావు. ఐటి కంపెనీలకు వందల వేల ఎకరాల భూమి కట్టపెడుతున్నారు. సామాన్య ప్రజల కష్టాల గురించి ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ కాబట్టి ట్యాక్సులు తగ్గించండి. ఆ విధంగా రేట్లు తగ్గించండి. టిఆర్ఎస్ పార్టీ తరపున దీనిని నిరసిస్తూ వాకౌట్ చేస్తుంది.

(టిఆర్ఎస్ పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, దేశ వ్యాప్తంగా వామపక్షాలు , ప్రజాతంత్ర శక్తులు తీవ్రంగా నిరసన తెలుపుతున్నాయి. ఈ క్రూడ్ ఆయిల్‌కు సంబంధించి అంతర్జాతీయ ధరలు తగ్గినా మన దేశంలో ధరలు తగ్గించకపోవడం చాలా బాధాకరం . పెట్రోలియం ధరలు పెరిగితే మాత్రం వెంటనే పెంచుతారు కాని తగ్గితే మాత్రం వెంటనే తగ్గించరు. తగ్గించమంటే వాయిదా వేస్తుంటారు. పెట్టుబడిదారులకు, వ్యాపారస్థులకు ఆదాయం సమకూర్చి వారికి కొమ్ముకాస్తుంటారు. ప్రత్యక్ష పన్నులు వేస్తే ప్రజలు ఒక్క క్షణం కూడా భరించరు. సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, సేల్స్ ట్యాక్స్‌లు, ఇతర ట్యాక్స్‌లు వసూలు చేస్తున్నాము. మంత్రిగారు లక్షాయాభై వేల

కోట్లు ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. ఈ ఆయిల్సు మీద ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తుందనేది చెప్పడం లేదు. రిలయన్సు లాంటి కంపెనీలకు తగ్గిన తరువాత పెంచినందువల్ల వారు కోట్ల రూపాయలు లాభం గడించే అవకాశం ఏర్పడుతుంది. ఈ ప్రభుత్వం పూర్తిగా కోటీశ్వరులకు కొమ్ము కాస్తుంది. కేంద్రంలో యుపిఎకు వామ పక్షాలు హెచ్చరిస్తూ వచ్చాయి. గ్యాస్‌కు రు.50 లు తగ్గిస్తామని అన్నారు. సామాన్య మానవుడు, పేదవారు డీజిల్ , పెట్రోల్ కొనేట్టు లేదు. వాహనాలు వాడని పరిస్థితి ఉంది. సామాన్య మహిళలకు గ్యాస్ సిలిండర్ బుక్ చేస్తే రెండు నెలలైనా రావడం లేదు. వారికి ఆత్మహత్య చేసుకోవడం తప్ప వేరే మార్గం లేదంటున్నారు. సప్లై చేసే వారికి కొమ్ముకాస్తున్నారు. పేదవారి మీద నిర్లక్ష్యం కనపడుతుంది. డీజిల్, పెట్రోల్ మీద కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తుంది. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉంది. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్లు తెరవకపోతే రానున్న కాలంలో ప్రజలు బుద్ధి చెబుతారని తెలియచేస్తున్నాను. వీటన్నిటికీ నిరసన తెలుపుతూ సిపిఐ పార్టీ పక్షాన వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ జి . కిషన్ రెడ్డిః అధ్యక్షా, అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోల్ ధరలు పెరిగినప్పుడు దానితో నిమిత్తం లేకుండా కార్పస్ ఫండ్ పెట్టి ఆ ధరలు ఎగుడు దిగుడుగా ఉన్నప్పుడు ఆదుకుంటామని యుపిఎ మ్యానిఫెస్టోలో చెప్పారు. ఆ విధంగా అమలు చేయడం లేదు. శవాల దగ్గర నక్కలు కాచుకుని కూర్చున్న విధంగా పెట్రోల్ ఛార్జీలు పెంచుతారు, మాకు బడ్జెట్‌కు డబ్బు వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ఎప్పుడు పెట్రోల్ ఛార్జీలు పెంచాలా మా రాష్ట్ర ఆదాయం పెరుగుతుందా అని రోశయ్యగారు చూస్తుంటారు. కిరోసిన్ కొరత, అధిక ధరల మోత సామాన్య ప్రజలకు కాంగ్రెసు పెడుతున్న వాత. ఆర్‌టిసిల భారం ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కోట్లాది రూపాయలు ప్రజల మీద పడుతుంది. గతంలో తెలుగుదేశం పార్టీ కూడా ఏ రాష్ట్రంలో లేని విధంగా పెట్రోల్ ఛార్జీలు పెంచింది.

ఉ 9.30

కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ ఇద్దరూ దొందు దొందే, ఇద్దరూ తోడు దొంగలే. ఇద్దరూ కలసి ప్రజలను మోసం చేస్తున్నారు. యన్‌డిఏ., గురించి మాట్లాడుతున్నారు. మీకు ఏ మాత్రం అయినా ప్రజల మీద ప్రేమ వుంటే ఈ రోజు ఆర్‌టిసి బస్సుల మీద ఎందుకు ట్యాక్స్‌లు పెంచుతున్నారు మీరు? ఆర్‌టిసి బస్సులకు సరఫరా చేస్తున్న డీజిల్ మీద ఎరుకు ట్యాక్సులు తగ్గించుకోరు? ఎందుకు విమానాల మీద తగ్గించుకున్నారు? కాబట్టి మీకు పేద ప్రజల మీద గానీ, రైతుల మీద గానీ, సామాన్య ప్రజల మీద గానీ ఏ మాత్రం అయినా ప్రేమ లేదు. ఏ మాత్రం ప్రేమ వుంటే తెలుగుదేశం పార్టీ, యన్‌డిఏను మీరు తిడుతూ వున్నట్లు మీరు తగ్గించుకొని ఈ రోజున యన్‌డిఏను గానీ, తెలుగుదేశం పార్టీని గానీ అనాల్సినటువంటి బాధ్యత వుంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరశనగా నేను భారతీయ జనతా పార్టీ తరపున నిరశన తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాను.

శ్రీ గుమ్మడి నరసయ్య (ఇల్లెందు): అధ్యక్షా, ప్రజలకు చెప్పినటువంటి మాటలను చెప్పినట్లుగా అమలు చేయడం లేదు అనే విషయం ఈ క్వొశ్చన్ ద్వారా అర్థమవుతుంది. ఎంతసేపటికీ వాళ్ల మీద వీళ్లు, వీళ్ల మీద వాళ్లు, వీళ్లను వాళ్లు, వాళ్లను వీళ్లు అనుకోవడం తప్ప ఈ రోజు ప్రజల ప్రయోజనం ఏమిటి? ప్రజల ఇబ్బందులు ఏమిటి? ప్రజల సమస్యలు ఏమిటి? వాటి పరిష్కారం కోసం ఆలోచిద్దాం అనేటటువంటి ప్రయత్నం కీసమంత కూడా కనపడడం లేదు. ఈ రోజున గ్యాస్ ధర పెంచాము, తగ్గించాము, మేము భరిస్తునామని చెపుతున్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు కేంద్ర ప్రభుత్వం తగ్గిస్తే ఇక్కడ వున్నటువంటి సమస్యల మీద, ప్రజల నిత్యావసరాల వస్తువుల రేట్లు అయితేనేమి, డీజిల్, పెట్రోలు ధరలు అయితేనేమి వీటన్నింటిమీదా ఇబ్బంది పడుతున్నారు.

ఇవాళ రవాణాకు సంబంధించిన విషయమే కాకుండా రైతు, బక్క రైతు మోటారు నడిపించుకోవాలంటే డీజిల్ కావాలి సార్. వీటికి సంబంధించిన విషయంలో ఏ మాత్రం ఆలోచించినట్లుగా లేదు. ఇంత మొండిగా వ్యవహరించడం అనేది రాబోయే కాలంలో మీ పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదు. అందుకోసమైనా ఆలోచిస్తారా అంటే అది కూడా, ఇది కూడా లేకుండా మొండిగా వ్యవహరిస్తున్న తీరు సిపిఐ(యంఎల్) పార్టీ తరపున వ్యతిరేకిస్తూ మేము నిరశన తెలియజేస్తున్నాము.

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు చాలా సుదీర్ఘమైన ఉపన్యాసం చెప్పి, కేవలం ఈ పెట్రోలియం ప్రొడక్ట్స్ మీద వున్నటువంటి అంతర్జాతీయ పెరుగుదల, తగ్గుదల విషయాన్ని వారి రాజకీయ లబ్ధి గురించి ఉపయోగించుకొనేటటువంటి ఆలోచనతో ఎట్లాగూ కేంద్ర ప్రభుత్వంలో ఇప్పుడు జరుగుతున్నటువంటి ఎన్నికల ఫలితాలు వచ్చాక తగ్గించే ఆలోచనతో వుంది కాబట్టి అదేదో మేము డిమాండ్ చేయడం వల్లే ఇది తగ్గించామనేటటువంటి ఒక ఆశతో ఈ రకంగా ఈ సభా స్థలాన్ని వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకొనే తాపత్రయం కనిపిస్తుంది తప్పితే వారిలో ఏ మాత్రం కూడా చిత్తశుద్ధి లేదు. ఈ మధ్య వీరి వ్యవహారమంతా ఎట్లా వుందంటే ప్రభుత్వమే నిర్ణయం తీసుకున్నా వీరు జండాలు పట్టుకొని అక్కడ జిల్లాలలో కూర్చోవడం, ఇది కూడా మేము జండాలు పట్టుకున్నాము కాబట్టి మా వల్లే ఇవన్నీ ప్రభుత్వం తగ్గించింది. మేము గట్టిగా ధరలు తగ్గించమన్నాము కాబట్టి రెండు రూపాయల కె.జి. బియ్యం సామాన్యుడికి ఇస్తుంది. ముప్ఫయి రూపాయల కందిపప్పును మేము గట్టిగా గొడవ పెట్టుకున్నాము కాబట్టి ఇస్తున్నారు. రేషన్ కార్డ్స్‌కు మేము గట్టిగా డిమాండ్ చేశాము కాబట్టి ఇస్తున్నారు. ఆఖరుకు ఆరోగ్య శ్రీ కార్డు కూడా మేము చెప్పాము కాబట్టి కార్డు ఇస్తున్నారు అనేటటువంటి రాజకీయ స్వార్థ ప్రయోజనాల గురించి వాళ్లు ఉపయోగించుకొనే ఆలోచన తప్పితే త్రికరణ శుద్ధిగా వారు ఆలోచించేటటువంటి కార్యక్రమం వారు అధికారంలో వున్నప్పుడు ఎప్పుడూ చేయలేదు. దురదృష్టవశాత్తు వారితో పాటు కామ్రేడ్ సోదరులు కూడా కలిసేసరికి మరీ ఎక్కువవుతుంది. ఏదైనప్పటికీ ఇప్పుడు వున్న రైతుబాంధవ ప్రభుత్వం ఎప్పుడూ లేదు. సోనియా గాంధీ గారి నాయకత్వంలో అక్కడ మన్మోహన్ సింగ్ గారు గానీ, ఇక్కడ రైతు బాంధవులు డా.వై.యస్. రాజశేఖర రెడ్డి గారు చేస్తున్నటువంటి ప్రక్రియలు, గతంలో ఎప్పుడూ కూడా జరగనటువంటి కార్యక్రమాలు ఇవాళ జరుగుతున్నాయి. రైతులు తీసుకున్న రుణాలను, 72 వేల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేసే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేపట్టింది. మాఫీ కాకుండా ఈ మధ్యనే సక్రమంగా కడుతున్న రైతులకు కూడా 5 వేల రూపాయల ప్రోత్సాహకం ఇవ్వాలనే కార్యక్రమంతో ఇస్తున్నారు. 1600 కోట్ల రూపాయలను 32 లక్షల రైతుల కుటుంబాలకు మేలు చేసే కార్యక్రమాలు ఈ రాష్ట్రంలో జరుగుతున్నాయి. కేంద్రంలో అంతర్జాతీయ మార్కెట్ తగ్గినప్పుడు ఈ రేట్లు ఎందుకు తగ్గించడం లేదని వారు అడుగుతున్నారు. రేట్లు తగ్గించే ఆలోచన తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వానికి వుంది. కానీ ఎన్నికల నిబంధనలు అడ్డు వస్తున్నాయి కాబట్టి వాటి మీద చర్యలు తీసుకొనడానికి అవకాశం కలగలేదు. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వం సరైనటువంటి నిర్ణయం తీసుకుంటుంది. నేను కూడా గతంలో ముందు చెప్పాను క్రూడ్ ఆయిల్ ధర. 18 డాలర్లు పెరిగితేనే సుమారు 115 శాతం డీజిల్ ధరలు వారు పెంచినటువంటి పరిస్థితి వుంది. అదే విధంగా పెట్రోలు ధరలు 37 శాతం పెంచారు. యల్‌పిజి ధర 69 శాతం పెంచి 108 రూపాయలు ఒక్కొక్క సిలిండర్ మీద పెంచే కార్యక్రమం గతంలో ఎన్‌డిఏ ప్రభుత్వంలో భాగస్వాములు అయినటువంటి ఈ తెలుగుదేశం పార్టీ కూడా పూర్తి బాధ్యత వహించవలసినటువంటి అవసరం వుంది. దీనితోబాటు ఇప్పుడైతే మేము 67 డాలర్లు ఒక బ్యారల్ ఖరీదును బేసిక్ వ్యాల్యూగా తీసుకొని అంతవరకే కన్స్యూమర్‌కి పాస్–ఆన్ చేశాము తప్పితే మిగతాది ఏదైతే 80 డాలర్లు వుందో ఆ 80 డాలర్లు కేంద్ర ప్రభుత్వమే వారి బడ్జెట్‌లోనే ఆయిల్‌పూల్ అకౌంట్‌లోనే భరిస్తుంది. దీని

వల్ల సుమారు 1 లక్షా 50 వేల కోట్ల రూపాయల భారాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తూ సామాన్యుడికి ఎటువంటి ఇబ్బంది జరగకుండా వుండాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం చేస్తుంది. అదే విధంగా కిరోసిన్ గురించి 25 వేల కోట్ల రూపాయలు గ్రాస్ సబ్సిడీగా భరిస్తుంది. యల్పిజి విషయంలో కూడా సుమారు 25 నుండి 30 వేల కోట్ల రూపాయల గ్రాస్ సబ్సిడీ భరించే కార్యక్రమం జరుగుతుంది. ఇక ఎరువులకు సంబంధించి సుమారు లక్షా ముప్ఫయి వేల రూపాయల భారం భరిస్తుంది. ఇవన్నీ కూడా కలుపుకుంటే సుమారు రెండు లక్షలా ఎనభై వేల కోట్ల రూపాయల భారాన్ని సామాన్యుడి మీద పడకుండా కేంద్ర ప్రభుత్వం భరించే కార్యక్రమాన్ని చేస్తూ వుంటే ఇది రైతుబాంధ ప్రభుత్వం కాదని వారు ఏదేదో వ్యాఖ్యానించడం మటుకు సమంజసమైనటువంటి కార్యక్రమం మాత్రం కాదు అధ్యక్షా. గతంలో వారు అధికారంలో వున్నప్పుడు రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తామని చెప్పి, ఇది భరించడం కష్టమని చెప్పి ట్యాక్సులు పెంచారు. కరెంటు ఛార్జీలు పెంచారు. ఈ రోజు మళ్లీ కూడా ఇది భరించలేని పరిస్థితి వుందని చెప్పి ఆనాడు ప్రొహిబిషన్ వుంటే, ఆ ప్రొహిబిషన్ కూడా ఎత్తివేసి మళ్లీ విశృంఖలంగా సారాను కూడా ఈ రాష్ట్రంలో దిగుమతి చేసి ఆ రకంగా సుమారు మూడు, నాలుగు వేల కోట్ల రూపాయల ట్యాక్సులు అదనంగా సామాన్యుడి మీద వేసి, పోనీ అట్లా గాలం వేశారనుకుంటే మళ్లీ రెండు రూపాయల కేజీ బియ్యాన్ని మూడున్నర రూపాయలు చేశారు, మళ్లీ రూ. 5.25లు చేశారు. ఈ రోజున సామాన్య పేద ప్రజల గురించి మాట్లాడే నైతిక హక్కు వీరెవరికీ లేదు. ఒక్కో కరెంటు యూనిట్ పైన ఒక్క రూపాయి, ఒక్క పైసా తగ్గించమని అడిగితే తగ్గించకుండా పిట్టలను కాల్చినట్లు బషీర్‌బాగ్ సెంటర్‌లో కమ్యూనిస్ట్ సోదరులను కాల్చి చంపినటువంటి విషయం కమ్యూనిస్ట్ సోదరులు మర్చిపోయినా అది మర్చిపోవడానికి మేము, రాష్ట్ర ప్రజలు సిద్ధముగా లేరు. ఇన్ని కార్యక్రమాలు జరుగుతున్నా ఈ రోజున ముఖ్యమంత్రి గారు కేంద్రముతో మాట్లాడుతున్నారు. తప్పకుండా ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే ఈ పెట్రోలు, డీజిల్ మీద ఏదైతే వుందో ఆ ధరలను తగ్గించే కార్యక్రమం తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలియపరిచింది. రాజకీయ లబ్ధి క్రింద వీరు ఈ రోజున ఆందోళన చేస్తున్నారు తప్పితే వీరికి ఇంకొక కారణం లేదు. తప్పనిసరిగా ఇది ప్రజల మీద భారం పడకుండా తగు చర్యలు తీసుకోడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధముగా వుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియపరుస్తున్నాను.

MR.SPEAKER: After 9.30 a.m., only single supplementaries. యస్, ఇప్పుడు రెండవ ప్రశ్న 10021 ..........

## జాతీయ ప్రాథమిక బాలికా విద్యా కార్యక్రమము

ప్రశ్న నెం.12 (10021)

శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి(నర్సపూర్), శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత), శ్రీమతి కొండా సురేఖ(శ్యాంపేట – గౌరవనీయులైన సర్వ శిక్ష అభియాన్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) బాలికలలో నిర్బంధ అక్షరాస్యతను పెంపొందించేందుకు, వారికి స్వయం ఉపాధి శిక్షణను ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బాలికల కోసం ఎలిమెంట్రీ విద్యకు సంబంధించిన జాతీయ విద్యా కార్యక్రమాన్ని (ఎన్.పి.ఇ.జి.ఇ.ఎల్) రాష్ట్రంలో అమలుచేస్తున్నారా?

ఆ) అయితే, ఈ పథకాన్ని సక్రమంగా అమలు పరచడం జరుగుతున్నదా?

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

సర్వ శిక్ష అభియాన్, ఎస్.ఇ.ఇ.టి. శాఖ మంత్రి (శ్రీ యం. హనుమంతరావు):

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) 2003-04 సంవత్సరం నుండి విద్యాపరంగా వెనుకబడిన 661 మండలాలలో ఈ కార్యక్రమం అమలులో వుంది. ఇప్పటి వరకు ఈ కార్యక్రమం క్రింద రూ. 132.80 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది. లబ్ధి పొందిన మొత్తం మంది బాలికలు 10.35 లక్షలు. ఈ కార్యక్రమం క్రింద వున్న ముఖ్యమైన కార్యకలాపాలు ఈ విధంగా అవగాహన తక్కువగా వుండే విద్యార్థులకు ప్రత్యుపాయ బోధన, బడిమానేసిన పిల్లలు, పాఠశాలలో చేరని పిల్లలకు బ్రిడ్జి క్యాంపస్‌లు, టైలరింగు, డ్రెస్ మెటీరియల్ డిజైను, చాక్‌పీసులు, కొవ్వొత్తులు తయారీ, బుక్ బైండింగు మొదలగు వృత్తి విద్యా కోర్సులు వున్నాయనే విషయాన్ని నేను ఈ సందర్భంలో తెలియజేస్తున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, ముఖ్యంగా ఈ NPEGEL అనేది బాలికలలో డ్రాపవుట్స్ తగ్గించి, వారిలో అక్షరాస్యతా శాతాన్ని పెంపొందించడానికి, మరి అదే విధంగా వీరికి వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ ఇప్పించడానికి కేంద్ర ప్రభుత్వం ఈ పథకం 2003-04లో ప్రవేశపెట్టడం జరిగింది. అయితే ఈ పథకం క్రింద బాలికలు అధికంగా వున్న స్కూల్స్‌లో, వెనుకబడినటువంటి జిల్లాలలో ఈ యొక్క కార్యక్రమం చేపట్టారు. వారు బడి మానేసి, స్కూలుకు వెళ్లకుండా వుంటే వారికి కావలసిన సౌకర్యాలన్నీ కూడా కల్పించి వారి కాళ్ల పైన వాళ్లు నిలబడడానికి శిక్షణ ఇచ్చే కార్యక్రమం ఈ NEPGEL కార్యక్రమం. అయితే ఇప్పుడు మంత్రిగారు కూడా చెప్పడం జరిగింది. అన్ని కోర్సులలో వారికి ట్రెయినింగ్ ఇప్పించడం జరుగుతుందని చెప్పి చెప్పడం జరిగింది. కానీ ఎక్కడా కూడా ఈ కార్యక్రమాలు చేపట్టడం లేదని చెప్పడానికి బాధపడుతున్నాను. ఎందుకంటే ఇది చాలా మంచి స్కీమ్. ఆడ పిల్లలు స్కూల్ మానేసినటువంటి తరుణంలో కేంద్ర ప్రభుత్వం వారిని స్కూల్స్‌కు పంపించి, మంచి విద్యా బుద్ధులు నేర్పించి వాళ్ల కాళ్ల పైన వాళ్లు నిలబడడానికి ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఇది మంచి పథకం అయినప్పటికీ కూడా పర్యవేక్షణా లోపం, నిధుల దుర్వినియోగం, అమలుపై శ్రద్ధ చూపకపోవడం వల్ల ఈ పథకం నిర్వీర్యం అవుతుంది.

ఉ.9.40

ఈ పథకం నిర్వీర్యమై నిధులు దుర్వినియోగమవుతున్నాయి. ఈ పథకాన్ని అమలు చేయాలంటే జి.డి.పి.ఓలను అపాయింట్ చెయ్యాలి. వారిని అపాయింట్ చేసినట్లు డబ్బు డ్రా చేస్తున్నారు. అటువంటివి ఎన్ని కేసులు మంత్రి గారి దృష్టికి రావడం జరిగింది? చదువులో వెనుకబడిన పిల్లల కోసం రోజుకు ఇరవై అయిదు రూపాయలు వెచ్చించి స్పెషల్‌గా విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేసి పిల్లలకు విద్యను అందించాలి. ఆ విధంగా ఎక్కడా జరగడం లేదు. రెగ్యులర్ టీచర్లను ఉపయోగించుకొని ఆ డబ్బును దుర్వినియోగం చేస్తున్నారు. అటువంటి ఎన్ని కేసులు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి? ఈ పథకానికి సంబంధించి అడిషనల్ క్లాస్‌రూమ్స్‌ను నిర్మించాలి. బాలికలకు సైన్స్ మెటీరియల్, ప్లే మెటీరియల్ అదే విధంగా వృత్తి విద్యకు సంబంధించిన మేటీరియల్‌ను కొనుగోలు చేయాలి. ఎక్కడా వాటిని కొనుగోలు చేయడం లేదు. అసలు మనకున్న డబ్బు ఎంత? ఆ డబ్బుతో ఈ కార్యక్రమాన్ని ఇప్పటికైనా సక్రమంగా అమలుచేయాలని కోరుతున్నాను. ఇది మంచి పథకం. ఈ పథకం అమలులో చిత్తశుద్ధి లేకపోవడం వల్ల అది నిర్వీర్యం అయిపోతుంది. ప్రభుత్వం ఇప్పటికైనా

ఈ కార్యక్రమాన్ని సక్రమంగా అమలుచేసి బాలికలకు మంది విద్యాబుద్ధులను అందించే విధంగా కృషి చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఆమె మహిళా శిశు మరియు వికలాంగుల సంక్షేమ సమితి యొక్క ఛైర్‌పర్సన్. చాలా అనుభవంతో ప్రశ్నలు అడిగారు.

శ్రీ యం. హనుమంతరావు: అధ్యక్షా, రాష్ట్రంలో 5765 స్కూల్స్‌లో ఈ పథకం అమలు జరుగుతోంది. ఆరు నుండి 14 సంవత్సరాల వయసు గల బాలికలకు, బడిమానివేసిన వారికి ఈ పథకం ఉపయోగకరంగా ఉంది. అయితే వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని, కస్తూరి బా గాంధి బాలికా విద్యాలయాలను కూడా స్థాపించడం జరిగింది. మొత్తం మీద దాదాపు పది లక్షలకు పైగా బాలికలు లబ్ధి పొందుతున్నారు. అయినప్పటికీ ఏవైనా లోపాలున్నట్లు స్పెసిఫిక్‌గా సభ్యులు మా దృష్టికి తీసుకొస్తే లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటాము. ఈ పథకం క్రింద ప్రతి సంవత్సరం 21 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చుపెట్టడం జరుగుతోంది. దాదాపు 681 మండలాలలో ఈ కార్యక్రమం జరుగుతుంది. సభ్యులు స్పెసిఫిక్‌గా లోపాలున్నట్లు తెలియజేసినట్లయితే చర్యలు తీసుకుంటాము. జి.సి.డి.ఓలను అన్ని చోట్లా అపాయింట్ చేసుకుంటున్నాము. ఎక్కడైనా అపాయింట్ చేసుకోవడం లేదని స్పెసిఫిక్‌గా చెబితే చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి: అధ్యక్షా లోటుపాట్లు ఏమైనా ఉంటే చెప్పమని మంత్రి గారు అడుగుతున్నారు. విజయనగరం, అనంతపురం, ప్రకాశం అదే విధంగా మిగిలిన జిల్లాలలో కూడా ఈ పథకం సక్రమంగా అమలు కావడం లేదు. ఇది మంది పథకం కాబట్టి సక్రమంగా దీనిని ఇంప్లిమెంట్ చేసి, బాలికలకు మేలు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఒకొక్క స్కూల్‌కి రెండు లక్షల 80 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ పథకం ప్రకారం ఒక అడిషనల్ క్లాస్ రూమ్, ఆట వస్తువులు, సైన్ మెటీరియల్ కొనుగోలు చేయలి. అయితే కేవలం ఆటవస్తువులు, సైన్ మెటీంరియల్ మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. కాని, అడిషనల్ క్లాస్‌రూమ్స్, బాలికలకు రెస్ట్ రూమ్స్‌ను నిర్మించడం లేదు. నిర్మించినా మధ్యలో ఆపెస్తున్నారు. చాలా చోట్ల ఇంకా ప్రారంభించ లేదు. ఆ నిధులతో ఇన్‌కంప్లీట్ క్లాస్‌రూమ్స్‌ని కంప్లీట్ చేసి బాలికలకు మేలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యం. హనుమంతరావు: అధ్యక్షా, ఈ విషయానికి సంబంధించి గ్రామ సర్పంచ్ స్థాయిలో ఒక కమిటీ ఉంది. ఈ కమిటీ పర్యవేక్షణలో ఈ పథకం కార్యక్రమాలు జరుగుతున్నాయి. మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దీనిని పర్యవేక్షిస్తూ ఉంటారు. దీనికి సంబంధించి జనరల్ బాడీ, ఎగ్జిక్యూటివ్ బాడీ, క్లాస్ కో ఆర్డినేటర్, కోర్ కమిటీలు ఉన్నాయి. ఈ పథకాన్ని అమలు చేయడానికి ప్రజాప్రతినిధులకు కొంత బాధ్యత అప్పజెప్పడం జరిగింది. అడిషనల్ క్లాస్‌రూమ్స్‌కి సంబంధించి ఒకొక్క పాఠశాలకు రెండు లక్షల రూపాయలను ఇవ్వడం జరిగింది. పూర్తి కానటువంటి అడిషనల్ క్లాస్‌రూమ్స్ బిల్డింగ్స్‌ను ఎస్.ఎస్.ఏ నిధులనుండి పూర్తి చేయిస్తామని సభ్యులకు తెలుపుతున్నాను.

## ఎత్తిపోతల ప్రాజెక్టులకు విద్యుత్తు సరఫరా

ప్రశ్న నెం.13 (9991)

Sri T.Harish Rao (Siddipet), Sri E. Rajender (Kamalapur), Sri Kommuri Prathap Reddy (Cheriyal), Sri V.Laxmikantha Rao (Huzurabad), Sri K.Nagesh (Alair),

Sri S.Ramalinga Reddy (Dommata), Sri K. Eshwar - Will the Hon'ble Minister for Major Irrigation and Medium Irrigation be pleased to state:

a) the number of Lift Irrigation Projects in the State;
b) the quantum of power required to maintain those Lift Irrigation Projects; the quantum of power available at present;
c) the manner in which the Government plans to procure the deficit power if any; if so, the details thereof; and
d) the quantum of power required for Micro Irrigation under Lift Irrigation Projects; whether Government has conducted any study in this matter?

**MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAXMAIAH):**

a) 26 Nos.
b) The quantum of power required is 6,938 MW. The quantum of power available at present from various sources is 12,423.59 MW.
c) APGENCO is contemplating new Projects to generate 8,735 MW which will also cater to the needs of Lift Irrigation Schemes.
d) Survey and Design of Micro Irrigation Projects under various Lift Irrigation Schemes is in progress and assessment of power required will be made after completion of Survey and Design..

శ్రీ టి.హరీష్‌రావు: అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. తెలంగాణా ప్రాంతం లిఫ్ట్స్ మీద ఆధారపడి ఉంది. ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌ను ప్రారంభిస్తుందని, శంఖుస్థాపనలు ఆర్భాంగా చేస్తున్నారు. ఎత్తిపోతల పథకాలను అమలు చేయాలంటే విద్యుత్ ఎంతైనా అవసరం. ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను ప్రారంభిస్తుంది. శంఖుస్థాపనలు చేస్తుంది. అవసరమైన బడ్జెట్ ఉందా, విద్యుత్ సరఫరా ఉందా అని చూడకుండా ఎత్తిపోతల పథకాలను ప్రారంభిస్తుంది. ఇక్కడి దాకా నీళ్లు వచ్చాయి, అక్కడి దాకా నీళ్లు వచ్చాయి అని ప్రచారం చేస్తున్నారం. హోర్డింగ్స్ పెడుతున్నారు. టీవిలలో కూడా వస్తుంది. కాని, ఒక్క ప్రాజెక్టుకి విద్యుత్ కేటాయింపు జరగలేదు. పూర్తి స్థాయిలో ఆలోచన జరగలేదు. అవసరమైన విద్యుత్ పరిమాణం 6,938 మెగావాట్లు. ప్రస్తుతం వివిధ వనరుల నుండి లభ్యంగా ఉన్న విద్యుత్ పరిమాణం 12,423.59 ఎం.డబ్ల్యులని చెబుతున్నారు. ఇంత విద్యుత్ అందుబాటులో ఉన్నా ఎనిమిది వేల మెగావాట్లకు మించి రావడం లేదు. ఏ గ్రామంలో సింగిల్ ఫేజ్ కరెంట్ అనేది ఇవ్వడం లేదు. రాత్రి పూట కరెంట్ ఇస్తున్నారు. డే టైంలో ఎక్కడా కరెంట్ ఇవ్వడం లేదు.

మిస్టర్ స్పీకర్: ఇది లిఫ్ట్ ఇరిగేషన్‌కి సంబంధించిన ప్రశ్న.

శ్రీ టి. హరీష్‌రావు: లిఫ్ట్ ఇరిగేషన్‌కి, కరెంట్‌కి సంబంధించిన ప్రశ్న. కరెంట్ ఉంటుందని ఉందని మంత్రి గారు చెబుతున్నారు. కరెంట్ సరిగ్గా ఉండడం లేదని మేము చెప్పదలచుకున్నాము. ఏ గ్రామంలో కరెంట్ ఉండడం లేదు. రైతాంగానికి ఏడు గంటల కరెంట్ ఇస్తున్నామని చెబుతున్నారు. కనీసం నాలుగైదు గంటలు కూడా ఇవ్వడం లేదు. ఇప్పుడున్న అవసరాలకు కరెంట్‌ని అందించలేకపోతున్నారు. కొత్తగా ప్రభుత్వం ప్రారంభించినటువంటి ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌కి దాదాపు 7 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంది. దానికి సమగ్రమైన ప్రణాళికలు ఉన్నాయి. ప్రభుత్వం టై అప్ చేసింది. మంత్రి గారు అస్పష్టంగా ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. 8,735 మెగావాట్లను ఉత్పత్తి చేసేందుకు ఏ.పి.జెన్కో క్రొత్త ప్రాజెక్టులను ఉద్దేశిస్తున్నదని చెప్పారు.

కరీంనగర్‌లో పవర్ ప్లాంట్ పడతామని చెప్పారు. ఇప్పటికీ రెండున్నర సంవత్సరాలు అయ్యింది. దానికి కనీసం టై అప్ జరగలేదు. ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి.

ఉ.9.50

ఈనాడు ఒక విషయం ఆలోచించాలి. ఈ ప్రభుత్వం శంకుస్థాపన చేసిన పథకాలను పూర్తి చేయాలంటే యాభై వేల కోట్ల రూపాయలు కావాలి. మంత్రిగారు చెప్పినట్లు ఏడు వేల మెగావాట్లు ఉత్పత్తి చేయాలంటే మెగావాట్‌కు అయిదు వేల కోట్ల రూపాయల చొప్పున మొత్తం ముప్పై ఐదు వేల కోట్ల రూపాయలు అవసరమవుతుంది. ఈ ప్రభుత్వం ఎత్తిపోతల పథకాల గురించి, బిందు, సూక్ష్మ సేద్యం గురించి విద్యుత్ ఉత్పత్తి చేస్తామని చెబుతున్నారు. బిందు, సూక్ష్మ సేద్యాల ద్వారా నీరు అందించాలంటే ఒక్కొక్క ఎకరానికి సుమారు యాభై మూడు వేల రూపాయల ఖర్చు అవుతుంది. ఈ ప్రభుత్వం ఉద్దేశించిన ముప్పై లక్షల ఎకరాలకు నీటి సరఫరా అందచేయాలంటే ముప్పై అయిదు లక్షల రూపాయలు కావాలి. బిందు సేద్యానికి ముప్పై అయిదు వేల కోట్ల రూపాయలు, ప్రభుత్వం కరెంటు ఉత్పత్తి చేయడానికి ముప్పై అయిదు వేల కోట్ల రూపాయలు, ప్రాజెక్టులు పూర్తి చేయడానికి మరో యాభై వేల కోట్ల రూపాయలు అవసరమవుతుంది. అసలు ఈ ప్రాజెక్టులు పూర్తి అవుతాయా? కొత్తగా కాంతాలపల్లికి ఇస్తామని చెబుతున్నారు. ప్రాజెక్టులు కేటాయింపులు, విద్యుత్ కేటాయింపులు పూర్తి స్థాయిలో చేయనట్లయితే ఈ ప్రభుత్వాన్ని ఎత్తిపోతల ప్రభుత్వం కాదు, కోతల ప్రభుత్వంగా భావించవలసి వస్తోంది. ఇప్పటికే ప్రజలు కోతల ప్రభుత్వమని అనుకుంటున్నారు. ఈ ప్రభుత్వం శ్రీపాదసాగర్ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేస్తామని చెప్పి ఇప్పటికి నాలుగున్నర సంవత్సరాలు పూర్తయింది కానీ సగం ప్రాజెక్టు కూడా పూర్తికాలేదు. అన్ని ప్రాజెక్టుల పరిస్థితి అలానే ఉంది.

విద్యుదుత్పాదనకు 8735 ప్రతిపాదనలున్నాయని అన్నారు. ఆ వివరాలేమిటో తెలియజేయండి. గ్యాస్ లింకేజ్, కోల్ లింకేజ్, నాఫ్తా లింకేజీతో ప్రతిపాదనలు చేశారా అనేది ప్రభుత్వం తెలియజేయాల్సిన అవసరముంది. లేక ఆ ప్రతిపాదనలు కేవలం కాగితాలమీదనే ఉన్నాయా? పూర్తి విషయాలు సభకు తెలియజేయాల్సిన అవసరముంది. ఈ ప్రభుత్వం ప్రతిపాదించిన లిఫ్టులు పూర్తి చేయాలంటే అక్కడ నీటి లభ్యత తొంభై నుంచి నూట ఇరవై రోజులవరకు ఉండాలి. ఆ తొంభై రోజులలో కరెంటు అవసరం ఉంటుంది. సంవత్సరం అంతా అవసరముండదు. ఆ తొంభై రోజుల్లో అంత కరెంటు అందుబాటులో ఉండాల్సిన అవసరముంది. ఇపుడున్న గ్రిడ్ కెపాసిటీ ఎంత? గ్రిడ్ అంత లోడ్‌ను సరఫరా చేయగలుగుతుందా? నాకు తెలిసినంతవరకు ఆ గ్రిడ్ కెపాసిటీ ఎనిమిది వేల మెగావాట్లు. రెగ్యులర్‌గా ఎనిమిది వేల మెగావాట్లు, లిఫ్టులకు కావలసిన ఎనిమిది వేల మెగావాట్లు మొత్తం పదహారు వేల మెగావాట్లు ఆ గ్రిడ్‌ద్వారా సరఫరా చేయవచ్చా? ఆ విషయం ఏమైనా ప్రభుత్వం ఆలోచించిందా? లేక ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏమైనా చేశారా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

ఎత్తిపోతల పథకాల నిర్వహణ ఖర్చులు రైతులు భరించాలా, లేక ప్రభుత్వం భరిస్తుందా అనే విషయంలో స్పష్టమైన ప్రభుత్వ ఉత్తర్వులు ఏమైనా జారీ చేశారా? జారీ చేస్తే ఆ వివరాలు చెప్పాలని కోరుతున్నాను. కరెంటు బిల్లుల విషయంలో ప్రభుత్వం భరిస్తుందని పత్రికల్లో చదివాం తప్ప, స్పష్టమైన ప్రభుత్వ ఉత్తర్వు విడుదల చేస్తే, అందులో నిర్వహణ, విద్యుత్ బిల్లుల వివరాలుంటే వాటిని కూడా తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని

కోరుతున్నాను. ఇపుడు ఎత్తిపోతల పథకాలకింద బిందు, సూక్ష్మ సేద్యం చేస్తామని చెబుతున్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన ఏఎంఆర్‌పి ప్రాజెక్టు పూర్తి అయితే రెండు లక్షల ఎకరాలకు పూర్తి స్థాయిలో నీరివ్వగలమని ప్రభుత్వం చెబుతోంది. రెండేళ్ల క్రితం సూక్ష్మ, బిందు సేద్యం అయిదు వేల ఎకరాల్లో ట్రయల్ బేసిస్‌లో చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు 250 ఎకరాల్లో కూడా సూక్ష్మ సేద్యం సాధ్యం కాలేదు. వీరి ప్రభుత్వంలోని హోంమంత్రి శ్రీ జానారెడ్డిగారు సూక్ష్మ సేద్యం సాధ్యం కాదు కాబట్టి జీవో నంబరు 34ను రద్దుచేయాలని లేఖ రాసినట్లు పత్రికల్లో చదివాను. ఆ జీవోను రద్దుచేశారా, లేక అబేయన్స్‌లో పెట్టారా? సూక్ష్మ సేద్యం ఇంప్లిమెంట్ చేస్తారా? ఒకవేళ సూక్ష్మ సేద్యం ఇంప్లిమెంట్ చేసినట్లయితే విద్యుత్ అవసరాలను అంచనా వేశారా అని అడిగితే ఇంతవరకు అంచనా వేయలేదని మంత్రిగారు చెప్పారు. ముప్పై లక్షల ఎకరాలలో సూక్ష్మ సేద్యం చేయాలంటే ప్రతి పది ఎకరాలకు ఒక నీటి గుంట, దానికి 7.5 హార్స్‌పవర్ విద్యుత్ మోటారు పెట్టాలి. దానికి కావలసిన విద్యుత్ ఎక్కడనుంచి తెస్తారు? ఎలాంటి క్లారిటీ లేకుండా ఈ ప్రభుత్వం ట్రయల్ బేసిస్‌లోని రెండు వేల ఎకరాలకు నీరు ఇవ్వలేకపోతే తెలంగాణలోని ముప్పై లక్షల ఎకరాలకు నీరు అసలు ఇస్తుందా, ఇవ్వగలుగుతుందా? దానికి మీవద్ద సరైన ప్రణాళికలున్నాయా? తెలంగాణ ప్రాంతంలోనే ఎక్కువ ఎత్తిపోతల పథకాలున్నాయి. గత అనుభవాలను చూసినట్లయితే రాష్ట్రంలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములలో నూటికి ఎనభై శాతం మధ్య తరగతి, చిన్న లిఫ్టులే పనిచేయడంలేదు. లిఫ్టులు కేవలం శంకుస్థాపనలకు పరిమితమయ్యాయి తప్ప ఒక్క లిఫ్టు కూడా పనిచేయడంలేదు. నారాయణఖేడ్‌లోలో నిజాం కాలంలో పెట్టిన లిఫ్టు పనిచేయడంలేదని మా పార్టీ సభ్యులు షేట్కార్‌గారు జిల్లా సమీక్షా సమావేశాల్లో ప్రతిసారీ చెబుతుంటారు. అక్కడ ఒక్క లిఫ్టు కూడా పనిచేయడంలేదు. ముఖ్యమంత్రిగారు నర్సపూర్ నియోజకవర్గంలో నాలుగు లిఫ్టులకు శంకుస్థాపన చేశారు కానీ, ఒక్కటి కూడా పూర్తి కాలేదు. దొమ్మాట నియోజకవర్గంలోని లిఫ్టులు కూడా పూర్తి కాలేదు. ఈ పరిస్థితిలో లిఫ్టులకు కావలసిన విద్యుత్ సరఫరా ఏవిధంగా చేస్తారు? ఈనాడు కరెంటు కూడా మనమే తయారుచేసే అవకాశముండి, చేయకుండా, కరెంటు తయారుచేసే జెన్కో, ఎన్టీపీసీతోబాటు ప్రైవేట్ సంస్థలకు ఇచ్చి, వారినుంచి కరెంటు కొనుగోలు చేయాలంటే ఎక్కువ భారం ప్రభుత్వంమీద ఆ తరువాత ప్రజలమీద పడే అవకాశముంది. ఇరిగేషన్ శాఖద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? జల విద్యుత్ ఉత్పత్తి చేసినందుకు ఎన్టీపీసీ, జెన్కోలకు బిల్లులు చెల్లించే బదులు ఇరిగేషన్ శాఖనే అవసరమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేసి మనమే ఉపయోగించుకొనే ప్రతిపాదన ఏమైనా ఉందా? ఆ విధంగా చేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : హరీష్‌రావుగారూ, తొందరగా ముగించండి. That is enough. వారికి చాలా కరెంటు అవసరముంటుంది.

శ్రీ టి.హరీష్‌రావు : అధ్యక్షా, విద్యుదుత్పత్తికి అవసరమైన బొగ్గు, నీరు తెలంగాణలో పుష్కలంగా ఉంది. లిఫ్టు ఇరిగేషన్‌కు కావలసిన కరెంటు అవసరం తెలంగాణలో ఎక్కువ ఉంది. తెలంగాణ ప్రాంతంలో పుష్కలంగా బొగ్గు ఉన్నా అల్ట్రా మెగా పవర్ ప్లాంట్స్ ఎందుకు పెట్టడంలేదు? అల్ట్రా మెగా పవర్ ప్లాంట్స్ ఈ ప్రాంతంలో పెట్టినట్లయితే అక్కడ ఉత్పత్తి అయ్యే కరెంటును తెలంగాణ ప్రాంతంలోని అవసరమైన లిఫ్టులకు ఉపయోగించుకోవచ్చు. తెలంగాణ ప్రాంతంలోని కొత్తగూడెం, సత్తుపల్లి, మంచిర్యాల ప్రాంతాలలో బొగ్గు నిక్షేపాలు పుష్కలంగా ఉన్నందున థర్మల్ పవర్ స్టేషన్లు స్థాపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఎత్తిపోతల పథకాలకు ఏరకంగా విద్యుత్ సరఫరా చేస్తారు, సూక్ష్మ, బిందు సేద్యానికి మీరు ఏరకంగా విద్యుత్ సరఫరా చేస్తారు? వీటన్నింటికి మంత్రిగారు సమాధానం చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఈ ప్రశ్న మొదట చిన్న నీటిపారుదల శాఖ మంత్రిగారికి వెళ్లింది. నిన్న సాయంకాలం నాకు పంపించారు. ఆ ప్రశ్నను పూర్తిగా పరిశీలిస్తే ఆ అంశం పూర్తిగా విద్యుత్ గురించి ఉంది. నీటి గురించి ఎక్కడా లేదు. చిన్ననీటివనరుల శాఖలో ఉన్న ఎత్తిపోతలా లేక భారీ, మధ్యతరహా ప్రాజెక్టుల పరిధిలో ఉన్న ఎత్తిపోతలా అనేది స్పష్టంగా లేదు. ఎత్తిపోతల వివరాలు ఇస్తాం గానీ, దానికి కావలసిన విద్యుత్ గురించి అడిగారు. సాధ్యమైనంతవరకు నేను జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. శాఖకు సంబంధించి కాకపోయినా, సేకరించిన సమాచారాన్ని బట్టి వారికి పూర్తి వివరాలు అందజేస్తాను. ఈ ప్రశ్నకు దాదాపు ఎనిమిది, తొమ్మిది అనుబంధ ప్రశ్నలు అడిగారు. కొన్ని విమర్శలు కూడా చేశారు. వ్యవసాయానికి ఏడు గంటల కరెంటు రావడంలేదని, ఇంత పెద్దవాటికి ఉందా అని, పవర్ అలకేషన్ చేశారా అని, ప్రొడక్షన్ షెడ్యూలు ఏరకంగా ఉందని, ప్రభుత్వానికి ప్రణాళికే లేదని చెబుతూ కరెంటు ఉండదనే భయం ఉందని అన్నారు. కరెంటు ఉండదనే భయం మీకు ఉండనవసరంలేదని ప్రభుత్వపరంగా ఖచ్చితమైన సమాధానం అందజేస్తున్నాను. ఎందుకంటే గతంలో ఉచిత కరెంటు ఇస్తామని మేం అన్నప్పుడు భవిష్యత్తులో కరెంటు ఉండదని అన్నవారు చాలామంది ఉన్నారు.

నాలుగున్నర సంవత్సరాలనుంచి ఉచిత విద్యుత్ ఇస్తూనే ఉన్నాం . ఎత్తిపోతల పథకాలకు కావలసిన కరెంటును ఈ ప్రభుత్వం అందజేస్తూనే ఉంది. పెద్ద పెద్ద లిఫ్టు ఇరిగేషన్ పథకాలన్నీ పూర్తి అవుతాయా? దానితోబాటు కొత్తగా కాంతాలపల్లి గురించి చెబుతున్నారని చెప్పారు. లిఫ్టు ఇరిగేషన్లు వద్దని వారనుకుంటే నేనేమీ చెప్పలేను గానీ, ఈ ప్రభుత్వం మాత్రం అన్ని ఎత్తిపోతల పథకాలను నిర్వహించేందుకు తద్వారా నీటిని సరఫరా చేసేందుకు కృతనిశ్చయంతో ఉందని, పట్టుదలతో కార్యక్రమాలు చేస్తుందని తెలియజేస్తున్నాను.
ఉ.10.00

స్పెసిఫిక్‌గా వచ్చిన ప్రశ్నలకు ఎపిజెన్‌కో వారు నాకిచ్చిన సమాధానం మేరకు 2008-09 లో 1669 మెగావాట్ల విద్యుదుత్పాదనకు గాను విజయవాడ థర్మల్ స్టేషన్ 500 మెగావాట్లు, జూరాల 39 మెగావాట్లు, జివికె ఎక్స్‌పాన్షన్ 220 మెగావాట్లు కోనసీమ 465 మెగావాట్లు, గౌతమి 445 మెగావాట్లు. 2009-2010 లో భూపాలపల్లి 500 మెగావాట్లు, రాయలసీమ 210 మెగావాట్లు, జూరాల 117 మెగావాట్లు, నాగార్జున సాగర్ టెయిల్‌పాండ్ 50 మెగావాట్లు, పులిచింతల 90 మెగావాట్లు మొత్తం 967 మెగావాట్లు. 2010-2011 లో లోయర్ జూరాల 80 మెగావాట్లు, పులిచింతల 30 మెగావాట్లు, కొత్తగూడెం 500 మెగావాట్లు, బిపిఎల్ రామగుండం మొదటి యూనిట్ 300 మెగావాట్లు, సింహాద్రి సెంట్రల్ జనరేషన్ 336 మెగావాట్లు, వెల్లేరు జాయింట్ వెంచర్ 75 మెగావాట్లు మొత్తం 1321 మెగావాట్లు. 2011-2012 లో 706 మెగావాట్లకు గాను లోయర్ జూరాల 120 మెగావాట్లు, దుమ్ముగూడెం 156, సింగారెడ్డిపల్లి 80, రాయలసీమ స్టేజ్ 4 VIth యూనిట్ 600 మెగావాట్లు, కాకతీయ స్టేజ్2 600 మెగావాట్లు, సత్తుపల్లి 600 మెగావాట్లు, బిపిఎల్ఆర్ 300 మెగావాట్లు, ట్యుటికోరన్ జాయింట్ వెంచర్ 250 మెగావాట్లు. 2012-2013లో మొత్తం 1916 మెగావాట్లకు గాను లోయర్ జూరాల 40, దుమ్ముగూడెం 156, సింగారెడ్డిపల్లి 120, కృష్ణపట్నం 1600 మెగావాట్లు. 2013-2014లో దాదాపు 4000 మెగావాట్లు వస్తుందని అంచనా. ఇప్పటికే ప్రోగ్రెస్‌లో ఉండే విధంగా చర్యలు తీసుకొన్నారని జెన్‌కో వారి ద్వారా సమాచారం వచ్చింది.

ఎపిజెన్‌కో ఈ రాష్ట్రానికి 2024 వరకు ప్రణాళిక రూపొందించింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం నీటి పారుదల విషయానికి ఎంత ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నదో అదే విధంగా విద్యుత్ విషయంలో కూడా మొదటి నుంచి ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని గుర్తు చేస్తూ 2024 నాటి వరకు ప్రణాళిక వేసి దీని కొరకు ప్రతిపాదనలతో పాటు 8735 మెగావాట్ల విద్యుదుత్పాదనకు సంబంధించి they are in progress, they are under construction and implementation. The planned outlay and other generation schedule is given till 2024 by which it will be around 35 MW in the State as against 12000 today. ఇది వారిచ్చిన సమాధానం. ఇది మొదటి ప్రశ్నకు సమాధానం. ఇక రెండవ ప్రశ్న 90 రోజులు, 120 రోజులు విద్యుత్ సరఫరా ఉంటుందా అని అడుగుతున్నారు. ఇక్కడ ప్రత్యేకంగా గమనించాల్సింది ఏమిటంటే వర్షాకాలంలో విద్యుచ్ఛక్తి డిమాండు తక్కువగా ఉంటున్న విషయం పరిగణనలోకి తీసుకోవచ్చు. రెండవ విషయం ఈ నీటిని ఎత్తిపోతల ద్వారా ఎత్తిపోసే సమయం కూడా వర్షాకాలంలోనే కాబట్టి ఈ 90 రోజుల నుంచి 120 రోజుల వరకు ఎత్తిపోతలకు కావలసిన కరెంటు ఇందులో లభ్యమవుతుందనే విషయాన్ని కూడా లెక్కల ప్రకారం చెప్పడం జరిగింది. ఉదాహరణకు 2003-04, 2004-05, 2005-06, 2006-07, 2007-08 లో జూలై నుంచి జనవరి వరకు ఇప్పటి వరకు పీక్ డిమాండ్ ఎంత, అగ్రికల్చర్ డిమాండ్ ఎంత, దానికి అనుగుణంగా యాడ్ అవుతున్న విద్యుత్ డిమాండ్ ఎంత దీన్ని బట్టి చూస్తే ఎత్తిపోతల పథకాలు ప్రారంభించిన తరువాత రాష్ట్ర విద్యుచ్ఛక్తి డిమాండులో ఇది 27 శాతం నుంచి 22 శాతానికి తగ్గే అవకాశం ఉన్నదని ఈ సభ దృష్టికి, ప్రజల దృష్టికి మీ ద్వారా తీసుకు వస్తున్నాను. కాబట్టి భయం అవసరం లేదని తెలియచేస్తున్నాను.

మూడవ ప్రశ్న AMR ప్రాజెక్టులో ట్రయల్ బేసిస్‌లో 250 ఎకరాలు కూడా కాలేదని అంటున్నారు. ఇది వాస్తవం కాదు. దీనికి మొదట హార్టికల్చర్ డిపార్టుమెంటు, అగ్రికల్చర్ డిపార్టుమెంటు, ఇరిగేషన్ డిపార్టుమెంటు, విద్యుచ్ఛక్తి డిపార్టుమెంటు, ఇంకా మిగతా డిపార్టుమెంట్ల సమన్వయంలో వచ్చిన ఆలస్యం వల్ల కొంత ఆలస్యం అవడం వాస్తవం. ఇప్పుడు 700 ఎకరాల్లో సూక్ష్మ సేద్యం విజయవంతంగా జరుగుతున్నది. గతంలో రైతలను ఒప్పించేవిధంగా ప్రయత్నం చేయాల్సిన పరిస్థితులు ఈనాడు లేవు. మిగతా 4700 ఎకరాలు కూడా కొద్ది రోజుల్లోనే పూర్తి చేసి ప్రయోగాత్మక పరిశీలన పూర్తవుతుందనే విషయాన్ని సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. నాలుగవ ప్రశ్న విద్యుచ్ఛక్తి రైతులు భరించాలా, ప్రభుత్వమే భరించాలా పత్రికల్లో మాత్రం ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు దీనికి జీఓ ఇస్తే మంచిదని చెబుతూ ఒక మంచి సూచన చేశారు. తప్పనిసరిగా ప్రభుత్వమే భరిస్తుందని ఈ చట్ట సభలో నిలబడి చెబుతున్నాను. రాతపూర్వకంగా కూడా త్వరలోనే కాగితం ఇస్తాం. దానితోటి వారి భయాలు, ఆందోళనలు తొలగిపోతాయని విశ్వసిస్తున్నాను. అయిదవ ప్రశ్నగా చాలా కాలం పడుతుందని చెప్పారు. కానీ సూక్ష్మ బిందు సేద్యంలో రెండు అంశాలున్నాయి. ఒకటి ఎక్కువ ఖర్చు పెట్టి ఎత్తిపోతల ద్వారా నీళ్లిచ్చే పథకం తప్ప గత్యంతరం లేదనే విషయం ఒకటి గుర్తించాలి. రెండవది అంత పెట్టుబడి పెట్టి తీసుకు వచ్చిన నీటిని సమర్థవంతంగా ఎక్కువ ఉత్పత్తి పెరగడానికి అవకాశం వచ్చే విధంగా చేయాల్సిన కనీస బాధ్యత మన మీద ఉందనే విషయాన్ని కూడా గుర్తించాలి. మూడవ అంశం దీనికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా, ప్రోత్సాహకరంగా ఎక్కువ సబ్సిడీలిచ్చే కార్యక్రమంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం దానికి అదనంగా ఇచ్చే సబ్సిడీలను కూడా గుర్తించాలి. ఈ పథకం ప్రారంభం చేయడానికి 70 నుంచి 90 శాతం మేరకు సబ్సిడీ ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేస్తున్న విషయాన్ని గుర్తించినట్లైతే మన బాధ్యత మరింత పెరుగుతుందని నేను భావిస్తున్నాను.

అదే విధంగా చిన్న, చిన్న లిఫ్టు ఇరిగేషన్లే పని చేయడం లేదు, పెద్దవి పనిచేస్తాయా అనే సంశయాన్ని వెలిబుచ్చారు. నిజమే చిన్నవే పనిచేయనప్పుడు పెద్దవి ఎలా పనిచేస్తాయి? అందుకే గత ప్రభుత్వాల కాలంలో పనిచేయనటువంటి చిన్న, చిన్న లిఫ్టు ఇరిగేషన్లన్నిటిని కూడా బాగు చేసి నడిపించే కార్యక్రమం చేస్తున్నాం. దాని కొరకు డబ్బులు కూడా కేటాయించాం. ఎక్కడో ఒకటో, రెండో బాగు కాలేకపోతే సంబంధిత మంత్రి దృష్టికి తీసుకుని వచ్చి అవి కూడా బాగుచేసే కార్యక్రమం చేస్తుందని చెబుతున్నాను. ఈరాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. రైతులకు నీళ్లివ్వడం కోసమే గతంలో పెండింగులో ఉన్న, నిర్లక్ష్యానికి గురైన చాలా లిఫ్టు ఇరిగేషన్లు ఈ ప్రభుత్వ కాలంలో బాగుచేసిన వాస్తవాన్ని గుర్తించమని కోరుతున్నాను. ఒక మాట నేను అడగాల్సిన ధర్మముంది. చిన్న, చిన్న అనుమానాలతో చిన్న, చిన్న లిఫ్టు ఇరిగేషన్లే పనిచేయడం లేదనే వాదనను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి ఈప్రభుత్వం పెద్దవి చేయడం లేదని చెప్పే పద్ధతి మంచిది కాదు. వాస్తవానికి ఇవి దూరదృష్టితో చేసే కార్యక్రమాలు.

పవర్ జనరేషన్ గురించి ఇరిగేషన్ డిపార్టుమెంటు వారేమన్నారంటే ఇవి గతంలో హైడ్రో పవర్ జనరేషన్‌కి సంబంధించిన విషయాల మీద సుదీర్ఘంగా చర్చించిన తరువాత ఇప్పుడున్న పని భారమే ఎక్కువగా ఉన్నదని, ఈ హైడ్రో పవర్ జనరేషన్ ఇరిగేషన్ శాఖ ద్వారా చేయడం కంటే జెన్‌కో వారికే ఇస్తే బాగుంటుందని చెప్పారు. అందువలన గతంలో ఉన్న వారి అనుభవం గానీ లేకుంటే ఇతర పవర్ ప్రాజెక్టులలో ఉన్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఎపిజెన్‌కో వారికే ఇచ్చాం. ఏది ఏమైనా అది కూడా ఒక ప్రభుత్వరంగ సంస్థ, ప్రభుత్వంలో ఒక భాగమే కాబట్టి ఈ శాఖ ద్వారా నిర్వహింపబడే పెద్ద ఎత్తిపోతల పథకాలకు కరెంటు సరఫరా చేసే విధంగా వారు కోరుతున్న విషయాన్ని మరొక్కసారి.......

(శ్రీ నాగం జనార్ధన్‌రెడ్డి గారిచే సభకు అంతరాయం)

MR.SPEAKER : He has not deviated any where. Let him complete.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అడిగి దులపరించుకొని పోదామని వాళ్ల ఉపాయం సార్. మేము అడిగినా సర్కారు చెప్పడం లేదనే విషయాన్ని టివిల ద్వారా ప్రజల దృష్టికి తీసుకు వెళ్లాలని చేసే ప్రయత్నం తప్ప, ప్రశ్నకు సమాధానం వస్తున్నదా లేదా వారు పట్టించుకోవడం లేదు. అయినా సమాధానం చెప్పడం నా బాధ్యత.

తెలంగాణాలో బొగ్గు ఉన్నది, నీళ్లున్నాయి అల్ట్రా మెగా పవర్ ప్లాంట్లు ఇక్కడే కావాలనే విషయాన్ని కూడా వారు ప్రస్తావించారు. ఇది చాలా చక్కటి సూచన. దానికనుగుణంగానే ఈ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన మొదటి రోజుల్లోనే తెలంగాణా ప్రాంతంలోని వరంగల్ జిల్లా భూపాలపల్లిలో గతంలో బొగ్గు కేటాయింపులు తీసుకు రాకుండా నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్టుకు 500 మెగావాట్ల బొగ్గు ఉత్పాదిత కేంద్రాన్ని ప్రారంభం చేయడమే కాకుండా దానికి రెండవ దశకు కావలసిన 600 మెగావాట్లకు కూడా అన్నీ అనుమతులు తీసుకుని వచ్చి త్వరలోనే దానికి కూడా శంఖుస్థాపన చేస్తూ మొదటి దఫా 500 మెగావాట్లు కొద్ది నెలలలోనే ప్రారంభం చేసే విషయాన్ని వారి దృష్టికి తీసుకుని వస్తున్నాను. అదే విధంగా నిన్న గాక మొన్న మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక ప్రతిపాదన వచ్చింది. నీటి కేటాయింపుల విషయంలో దాదాపు 2000 మెగావాట్ల విద్యుదుత్పాదనకు కావలసిన నీటి అవసరం గురించి నా దగ్గరికి వచ్చినప్పుడు దాన్ని ప్రోత్సహించే విధంగా దానికి నీటి కేటాయింపులు కూడా చేశాం. ఎక్కడ, ఎప్పుడు ఏ రకంగా వీలైతే ఆ రకంగా అవసరమైన చోట ఉత్పాదక కేంద్రాలు తెలంగాణా ప్రాంతంలో పెట్టడానికి ప్రభుత్వం ఏ మాత్రం వెనుకాడదనే మాటను ఈ సందర్భంగా వారికి తెలియచేస్తున్నాను.
ఉ. 10.10

డా. నాగం జనార్ధనరెడ్డి (నాగర్ కర్నూలు): సార్, ప్రొటెస్ట్‌కు అవకాశమివ్వండి.

MR. SPEAKER : Yes, you have got everything. It has been very exhaustive. చాలా వివరంగా చెప్పారు వారు. ఇంకా ఏం ప్రొటెస్ట్ చెప్పండి జనార్ధనరెడ్డి గారు?

శ్రీ టి. హరీశ్ రావు : సార్, మంత్రి గారి నుంచి సమాధానం రాలేదు సార్.

మిస్టర్ స్పీకర్ : హరీశ్‌రావు గారు మీరు బాగా వివరంగా అడిగారు. To the best possible extent, the Minister has replied. Now, anything specific you can ask. కాబట్టి, దయచేసి మీరు కూర్చోండి. నగేష్‌గారు మీరు కూర్చోండి.

(ఈ సందర్భంలో టిఆర్ఎస్ పార్టీ గౌరవ సభ్యులు శ్రీ టి. హరీశ్ రావు మరియు డా. కె . నగేష్‌గార్లు తమకు మాట్లాడేందుకు అవకాశం కల్పించాలని గౌరవ సభాపతిని అభ్యర్థించసాగారు)

Harish Rao garu.. in only one minute you have to finish. It is already 10.10 AM.

శ్రీ టి. హరీశ్‌రావు : ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ సార్.

MR. SPEAKER : Everything is important in the House, we cannot dispute that. దయచేసి మీరు అడగండి.

శ్రీ టి. హరీశ్‌రావు : అధ్యక్షా, మంత్రి గారు కొన్ని వాస్తవాలు ఒప్పుకున్నందుకు చాలా సంతోషం. అయితే, ఇప్పటివరకు ఇన్ని ప్రాజెక్టులు కట్టారు గాని, విద్యుత్తు చార్జీల చెల్లింపులకు సంబంధించి జి.ఓ. మాత్రం లేదు. ఉత్తర్వులే లేవంటే, ఈ విద్యుత్తుకు సంబంధించినచార్జీలు ఎవరు కట్టాలనే విషయంలో ఇంతవరకు ఈ ప్రభుత్వానికి క్లారిటీ లేదు అనే మాట ఒప్పుకున్నందుకు సంతోషం. మేము ఒకటి అడుగుతున్నాం. రేపు తెలంగాణా ప్రాంత రైతాంగానికి చాలా ఇబ్బంది వుంటుంది కాబట్టి మీరు స్పష్టంగా ఒక జి.ఓ. ఇవ్వండి. రెండవది, మెయింటెనెన్స్ గురించి మేమడిగితే దాని గురించి మంత్రిగారు సమాధానాన్ని దాటవేసారు. మెయింటెనెన్స్ ఖర్చులు ప్రభుత్వం భరిస్తుందా, లేక రైతు భరించాల్నా? దానికి సంబంధించేమన్నా స్పష్టమైన ఉత్తర్వులు గాని, జి.ఓ. గాని ఏదన్నా వుందా? ఇవ్వకపోతే జి.ఓ. వెంటనే ఇవ్వండి. ఎప్పటిలోగా దీనికి సంబంధించిన జి.ఓ.లు ఇస్తారో స్పష్టం చేయండి. రెండవది..

మిస్టర్ స్పీకర్ : మూడవదండి.

శ్రీ టి. హరీశ్‌రావు : ఏ.ఎమ్.ఆర్. ప్రాజెక్టు విషయంలో తప్పులు ఒప్పుకున్నారు. ఏఎమ్మార్ ప్రాజెక్టు ద్వారా 2 లక్షల ఎకరాలకు నీళ్లివ్వాల్సిన పరిస్థితి వుంటే, రెండేళ్లు గడిస్తే 700 ఎకరాలకు ఇచ్చామన్నారు. మరి ఆ రెండు లక్షల ఎకరాలకు నీళ్లివ్వాలంటే ఎన్ని సంవత్సరాలు పడుతుంది? దీన్నిబట్టి ఈ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి వుంది? ఈ ప్రభుత్వం నీళ్ల విషయంలో ఏ మేరకు పనిచేస్తుందో అర్థమవుతుంది. 4,500 ఎకరాలకు

ట్రయల్ బేసిస్‌లో చేస్తామని రెండేళ్ల క్రిందట చెప్పారు. అలాంటిది రెండేళ్ల తరువాత కూడా అది 700 ఎకరాల్లో వుందంటే అది ఎంతవరకు ఉపయోగకరంగా వుంటుందనేది పునారాలోచించాలి.

సార్.... ఒక్క నిమిషం సార్.. మూడవది సార్. మంత్రి గారు భూపాలపల్లిలో మేము 500 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేస్తామంటున్నారు. మేము అడుగుతున్నది అల్ట్రా మెగా పవర్ ప్రాజెక్టు అంటే కనీసం 4,500 మెగావాట్లు దాని సామర్థ్యం. ఇవాళ భూపాలపల్లి ఒక్కటే కాదు. కొత్తగూడెంలో, సత్తుపల్లిలో, మంచిర్యాలలో ఇలా అన్ని చోట్లా విద్యుత్తు ఉత్పత్తి చేసే అవకాశముంది. ఇవాళ మీరు కొత్తగూడెం గురించి చెబుతున్నారు గాని, మీ ప్రభుత్వం ఒంగోలు జిల్లాలో, వైజాగ్‌లో, కృష్ణపట్నంలో చేస్తున్నారు గాని, మా తెలంగాణా ప్రాంతంలో చేయడం లేదు. తెలంగాణా ప్రాంతంలోనే ఎక్కువ విద్యుత్ అవసరమవుతుంది. తెలంగాణా ప్రాంతంలో బొగ్గు అందుబాటులో వుంది. ఈ రోజు మనకు కావాల్సింది 7000 మెగావాట్లు. మీరు చెప్పింది కేవలం వెయ్యి మెగావాట్లు. అంటే, ఇంకా 6000 మెగావాట్ల విద్యుత్తు తెలంగాణా ప్రాంతంలో అవసరముంది. కాబట్టి, దానికి అనుగుణంగా ఈ తెలంగాణా ప్రాంతంలో ప్రారంభించాలనేది ఒకటి.

రెండవది అధ్యక్షా, ఈ రోజు మంత్రి గారు చెబుతున్నారు. మాకు గత్యంతరం లేదు అని చెబుతున్నారు. గత్యంతరం ఎందుకులేదు? తెలంగాణా ప్రాంతంలో గ్రావిటీ ద్వారా నీళ్లు వచ్చే అవకాశమున్నా, ప్రాజెక్టులున్నా వాటికి మాత్రం బడ్జెట్ కేటాయింపులు చేయరు. లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టు కోసం మహారాష్ట్ర ప్రభుత్వం అన్ని క్లియరెన్స్‌లిచ్చింది. అక్కడ మనకు గ్రావిటీ ద్వారా నీళ్లొచ్చినా గాని, రాష్ట్ర ప్రభుత్వం వాళ్లు డబ్బులు కట్టడం లేదు. గ్రావిటీ ద్వారా నీళ్లు వచ్చే అవకాశాలన్నీయిస్తూ, మీరు చెయ్యాలే తప్ప, ఈ విధంగా సాధ్యం కాదు. నేను ఒకటి సూటిగా అడిగాను. ఈనాడు గత్యంతరం లేదు, మీకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ ఇస్తాము, డ్రిప్ ఇరిగేషనే మీరు చేసుకోవాలంటే అది సాధ్యం కాదు. స్వయంగా ప్రస్తుత హోం మంత్రి గారు, గతంలో వ్యవసాయ శాఖామంత్రిగా పనిచేసిన జానారెడ్డి గారే – లేదు డ్రిప్ ఇరిగేషన్ నాకే సాధ్యం కాలేదని చెప్పినపుడు, సామాన్య రైతులకు ఎక్కడినుంచి సాధ్యమవుతుంది? కాబట్టి, సామాన్య రైతులను దృష్టిలో పెట్టుకుని ఇవాళ తెలంగాణ ప్రాంత రైతులకు కూడా మీరు డైరెక్ట్‌గా సాగునీరవ్వండి. డ్రిప్, స్ప్రింకర్లు మాకు అవసరం లేదు. మా రైతులు కూడా కాల్వల ద్వారా నీళ్లు అడుగుతున్నారు, కాబట్టి పిల్ల కాల్వలు తవ్వాలని అడుగుతున్నాము.

అంతేగాకుండా, చివరిగా మేము అడిగేదేమంటే, ఈ విద్యుదుత్పాదన మేము చేయలేం, మాకు కష్టం, పనిభారం ఎక్కువగా వున్నది అని మంత్రి గారు అంటున్నారు. మేము కోరుతున్నదేమంటే ప్రభుత్వం నుంచి సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణకు, వీటి మెయింటెనెన్స్‌కు, దీనికి అవసరమైన విద్యుదుత్పాదన చేపట్టడం కోసం ప్రత్యేకంగా ఒక కార్పోరేషన్ పెడితేనే గాని ఇదేమన్నా ముందుకు పోతుందేమో గాని లేకపోతే, తెలంగాణా ప్రాజెక్టులన్నీ కూడా కేవలం కలగానే మిగిలిపోతాయే తప్ప రైతులకు నీళ్లందే పరిస్థితి లేదు. దీన్ని ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుని, వెంటనే పరిష్కారం చెయ్యాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

MR. SPEAKER : Yes, Minister garu, reiterated a few issues which have already answered you can also explained again.

డా. పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, సాధ్యమవుతదా, కాదా? సాధ్యమవుతదా, కాదా? అనుకుంటా, అది సాధ్యం చేయండి, అది సాధ్యం చేయండి అంటున్నారు, చాలా సంతోషం. కానీ ఆ అనుమానం ఉండకుండా

వుంటే బాగుండేదని నేను మనవి చేస్తున్నాను. ఏదేమైనా ఉపప్రశ్నల్లో దాదాపు 4 + 3 కలుపుకుని, మొత్తం 7 ప్రశ్నలడిగారు. ఒకటేమో ఈ జి.ఓ. ఇస్తే బాగుంటుందని అన్నారు. ప్రభుత్వం గతంలోనే చాలా స్పష్టంగా, ఈ కరెంటు చార్జీలు రైతులు భరించాల్సిన అవసరం లేదు, ప్రభుత్వమే భరిస్తుంది అని చెప్పింది. ఈ రోజు, ఈ చట్ట సభలో, ఈ మాట మీ సమక్షంలో ప్రజలందరికీ తెలిసేలా చెబుతున్నాను.

(ఈ సందర్భంలో టిఆర్ఎస్ పార్టీ గౌరవ సభ్యులు శ్రీ టి. హరీశ్‌రావు గారు తమ స్థానం వద్ద నిలబడి " మీ ముఖ్యమంత్రి గారు 2010 నాటికి 610 జి.ఓ. ను అమలుచేస్తామని చట్టసభలో చెప్పి ఇంకా అమలుచేయలేదు. కాబట్టి, మీ ప్రభుత్వం మాటల ప్రభుత్వమే గాని, చేతల ప్రభుత్వం మాత్రం కాదు " అని అనడంతో సభకు అంతరాయం )

MR. SPEAKER : Yes, Minister garu ….. please.

DR. PONNALA LAKSHMAIAH : Speaker Sir, if it is a political debate I am prepared but, I do not think this the venue for political debate.

MR. SPEAKER : Yes, absolutely it is correct.

డా. పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెబుతున్నాను. మీకు ఆ అనుమానమే అవసరం లేదు. ప్రభుత్వమే ఎత్తిపోతల పథకాలకు విద్యుచ్ఛక్తి చార్జీలు భరిస్తుంది. దానికి కావాల్సిన జి.ఓ.లు విడుదల చేస్తాము. అందుకోసం ఎవరినీ మభ్య పెట్టాల్సిన అవసరం ఈ ప్రభుత్వానికి లేదు. ఈ ఎత్తిపోతల పథకాల మెయింటెనెన్స్ విషయంలో డిఫరెంట్ కేటగిరీస్ వున్నాయి. దాంట్లో మొదటి రెండు సంవత్సరాలు నిర్మాణ సంస్థలే భరిస్తాయి, రెండేళ్ల తరువాత ప్రభుత్వమే వాటి నిర్వహణకయ్యే ఖర్చులను భరిస్తుంది. దీంట్లో ఎటువంటి అనుమానాలకు అస్కారం లేదు.

మూడవది, ఏఎమ్మార్ ప్రాజెక్టు ద్వారా ' మీరు.. 2 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తామన్నారు కానీ, కేవలం 700 ఎకరాలకే ఇచ్చారు, మీది మాటల ప్రభుత్వమే గాని చేతల ప్రభుత్వం కానేకాదు ' – ఇది ఎప్పుడు చేస్తారనే మాట అంటున్నారు. వాస్తవంగా చూస్తే, ఇది కొత్త పద్ధతి. గతంలో ఈ కొత్త పద్ధతి ఇంత పెద్ద ఎత్తున తీసుకోలేదు. దీనికి సంబంధించిన సాధకబాధకాలన్నింటినీ, అడ్డంకులన్నింటినీ, ఇంటర్ డిపార్టుమెంటల్ ప్రాబ్లమ్స్ అన్నింటినీ పరిష్కరించడమే కాకుండా, పైలట్ ప్రాజెక్టుగా చేసిన అనుభవాన్ని దృష్టిలో వుంచుకుని, ఇప్పుడు కడప జిల్లాలో 25 వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా, వచ్చే నాలుగు మాసాల్లో పూర్తి చేసే విధంగా, ఇ.పి.సి. పద్ధతిలో టెండర్లు పిలవడం జరిగింది, అవి పూర్తి పరిశీలనలో వున్నాయి. ఇంకా ఏజెన్సీలు త్వరితగతిన చేపట్టడానికి కావాల్సిన అన్ని హంగులు ఏర్పాటుచేసిన నేపథ్యంలో ఇది ఇంకా వేగవంతమవుతుందనే విషయాన్ని గౌరవ సభ్యులు గుర్తించాలనే మాట చెబుతున్నాను. అదేవిధంగా, ఏఎమ్మార్పీలో కూడా టెండర్లు పిలిచే కార్యక్రమం వుంది. తరువాత ఏఎమ్మార్పీ విషయంలో జానారెడ్డి గారు ఏదో మాట అన్నారని, మరి వారే అలా అంటే, ఇక మామూలు వాళ్లు ఎలా అంటారనే విషయాన్ని తీసుకొచ్చారు. మరి జానారెడ్డి గారు నాతోటైతే ఎప్పుడూ అనలేదు. ఆ విషయాన్ని వారితో చర్చిస్తాను. వారి అనుమానాలను నివృత్తి చేసే ప్రయత్నం గతంలో చేసాను, ఇప్పుడు కూడా చేస్తాను. వారు కూడా ఈ సభలో, ఇది సాధ్యమవుతుంది అని చెప్పే విధంగా మరో అవకాశాన్ని కూడా తీసుకుంటాననే మాట కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

నాలుగవది అల్ట్రా మెగా పవర్ ప్రాజెక్టుకు సంబంధించి అడుగుతున్నారు. ఇది నేను ఇధమిత్తంగా ఇక్కడ చెప్పలేకపోయినా, ఇది ప్రభుత్వం దృష్టిలో వుండే విధంగా, నా వంతు కర్తవ్యంగా, మంత్రి మండలి సభ్యుడిగా ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతాను. ఆ శాఖకు సంబంధించిన మంత్రి దృష్టికీ తీసుకువస్తాను. అవకాశాలున్నచోట తప్పనిసరిగా ప్రభుత్వం, ప్రాంతాలకు అతీతంగా ఆ ప్రాంత అవసరాలను దృష్టిలో పెట్టుకుని, ఏ రకంగానైతే ఈ తెలంగాణా ప్రాంతంలో నీటి పారుదల విషయంలో చర్యలు తీసుకుంటున్నామో, అదే విధంగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి విషయంలో కూడా అటువంటి చర్యలు తీసుకునే విధంగా ఈ ప్రభుత్వం స్పందిస్తుంది, అందులో మీకు అనుమానాలు అవసరం లేదనే మాట కూడా చెబుతున్నాను.

అట్లాగే లోయర్ పెనుగంగ ఒకటి పెండింగులో వున్న మాట వాస్తవం. ఇది గ్రావిటీ ద్వారా తీసుకువచ్చేది. కానీ, ఈ లోయర్ పెనుగంగకు సంబంధించి మన రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదనే మాట సభలో చెప్పడం వాస్తవం కాదు. అది వాస్తవ విరుద్ధం, సత్య దూరమైనది కూడా. దీనికి సంబంధించి మహారాష్ట్రలో

కోర్టు కేసులు పెండింగులో వున్నాయి. అందువల్లనే పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ మధ్యనే మూడు మాసాల క్రిందట, ఈ ప్రాజెక్టుపై కూలంకశంగా సమీక్షించి, ఈ కోర్టు కేసులు ఇప్పటికే ఐదారు సంవత్సరాల నుంచి పెండింగులో వున్నాయి కాబట్టి, మహారాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపెట్టడంలేదు కాబట్టి, ఆ కోర్టు కేసులు పెండింగులో వున్నంత కాలం నీళ్లు మన రాష్ట్ర పరిధిలోకి వచ్చే అవకాశం లేదు కాబట్టి, ఆ డ్యాము నిర్మాణం కొనసాగే అవకాశాలు చాలా దూరమవుతున్నాయి కాబట్టి, అవసరమైతే దీనికి కూడా ఎత్తిపోతల ద్వారా నీళ్ల తీసుకువచ్చే కార్యక్రమాలు గాని, లేక ప్రత్యామ్నాయ మార్గాలుగాని, లేదా ఉన్ననీటి వనరులు తీసుకోమని ఒక సర్వేకు కూడా నేను ఆదేశించడం జరిగింది. దీనివల్ల అనుమానాలు రేకెత్తించే విధంగా, ఒక్క ప్రాజెక్టులో, ఇన్ని ఎత్తిపోతల పథకాల్లో ఒక్క గ్రావిటీ పథకం – అది కూడా ఇరు రాష్ట్రాల మధ్య వున్న సంబంధాల వల్ల జరుగుతున్న ఆలస్యానికి, రాష్ట్ర ప్రభుత్వం చేతల ప్రభుత్వం కాదంటే మంచిది కాదని వారి దృష్టికి తీసుకువస్తున్నాను.

తరువాత సెపరేట్ కార్పోరేషన్ కావాలంటున్నారు. దానికి సంబంధించి మంచి సూచనలు, సలహాలూ ఇచ్చారు. ఈ విషయాన్ని మేము ప్రభుత్వంతో చర్చించి, పరిశీలించి తగిన సమయంలో, తగు నిర్ణయం తీసుకోవడానికి కూడా మేము వెనకాడబోమని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

ఉ. 10.20

DR. K. NAGESH: We want to protest

మిస్టర్ స్పీకర్: అల్ట్రా మెగా సప్లిమెంటరీలు అడిగారు. అల్ట్రామెగా రిప్లయిలు ఇచ్చారు. After that what is there. This is the major consensus. On certain issues he has already agreed. Yes, anyway by 10.30 a.m. the question hour will be closed. Who is registering the protest on your party? Now, the protest has to be brief. Otherwise, the mike will be cut, if you exceed more than what is needed.

డా. కె. నాగేష్: సర్, ప్రొటెస్ట్ నుండి డీవియేట్ కాను. ప్రొటెస్ట్ మాత్రమే చెపుతాను. మంత్రి గారు చెప్పిన సమాధానంపై మేము పూర్తి స్థాయిలో సంతోషపడలేదు. అవసరమైనప్పుడు, సమయం వచ్చినప్పుడు

ఒక కార్పోరేషను ఏర్పాటు చేస్తామని చెప్పినప్పుడు మాత్రమే సంతోషపడ్డాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఏ రకంగా స్పందిస్తున్నారో అలానే ఈ కార్పోరేషన్ ఏర్పాటులో కూడా అదే విధంగా స్పందిస్తున్నారని చెపుతున్నాం. అయితే మంత్రి గారు చెప్పిన సమాధానం పైననే ప్రశ్న అడుగుతున్నాను. రాబోయే అవసరాలకు 8735 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడం కోసం ప్రాజెక్టులు తయారు చేస్తున్నామని అన్నారు. దీనిమీద మంత్రి గారు, మిగతా శాఖలకు సంబంధించిన ఇరిగేషన్, లిఫ్ట్ ఇరిగేషన్, మేజర్ ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ మొదలైన వారంతా కలిపి చెప్పేది కాబట్టి మేము ఒక్కటే ప్రశ్నిస్తున్నాం. ఇప్పుడు ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో 32 శాతం మాత్రమే ఇరిగేషన్‌కు, 35 శాతం పరిశ్రమలకు మిగతా 33 శాతం డొమెస్టిక్ పర్పస్‌కు వాడుతున్న మాట నిజమా? కాదా? ఇదే నిజమైతే ఈ రోజు 8735 మెగావాట్ల విద్యుత్ తయారు చేస్తామని మీరు చెప్పే లెక్కలను బట్టి దానిలో 32 శాతం ఈ ప్రాజెక్టుల కోసం ఖర్చు పెట్టవలసి వస్తే 2795 మెగావాట్లు మాత్రమే మనం ఉపయోగించుకునే అవకాశం వుంది. మిగతా 6000 మెగావాట్ల విద్యుత్‌ను ఏ విధంగా ఉత్పత్తి చేస్తారు, దీనిలో డొల్లతనం దాగి వున్నది కాబట్టే మేము వాస్తవాల కోసం ప్రశ్నిస్తున్నాం. ఇప్పుడు కొత్తగా తయారయ్యే కరెంటులో ఈ దామాషా తప్పు అయినట్లయితే ఇళ్ళు కట్టడం ఆపుతారా? జనాభా పెరుగుదలను ఆపుతారా లేక పరిశ్రమలు రావడం ఆపుతారా ? వాటికి ఆ దామాషా ప్రకారం ఇస్తామా లేదా అని అడుగుతున్నాను. రెండవ ప్రశ్న ...

మిస్టర్ స్పీకర్: ప్రశ్న కాదు ఇది. Dr. Nagesh, register your protest and close the issue.

డా. కె. నగేష్: ప్రశ్నిస్తూ, నిరసనను తెలియచేస్తున్నాను సార్. మన రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో కేంద్రానికి ఎంత వాటా ఇస్తున్నాం కేంద్రానికి ఇచ్చే వాటా ద్వారా వచ్చే లోటును ఏ విధంగా పూరిస్తున్నాం? దీని లో ప్రభుత్వం ఇచ్చిన సమాధానం ఏమిటంటే అధికారులు ఇచ్చిన లెక్కలను చెపుతున్నామంటునారు తప్ప వాస్తవంగా అనుభవం లేదని మంత్రి గారు స్వయంగా చెప్పారు కాబట్టి వీటన్నింటిని శాసనసభ అలోచించ వలసిన అవసరం వున్నది కాబట్టి నిరసన తెలియచేస్తున్నాం. కాబట్టి ప్రభుత్వం చెప్పే మాటల్లో కరెంట్ భయం వుండదు. ఏమి భయపడాల్సిన అవసరం లేదనే మాట చెపుతున్నారు.

MR.SPEAKER: Please complete. Everything has been answered. మీరు అడిగారు, వారు సమాధానం చెప్పారు.

డా. కె. నగేష్: సర్, నిరసన చెబుతున్నాను. నిరసన ఎందుకు చెపుతున్నానో చెప్పాలి కదా. 90 రోజులకి, 120 రోజులకి మనం లిఫ్ట్ ఇరిగేషన్‌కు విద్యుత్‌ను వాడుకున్నట్లయితే వారు చూపిన లెక్కల ప్రకారం కరెంట్ లోటు ఎక్కడ కనపడడం లేదు. అలాంటప్పుడు ఈ ప్రాజెక్టులు ఎందుకు కడుతున్నారని మేము ప్రశ్నిస్తున్నాం. శాసన సభను తప్పు దోవ పట్టించకూడదు. అధికారులు సంఖ్యలు ఇచ్చినా కూడా మంత్రులు వాస్తవాలను చెప్పవలసిన అవసరముంది. వాస్తవాలను తెలియచేయకపోతే నిలదీయాల్సిన బాధ్యత ప్రతిపక్షాలపై వుంది కాబట్టి నిరసన తెలియచేస్తున్నాం. విద్యుత్ ప్రొడక్షన్‌లో కాని, ప్రొడక్షన్ విధానంలో కాని భావ సారుప్యత లేదు. వాస్తవాలు సరిగా లేవు. లిఫ్ట్ ఇరిగేషన్‌లో మా భావన ఏమిటంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రంలో వున్న 26 ప్రాజెక్టుల్లో 18 ప్రాజెక్టులు తెలంగాణ ప్రాంతంలో వున్నాయి. ఆంధ్రలో వున్నటువంటి ఏడు ప్రాజెక్టులకు గాను ఇప్పటికే 600 లేక 700 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే పరిస్థితి వుంది. తెలంగాణలో అట్టి పరిస్థితి లేదు. విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్రాజెక్టుల నిర్మాణం ఎప్పుడు అవసరమైతే అప్పుడు

చేపడుతున్నామంటున్నారు. అప్పటి వరకు అంటే అవసరం వచ్చే వరకు ఈ మంత్రి గారు ఇదే శాఖను నిర్వహిస్తారని, ప్రభుత్వం ఇదే పద్ధతిలో వుంటుందని చెప్పే పరిస్థితి లేదు కాబట్టి వాస్తవాలు చెప్పాల్సిన అవసరముంది. ఒక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసేటప్పుడు ఆ ప్రాజెక్టు నిర్మాణం చేయవలసిన పరిస్థితులను, అవసరాలను నిర్దిష్టంగా చెప్పాల్సిన అవసరం వుంది కాబట్టి దాని కోసం నిలదీస్తున్నాం, దాని కోసం నిరసన తెలియచేసే ప్రయత్నం చేస్తున్నాం. అదే విధంగా అవసరమైన విద్యుత్ లేకపోతే ఈ ప్రాజెక్టులు ఎందుకు? మొత్తం ఉత్పత్తిలో హైడల్ ఎంత? థర్మల్ ఎంత? నాఫ్తా ఎంత? అణు విద్యుత్ ఎంత? ఈ ఉత్పత్తిని మనం ఏ విధంగా తీసుకుంటున్నామో స్పష్టంగా చెప్పలేనప్పుడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లు తెలంగాణ ప్రజలకు నీళ్ళు ఎత్తి పోయడం కాకుండా వారి ప్రాణాలు తీయడానికే పనికివస్తాయి కాబట్టి పూర్తి స్థాయిలో మంత్రిగారు, ప్రభుత్వం స్పష్టమైన అవగాహనతో మరొకసారి అయినా సమాధానం ఇవ్వాలని లేదా రాత పూర్వకంగానైనా సమాధానం ఇవ్వాలని కోరుతూ టీఆర్ఎస్ పార్టీ తరపున నిరసన వ్యక్తం చేస్తున్నాను.

MR.SPEAKER: Janardhan Reddy garu, you are registering your protest.

DR.NAGAM JANARDHAN REDDY: Yes, I am registering my protest. అధ్యక్షా, మంత్రి గారు బాధ్యతా రహితంగా అసెంబ్లీలో మాట్లాడుతున్న దానికి బాధగా నా నిరసన తెలియచేస్తున్నాను. నిన్న మొన్న శంఖు స్థాపనలు చేసిన ప్రాజెక్టులను తప్పిస్తే ముఖ్యంగా రాష్ట్రంలో నిర్మిస్తున్న ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన అగ్రిమెంట్ల పీరియడ్లను అన్నింటిని లెక్కలోకి తీసుకుంటే 2010 సంవత్సరం నాటికి పూర్తవుతాయి. మంత్రి గారు చెప్పిన జవాబు ప్రకారం వచ్చే సంవత్సరం 1100 మెగావాట్లు, తరువాత వచ్చే సంవత్సరానికి 900 మెగావాట్లు 2010-11 నాటికి 1321 మెగావాట్లు 2011-12 సంవత్సరానికి 1900 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి చేయగలమంటూ తెలియచేస్తూ 2013-14 సంవత్సరానికి 4000 మెగావాట్లు అంటున్నారు. ఆ విధంగా 8000 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి పెంచుతామంటున్నారు. ఒకవేళ ఆ సమయానికి విద్యుత్ ఉత్పత్తికి ఏమైనా ఆలస్యం అయితే, 2010 నాటికి ప్రాజెక్టులన్నీ పూర్తయితే ఆ ప్రాజెక్టులన్నీ నిరర్ధకమైన ప్రాజెకులుగా గుర్తించాలా మంత్రి గారూ? కరెంట్ ఉత్పత్తికి ముందుగా ఎందుకు ప్లానింగ్ చేయలేకపోయారు? ఎప్పుడైతే ప్రాజెక్టుల నిర్మాణం కోసం అగ్రిమెంట్ చేసుకున్నారో అప్పుడే విద్యుత్ కోసం కూడా ప్లానింగ్ చేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేని దానికి దానికి నిరసనగా, అదే విధంగా మొదటినుండి చెప్పుకుంటూ వస్తున్నట్లు జెన్‌కో, ఇరిగేషన్ ప్రాజెక్టులు...

మిస్టర్ స్పీకర్ : మాట్లాడం పూర్తి చేయండి.

శ్రీ నాగం జనార్ధన రెడ్డి : నా ఆవేదనను చెపుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : జనార్ధన్ రెడ్డి గారు ఒక్క నిమిషం వినండి. Now, you have to listen to me. Question hourలో చాలా స్పెసిఫిక్‌గా మీ అందరికి తెలుసు. ఉ. గం. 8.30 నుండి ఉ. 9.30 నిమిషాల వరకు క్వశ్చన్ అవర్ అని, ఉ. గం. 9.30 తరువాత సింగిల్ సప్లమెంటరీ అని అనుకున్నాం. The chair has adopted a lot of flexibility నిన్న కూడా బీఏసీలో డిసైడ్ చేశాం. By 10.15 a.m the question hour will be closed. Now, it is already 10.30 a.m. Every question cannot be converted into a debate. క్వశ్చర్ అవర్‌లో కొన్ని లిమిటేషన్స్ వుంటాయి. The Hon'ble Senior Members are well versed with that. In spite of knowing all that మరల ప్రతి ఒక్క ప్రశ్నను డిబేట్ క్రింద convert

చేయడం, మాకు అవకాశం రాలేదనడం అనేది not good. Second is on protest after exhaustive questioning సప్లిమెంటరీలను మీరు అడగడం, వారు సమాధానం చెప్పడం, వారు అడగడం, మీరు సమాధానాలు చెప్పడం అయిన తరువాతనే నిరసన అనేది వుంటుంది. నిరసన అనేది to express your dissatisfaction over the reply given by the Member. దానిలో ఒకటి, రెండు రిఫరెన్సులు చెప్పి ప్రొటెస్ట్ చేస్తున్నాం అంటే it is beyond the record ప్రొటెస్ట్ పేరుతో ప్రతి ఒక్క సభ్యుడు మరల సుదీర్ఘంగా ఈ విధంగా ఉపన్యాసాలు ఇస్తే the house has completed only three questions today. The Members would be loosing the time. మీరు ఏదైనా చేసుకోండి. ఉ. గం. 10.30 లకు వదలివేస్తే It is not right on my part. I have to intervene to guide the Hon'ble Members. So, keeping that in view I request the Members to register your protest and let the business go on. Yes, please complete it.

శ్రీ నాగం జనార్ధన రెడ్డి : నేను మాట్లాడిన దానిలో కొత్త అంశాలను మాత్రమే చెప్పాను కాని పాత అంశాలను చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ : జనార్ధన రెడ్డి గారూ, ఇది చర్చ కాదని మొదట్లోనే చెప్పాను. చర్చ సమయంలో మీరు మాట్లాడండి. కావాలంటే ఇంకా పది నిమిషాలు ఎక్కువ తీసుకొని మాట్లాడండి. క్వశ్చన్ అవర్‌లో సింగిల్ సప్లిమెంటరీలో ప్రొటెస్ట్ చేసే ప్రొవిజన్ కల్పించాం కాబట్టి in the name of protest if you want to convert into a debate, it is not permissible. Kindly, keep it in view.

DR. NAGAM JANARDHAN REDDY: Yesterday in the BAC I requested you Sir మినిమమ్ సింగిల్ సప్లిమెంటరీతో అన్ని ప్రశ్నలను పూర్తి చేయాలని బీఏసీలో సవినయంగా మనవి చేసుకున్నాను.

మిస్టర్ స్పీకర్ : సింగిల్ సప్లిమెంటరీతో పూర్తి చేయమన్నారు. మీరేమి చేస్తున్నారు? ఈ రోజు మూడవ ప్రశ్న మీద ఎన్ని సప్లిమెంటరీలు అవుతున్నాయో మీరే చెప్పండి. సప్లిమెంటరీలు, మెగా సప్లిమెంటరీలు అయిపోయాయి. ఇప్పుడు ప్రొటెస్ట్ పైన సభ ఏ విధంగా నడుస్తుందో మీరే ఆలోచించండి. నిన్న మీరు అక్కడ బీఏసీలో చెప్పింది ఏమిటి? ఇక్కడ సభలో మీరు చేస్తున్నది ఏమిటి?

శ్రీ నాగం జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ఇదే సభలో అధికార పక్షం వేసిన ప్రశ్నలకు మూడు, నాలుగు గంటలు వరకు చర్చించిన సందర్భాలున్నాయి.

MR.SPEAKER: You have guided me yesterday. You have advised me.

ఉ.10.30

డా. నాగం జనార్ధనరెడ్డి : సార్, నేను ఒక్కటే విషయాన్ని స్పష్టంగా అడుగుతున్నాను. ప్రాజెక్ట్ కంప్లీట్ అయిపోయిన తరువాత అక్కడ ఎలక్ట్రిసిటీ లేకపోతే ఆ ప్రాజెక్ట్ నిరర్థకం కాదా సార్? దానికి నిరసన తెలుపవలసిన బాధ్యత మాకు లేదా ? ఇంతవరకు జెన్‌కో తో ముఖ్యమంత్రిగారుగానీ, ఇరిగేషన్ మినిస్టరుగారు గానీ ఒక్కసారైనా జాయింట్ కమిటీ మీటింగ్ పెట్టారా? ఇది బాధ్యతారాహిత్యం కాదా ఈవిధంగా వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని నిరర్థకం చెయ్యడం న్యాయమా? ఇది నిర్లక్ష్యం కాదా? ఇంకొక విషయం ఏమిటంటే మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇవ్వడంలోగానీ, కమీషన్లు తీసుకోవడంలో ఉన్నటువంటి శ్రద్ధ

ఎలక్ట్రిసిటీ తయారుచేసే విషయంలో లేకపోవడం చాలా విచారకరం . ఇప్పుడు ఇచ్చే 7వేల మెగావాట్లు కాదు, సూక్ష్మసేద్యానికి మరో 7వేల మెగావాట్లు కావాలి. ఇందుకు మా నిరసనను తెలియచేస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మంత్రిగారు ప్రశ్నను సరిగ్గా అర్థం చేసుకున్నారని అనుకున్నాను. కానీ, రాష్ట్రంలో ఇప్పుడు ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఎన్ని? ఆ ప్రాజెక్టు నిర్వహణకు ఎంత విద్యుత్తు అవసరం అవుతోంది? ఎంత విద్యుత్తు లోటు ఉన్నది? విద్యుత్తు లోటు ఉన్నట్లయితే ఆ మేరకు ప్రభుత్వం ఏవిధంగా ప్రణాళికలను సిద్ధం చేసింది? అనేది ప్రశ్న. అయితే చాలా విపులంగా వారిచ్చిన సమాధానంతో మా బుర్ర వేడెక్కి అసలేమీ అర్థం కాలేదు. ఇప్పుడున్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నల్గొండ జిల్లాకు సంబంధించి లక్ష ఎకరాలకు 24 గంటల సాగునీటి కొరకు డిజైన్ చేస్తే, సగానికంటే తక్కువ పారుతోంది మహాప్రభో ! అని మొత్తుకున్నాము. కానీ, అది వారికి పట్టలేదు. ఈ సంవత్సరానికి ఈ సంవత్సరం ప్లాన్స్ తయారు చేస్తున్నామని అంటున్నారు, తయారు చేసేదానికి, పేపరు మీద పెట్టే దానికి మీ ప్రణాళికనుఎవరు శంకించారు? " ఇటువంటి వేటగాడు ఒకసారి వేటకు వెళ్లి ఒక పిట్టను కొట్టాడట. అయితే, అది సజీవంగా అతని చేతిలో ఉంది. తరువాత ఆకాశంలో, చెట్టుమీద రెండు పిట్టలు ఉండడం చూశాడట. నేను ఆకాశంలో ఉన్నదానిని కొడతాను, చెట్టుమీద ఉన్నదానిని కొడతానని చప్పట్లు కొట్టాడట. అలా చప్పట్లు కొట్టగానే చేతిలో ఉన్నది కూడా ఎగిరిపోయిందట.'' అలా ఉంది మీ పని. ఇప్పటి పరిస్థితుల్లో విద్యుత్ కొరత ఉంది మహాప్రభో అంటే అప్పటి మాట చెబుతున్నారు. మీ ప్రభుత్వం కొత్తగా లైన్లు వేశారు ధన్యవాదాలు. కానీ కరెంటులేకుంటే ఏమి చెయ్యగలము? వాటికి కావలసినంత విద్యుత్తును ఎక్కడ నుండి తీసుకువస్తారు అని అడిగితే చెప్పకుండా, ఇంత రాద్ధాంతం చేస్తున్నారు. రైతాంగాన్ని కింద మీద చేస్తున్నటువంటి మీ ప్రభుత్వ తీరుకు నిరసనగా సిపియం పార్టీ ప్రొటెస్ట్ చేస్తున్నది.

శ్రీ చాడ వెంకటరెడ్డి ః అధ్యక్షా, ఎత్తిపోతలకు సంబంధించిన ప్రాజెక్టులు ఎక్కువగా తెలంగాణా ప్రాంతంలో ఉన్నాయి. వీటికి సంబంధించి తగినంత విద్యుత్తు ఉత్పత్తి కావడం లేదు. విద్యుత్ కొరత కారణంగా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు పని చేయని పరిస్థితి ఉంది. 24 గంటలు విద్యుత్తును ఇస్తామని చెప్పారు కానీ, అక్కడ 6,7గంటలు మాత్రమే కరెంటు ఉంటోంది. ఒక్కొక్కచోట మోటార్లు ఆన్ చెయ్యగానే ఆగిపోతున్నాయి. అంతేకాదు, కరెంటు లో ఓల్టేజి మూలంగా మోటార్లు కాలిపోతున్నాయి. కాలిపోయిన మోటార్లను రిపేరు చెయ్యడంలో ఇబ్బంది ఎదురవుతోంది. అందువల్ల అసలు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఎన్ని ఉన్నాయనే సమాచారం మంత్రిగారు ఇవ్వనందుకు నిరసనగా సిపిఐ పార్టీ తరఫున మా ప్రొటెస్ట్‌ను తెలియచేస్తున్నాము.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః అధ్యక్షా, ఇది మేజర్ ప్రశ్న. సాధ్యమైనంతవరకూ సమాధానం ఇచ్చాను, గౌరవసభ్యులు ఇచ్చిన సూచనలను స్వీకరించాను. దాదాపు 15,16 ఉప ప్రశ్నలకు సమాధానం చెప్పాను. ఇంకా కొంత సమాచారం కావాలని అడిగారు. అందుకే సమాచార చట్టాన్ని కూడా తీసుకువచ్చాము. మేము ఇవ్వలేకపోతే సమాచారం తీసుకునే అవకాశం కూడా ఉంది. ఇవన్నీ తెలిసి కూడా గౌరవ సభ్యులు వారి నిరసన తెలిపితే కాస్త బాధగా ఉంది. కానీ సంతోషమేమిటంటే, నేను చెప్పిన తరువాత నిరసన చెప్పారుగానీ, పాపం ఇక్కడే కూర్చున్నారు. ఆ ఒక్కటి మాత్రం సంతోషం. గౌరవ సభ్యులు డా. కె. నగేష్ గారు కేంద్రం యొక్క వాటా అని ఏదో అడిగారు. అయితే దీనికి సంబంధం లేకుండా ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వాటికి సంబంధించి 2024వ సంవత్సరం వరకు ప్రణాళిక ఉంది అని చాలా స్పష్టంగా చెప్పాను. తరువాత హైడల్

ఎంత? కోల్ ఎంత? గ్యాస్ ఎంత అని అడిగారు. అందుకు సంబంధించిన సమాచారాన్ని పంపిస్తాను. కావాలంటే నాకు సమయం ఇస్తే ఇక్కడే చెబుతాను. తరువాత గౌరవసభ్యులు డా. నాగం జనార్ధనరెడ్డిగారు నేను బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నానని, మేము చేసే పనులు నిరర్థకంగా ఉంటున్నాయని అన్నారు. అలాగే నోముల నర్సింహయ్యగారు మాట్లాడారు. వారు వీరు మాట్లాడిన దానికి పొంతన లేదు. ఏదేమైనా ఎక్కడా ప్రాబ్లెమ్ లేకుండా నీటి సరఫరా అయ్యేట్లు చూస్తున్నాము. చాడా వెంకటరెడ్డిగారు విద్యుత్తు సరఫరాలో ఇంటరప్షన్స్ ఉన్నాయని అంటున్నారు. ఆవిషయాన్ని విద్యుత్ శాఖా మంత్రిగారి దృష్టికి తీసుకువెడతాము. ఎవరికి అనుమానంలేకుండా నిరంతరంగా ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తూ, మెయింటనెన్స్ కూడా ప్రభుత్వమే చేస్తూ, ఈ పెద్ద ఎత్తిపోతల పథకం కూడా ప్రభుత్వం నిర్వహిస్తోందని మనవి చేస్తున్నాను. మరొక అంశాన్ని డా. నాగం జనార్ధన రెడ్డి గారు తప్పు దోవ పట్టిస్తున్నారు. నేను 8,735 మెగావాట్లది ఏ సంవత్సరం ఎంత ప్రొడ్యూస్ అవుతోందని చెప్పాను. దాదాపు 6,900మెగావాట్లలో 4,405 మెగావాట్ల పైచిలుకు విద్యుత్ అవసరాలు దుమ్ముగూడెం, ప్రాణహిత, చేవెళ్లకు దాదాపు నాలుగున్నర సంవత్సరాల తరువాత అవసరమయ్యే విద్యుత్తు అనే మాట అర్థం చేసుకోలేక దానిని తప్పు దోవ పట్టిస్తే ఎలా అధ్యక్షా? కానీ మిగతా ఎత్తిపోతలకు కేవలం 2,433 మెగావాట్లు అవసరమున్న దృష్ట్యా ఇప్పుడు నిర్మాణంలో ఉన్న విద్యుచ్ఛక్తి ప్లాంట్లు ఏవైతే ఉన్నాయో అవి కనీసావసరాలు తీరుస్తాయని చెబుతూ ఈ అవసరం కూడా వర్షాకాలంలో ఉంది కాబట్టి ఎటువంటి అనుమానాలకు, అపోహలకు తావు లేకుండా వాస్తవాన్ని గణాంకాలతో సహా వారికి పంపిస్తాను. సమస్యను జటిలం చేసే ఇటువంటి నిరసనలు మంచివి కావని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: Now, the rest of the questions are all deemed to have been answered.

(Interruptions from Dr. N. Janardhan Reddy, Sri Nomula Narasimhaiah, Sri Chada Venkat Reddy and Sri E. Rajender)

During the B.A.C., meeting I have made it very clear that 10.15 a.m. to 10.30 a.m., is the time limit for the question hour. Now, it is 10.40 a.m.,

(ప్రతిపక్ష సభ్యులు పోడియం వద్దకు దూసుకు వచ్చారు.)

The rest of the questions are all deemed to have been answered(అనుబంధము-1). **The question No. (14) 9987 has been withdrawn by the Hon'ble Member. Similarly, the question N. (20) 9946 has been postponed at the request of the Hon'ble Member.**
ఉ.10.40

(INTERRUPTIONS)

MR. SPEAKER: All the papers are deemed to be laid on the Table of the House. All the papers are deemed to be placed on the Table of the House.

## సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

1. A copy of the Andhra Pradesh Education (Amendment) Ordinance, 2008 (AP Ordinance No.14 of 208), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

2. A copy of the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Ordinance, 2008 (A.P. Ordinance No.15 of 2008), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

3. A copy of the 31st Annual Report of the Andhra Pradesh State Seeds Development Corporation Limited for the year 2007-08, as required under Section 619-A (2) of the Companies Act, 1956.

4. A copy of the Annual Statement of Accounts of the Transmission Corporation of Andhra Pradesh Limited for the year 2007-08, as required under Section 619-A (3) (b) of the Companies Act, 1956.

5. A copy of the Annual Report of the Andhra Pradesh Power Generation Corporation Limited for the year 2007-2008, as required under Section 619-A of the Companies Act, 1956.

## సభా సమక్షము నందు పెట్టబడిన పత్రములు

1. A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 30th November, 2008.

(INTERRUPTIONS)

After taking up the condolence motions, I will take up the Short Discussion on "Babli Project". Now, tea break for fifteen minutes.

(Then the House adjourned at 10.41 a.m., for fifteen minutes tea break)

(THE HOUSE REASSEMBLED AT 11.08 A.M.)

**(HON'BLE SPEAKER IN THE CHAIR)**

## ప్రభుత్వ బిల్లు

## 2008, ఆంధ్రప్రదేశ్ ద్రవ్య బాధ్యత, బడ్జెటు నిర్వహణ (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI R. DAMODHAR REDDY: (DEPUTIZING THE HON'BLE MINISTER FOR FINANCE & LEGISLATIVE AFFAIRS): Speaker sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2008. "

MR. SPEAKER: Motion moved. The question is :

" That leave be granted to introduce the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2008. "

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

## ప్రకటనలు

### 1. ప్యానల్ అధ్యక్షుల పేర్ల పట్టిక

MR. SPEAKER: "I am to announce to the House that I have nominated the following Members to be on the panel of Chairmen for the Fifteenth Session:

1. Sri Gurunath Reddy
2. Sri B. Veda Vyas
3. Sri Nadendla Manohar
4. Smt. V. Sunitha Laxma Reddy
5. Sri D. Narendra Kumar
6. Dr. K. Nagesh."

### 2. గౌరవ సభ్యులు గంటా శ్రీనివాసరావు రాజీనామా గురించి

(2) MR. SPEAKER: "I am to announce to the House that Sri Ganta Srinivasa Rao, Member elected from 31 - Chodavaram Assembly Constituency has resigned to his seat in the Assembly on 08-10-2008.

The resignation of Sri Ganta Srinivasa Rao is accepted by me under Rule 186 (2) of the Assembly Rules."

### 3. గౌరవ సభ్యులు కొలక లక్ష్మణమూర్తి అరెస్టు మరియు విడుదల గురించి

(3) MR. SPEAKER: "I am to announce to the House that Sri Kolaka Lakshmana Murthy, M.L.A., was arrested at 1030 Hours on 29-11-2008 by Sub Inspector of Police, Kurupam Police Station, who is one of the accused in Crime No.16/2008 under Sections 143, 447, 427 IPC read with 34 IPC and Section 20(1)© 3 and 4 of Forest Act, 1967. Later, the Hon'ble Member was released on self bail."

ఉ.11.10

## సంతాప ప్రతిపాదనలు

### 1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కొట్రికె క్రిష్ణమూర్తి మృతిపట్ల

MR. SPEAKER: "This House places on record its deep sense of sorrow at the demise of Sri Kotrike Krishna Murthy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri Kotrike Krishna Murthy represented from Dhone Assembly Constituency, Kurnool District during 1967-72. He rendered enormous services for the development of his Constituency. He served as a Member of Tirumala Tirupati Devasthanam during 1970-72.

He expired on10th September, 2008.

## 2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ గోవాడ మల్లిఖార్జునరావు మృతిపట్ల

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Govada Mallikharjuna Rao, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri Govada Mallikharjuna Rao represented from Nidumolu Assembly Constituency, Krishna district during 1983-85. He was Minister for Housing in the cabinet of Sri Nadendla Bhaskar Rao. He rendered enormous services for the upliftment of the poor and weaker sections. He strove hard for the development of his Constituency.

He expired on 16th September, 2008

.

## 3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీమతి జయలక్ష్మి దేవమ్మ మృతిపట్ల

"This House places on record its deep sense of sorrow at the demise of Smt. Jayalakshmi Devamma, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Smt. Jayalakshmi Devamma represented from Alampur Assembly Constituency, Mahaboobnagar District during 1957-62. She strove hard for the development of her Constituency.

She expired on 19th September, 2008.

## 4. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కలిదిండి విజయ నరసింహ రాజు మృతిపట్ల

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Kalidindi Vijaya Narasimha Raju, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri Kalidindi Vijaya Narasimha Raju represented from Attili Assembly Constituency druing 1967-72 and 1972-78 and Bhimavaram Assembly Constituency of West Godavari District during 1978-83. He had participated in Satya Graha and Quit India Movements.

He expired on 23rd September, 2008.

## 5. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ మృతిపట్ల

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Sultan Salahuddin Owaisi, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri Sultan Salahuddin Owaisi was the Member of Lok Sabha from 1984-2004 representing Hyderabad Parliamentary Constituency of Andhra Pradesh. He was a Member of the Andhra Pradesh Legislative Assembly from 1962-1984. Sri Sultan Salahuddin Owaisi has also served as a Protem Speaker in the Legislative Assembly. During his long and illustrious tenure, he was a Member of Parliament spanning over a

period of more than two decades. Sri Sultan Salahuddin Owaisi served as a Member of various Parliamentary Committees apart from being an active Member of the House. He was a committed social and political worker.

Sri Sultan Salahuddin Owaisi strove hard for the economic upliftment and advancement of Minorities and was instrumental in establishment of Engineering Colleges, Medical College, Degree College and several other Institutions. He was also instrumental in establishment of Co-operative Bank and the Industrial Training Institute and two Hospitals in the State of Andhra Pradesh. Sri Sultan Salahuddin Owaisi also strove hard for promotion and protection of Urdu Literature and culture.

He expired on 29th September, 2008.

Let us observe two minutes of silence in respect of the departed souls.

(The House then observed silence for two minutes.)

## జీరో అవర్

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు(నర్సీపట్నం) : అధ్యక్షా, మన రాష్ట్రంలో సుమారు పది లక్షల ఎకరాల్లో చెరుకు పంట పండిస్తున్నారు. అయితే ఈ మధ్య కాలంలో లేబర్ ఛార్జీలు పెరిగిపోవడం, పెట్టుబడులు పెరిగిపోవడంతో రైతులు చాలా కష్టాలు పడుతున్నారు. అటువంటి రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించలేకపోవడం చాలా విచారకరం. వ్యవసాయ శాఖ మంత్రి రఘువీరారెడ్డిగారు కాని, ముఖ్యమంత్రిగారు కాని ఎప్పుడు మాట్లాడినా మాది రైతుల ప్రభుత్వం అని, రైతుల కోసం పుట్టామని చెప్పుకుంటున్న సమయంలో చెరుకు రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించలేకపోవడం చాలా విచారకరం. అది ఎంతవరకు న్యాయమని తమరి ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను.

అంతేకాకుండా ఈరోజు ప్రయివేటు చక్కెర ఫ్యాక్టరీలు చెరుకు రైతులకు అనేక ప్రోత్సహకాలు ఇస్తున్నాయి. ఉదాహరణకు, సామర్లకోట, చెల్లూరు, చాగల్లు ఫ్యాక్టరీ యజమానులు టన్నుకు రూ. 1500 ప్రకటించారు. ప్రయివేటు ఫ్యాక్టరీలు ఆ విధంగా రూ. 1500 ఇస్తున్నప్పుడు, ప్రభుత్వం ఎందుకు ప్రకటించలేకపోతున్నది? నష్టాల ఊబిలో కూరుకునిపోయిన చెరుకు రైతుల్ని ఆదుకోకుండా ప్రభుత్వం ఏం చేస్తోంది? అంతేకాకుండా, ఈ ప్రయివేటు ఫ్యాక్టరీ వాళ్లు ఎరువులు, సీడ్ కొనుగోలు చేసుకునే నిమిత్తం ఎకరానికి రూ. 6200 ఫ్రీగా ఇస్తున్నారు. అదే విధంగా ఎకరానికి దుక్కికి రూ. 3000 వడ్డీ లేకుండా ఇస్తున్నారు. ఈ విధంగా ప్రయివేట్ ఫ్యాక్టరీల యాజమాన్యాల చెరుకు రైతుల్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చి, ప్రోత్సహకాలు ఇస్తుండగా, ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేకపోతున్నది? ఒక వైపు రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించకుండా, మరో వైపు ఫ్యాక్టరీల విస్తరణ పేరుతో కోట్లాది రూ.లను వెచ్చిస్తోంది. ఉదాహరణకు చోడవరం ఫ్యాక్టరీ expansion కొరకు రూ. 30 కోట్లు, తాండవ ఫ్యాక్టరీ expansion కొరకు 40 కోట్ల రూ.లు ప్రభుత్వం ఖర్చు పెడుతోంది. కాని పేద రైతుల్ని ఆదుకోవడానికి మాత్రం ప్రభుత్వం ముందుకు రాలేకపోతున్నది. కాబట్టి చెరుకు రైతుల్ని ఆదుకొనేందుకు గాను, ప్రయివేటు ఫ్యాక్టరీలు ప్రకటించిన విధంగా టన్నుకు రూ. 1500 గిట్టుబాటు ధర ప్రకటించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ప్రభుత్వపరంగా తీసుకోవలసిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కొప్పుల ఈశ్వర్ (మేడారం): అధ్యక్షా, గత ఆరు రోజులుగా ఇందిరా క్రాంతి పథకం కింద పనిచేస్తున్న ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. డ్వాక్రా గ్రూపులకు చెందిన లక్షలాది మంది మహిళలు నిర్వహించే కార్యక్రమాలను పర్యవేక్షించే ఐ.కె.పి. సిబ్బంది యొక్క సమస్యల్ని పరిష్కరించాలంటూ వాళ్లు సమ్మె చేయడం జరుగుతోంది. గతంలో జూన్ మాసంలో వారు పది రోజుల పాటు సమ్మె చేసినపుడు, ముఖ్యమంత్రిగారు స్వయంగా వారికి సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తానని సానుకూలంగా స్పందించి, హామీ ఇచ్చారు. వారు ఈ రోజు రెండే రెండు కోర్కెలను కోరుతున్నారు. వాళ్లకు హెచ్.ఆర్. పాలసీ అమలు చేయాలని, వాళ్లకు సంబంధించి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఆ సంస్థకు సరైన గుర్తింపు ఇవ్వాలని, ఆ మేరకు జి.ఓ. విడుదల చేయవలసిందిగా కోరుతున్నారు. కాబట్టి వారి సమస్యల పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించి జి.ఓ. జారీ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన విషయాన్ని నోటు చేసుకోవడం జరిగింది. తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడా): అధ్యక్షా, ఇటీవల రాష్ట్రంలో వచ్చిన నిషా తుఫాను వల్ల నల్గొండ, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ప్రధానంగా చేతికి వచ్చిన వరి పంటకు తీవ్ర నష్టం సంభవించింది. పొలాలు కోశారు. కొన్ని చోట్ల కోసిన తర్వాత కళ్లాల్లో ధాన్య రాశులు కూడా పోశారు.

ఉ. 11 . 20

ఈ ధాన్యం మొత్తం కూడా మొలకలు వచ్చి, కలర్‌మారిన పరిస్థితిని మేము కూడా స్వయంగా వెళ్లి చూచాము. ధాన్యాన్ని ఎవరూ కూడా ట్రేడర్స్ వచ్చి ఖరీదుచేసే పరిస్థితి కనిపించడంలేదు . అందువలన ఈ ధాన్యాన్ని ఎఫ్‌సి ఐ, సివిల్ సప్లయిస్ గానీ మార్క్‌ఫెడ్ లేక ప్రభుత్వపరంగా కొనుగోలు చేసినపుడు మాత్రమే రైతాంగానికి కొంత ఉపశమనం ఉంటుంది . ఒక్కొక్క ఎకరానికి రు . 12 వేల నుండి రు . 15 వేల వరకు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చి, నోటిదాకా వచ్చిన తరుణంలో రైతు పెద్దఎత్తున నష్టపోయే పరిస్థితి ఉంది కాబట్టి గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు సభలో లేరు . ప్రభుత్వం దీనిని ఒక ప్రధానమైన బాధ్యతగా తీసుకుని ఈ రైతులకు నష్టం జరగకుండా ఈ మొలకలు వచ్చిన రంగుమారిన ధాన్యాన్ని ఎక్కడికక్కడ సెంటర్లు ఓపెన్‌చేసి, ప్రభుత్వపరంగా కొనుగోలు చేసేవిధంగా తగుచర్యలు తీసుకోవాలని తమద్వారా కోరుతున్నాను . కోట్ల రూపాయలు రైతాంగం నష్టపోయిన పరిస్థితి ఉంది . రైతులు ఇప్పటికే చాలా ఆవేదనతో ఉన్నారు . అందువలన వెంటనే వారికి పూరట కలిగించేవిధంగా ప్రభుత్వం వెంటనే ఒక ప్రకటన చేయాల్సిన పని ఉందని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ ధర్మాన ప్రసాద రావు ః అధ్యక్షా, కౌన్సిల్ బిజినెస్ జరుగుతున్నందున వ్యవసాయ శాఖ మంత్రిగారు అక్కడ వున్నారు . జె . రంగారెడ్డిగారు చెప్పిన విషయాలు ప్రభుత్వ నోటీసులో ఉన్నాయి. తగుచర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జె . రంగారెడ్డి : అధ్యక్షా, వ్యవసాయ శాఖమంత్రిగారు వచ్చిన తరువాత స్టేట్‌మెంట్ ఇప్పించమనండి .

మిస్టర్ స్పీకర్ : రంగారెడ్డిగారూ, మీరు మెన్షన్ చేసిన విషయాలు వ్యవసాయ శాఖ మంత్రిగారికి చెబుతారు .

శ్రీ ఎం . ఏ . గఫూర్ : వ్యవసాయ శాఖ మంత్రిగారితో తరువాత స్టేట్‌మెంట్ ఇప్పించండి .

మిస్టర్ స్పీకర్ : వ్యవసాయ శాఖ మంత్రిగారు వచ్చిన తరువాత I will talk to him and I will get back.

శ్రీ పల్లా వెంకట రెడ్డి (మునుగోడు): అధ్యక్షా, నల్లగొండ జిల్లా రాష్ట్రంలో అత్యంత ఎక్కువగా ఫ్లోరైడ్ ఉన్నజిల్లా . అందులో మునుగోడు నియోజకవర్గంలో గొడకల్లు ప్రాజెక్టు క్రింద ఫ్లోరిన్ ఉందని గుర్తించి, ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది . ఇంతకు పూర్వమే 70 శాతం పనులు అయినాయి . మిగిలిన పనులకు కూడా డబ్బులు మంజూరుచేసి ఏడు నెలలు దాటింది . జిల్లా అంతా కలిపి టెండర్లు పెట్టడం వలన ఎవరూ ముందుకు రాకపోవడం వలన టెండర్లు ఆలస్యం అయింది . కొన్ని నిబందనల కారణంగా కూడా ఎవరూ టెండర్లు వేయలేదు . నిబంధనలు సడలించయినా ఆ డబ్బులు ఖర్చు చేసి ఈ నర్సన్నపల్లి గొడకల్లు ప్రాజెక్టు ఉన్న గ్రామాలకు ఈ ఫ్లోరిన్ సమస్యను నివారించడానికి చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను . అదేవిధంగా మంచినీటికి సంబంధించి ఇప్పటికి ఫస్ట్‌ఫేజుకు సంబంధించి కొన్ని గ్రామాలు, సెకండ్ థర్డ్ ఫేజులకు సంబంధించి మంచినీటికి ఇందిరమ్మ గ్రామాలలో విడుదల కాలేదు . అందువలన వెంటనే విడుదల చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను . తగుచర్యల కోసం కన్సరన్ డిపార్ట్‌మెంట్‌కు పంపడం జరుగుతుంది .

جناب سید احمد پاشاہ قادری: جناب اسپیکر صاحب! 12.10.2008 کا دن ہماری ریاست آندھرا پردیش کا خصوصا مسلمانوں کے لئے ایک گہرے صدمہ کا دن تھا، کیونکہ تاریخ کا ایک بدترین واقعہ اس دن رونما ہوا کہ بھینسہ سے دس کلومیٹر قریب واٹولی گاؤں میں ایک گھر میں چھ مسلمانوں کو زندہ جلا دیا گیا۔ انتہائی بدبختی کی بات ہے، یہ درندگی کا مظاہرہ ہندو فرقہ پرست تنظیم بجرنگ دل اور ہندو واہنی کی طرف سے کیا گیا جن کے اقدامات شہر اور اضلاع میں ،ریاست کے مسلمانوں کے تعلق سے انتہائی سنگین ہیں۔ اس واقعہ میں چھ مسلمانوں کو زندہ جلایا گیا جن میں محبوب خاں ۵۵ سالہ، صفیہ بیگم ۵۰ سالہ، رضوانہ بیگم ۲۵ سال، ثوبیہ، ایک کمسن بچی ہے دو سال کی، ارسلان خان چھ سال، نعمان خاں تین سال۔ آپ اندازہ کیجئے کہ تین تین سال کے، دو دو سال کے بچوں کو گھر کے باہر سے قفل ڈال کر زندہ جلا دیا گیا۔ پورے گاؤں میں ایسا سکتہ طاری تھا کہ کوئی گاؤں والے اس کی نشان دہی کرنے کے لئے تیار نہیں تھے۔ جب اسد الدین اویسی صاحب اور ہم نے وہاں کا دورہ کیا تو جلی ہوئی لاشوں کا انتہائی بھیانک منظر ہم نے دیکھا۔ حکومت کی طرف سے ان لوگوں کو گرفتار نہیں کیا گیا۔ صرف نو افراد کو گرفتار کر کے چھوڑ دیا گیا جبکہ خاصی تعداد میں مجرمین وہاں آزاد گھوم رہے ہیں۔ آپ بتایئے کہ اس ریاست میں مسلمانوں کے تحفظ کے لئے کیا اقدامات کئے جا رہے ہیں؟ کوئی واقعہ رونما ہوتا ہے تو وقتی طور پر سب جماعتیں، ہوم منسٹر، سب منسٹرس دورہ کرتے ہیں، ہمدردی کا اظہار کرتے ہیں، اور اس کے بعد اس واقعہ کو بھول جاتے ہیں۔ سی بی آئی انکوائری کا اعلان کیا گیا، لیکن آج تک اس کا آرڈر جاری ہوا یا نہیں، اس کی کوئی اطلاع نہیں ہے، جبکہ سی بی سی آئی ڈی کے لوگوں نے نو افراد کو گرفتار کر کے عدالتی تحویل میں دے دیا، اور اس کی تحقیقات رکی ہوئی ہیں۔ آج وہ نشانات اور ثبوت مٹائے جا رہے ہیں، لیکن حکومت کی طرف سے کسی خاطی کو گرفتار نہیں کیا جا رہا ہے۔ 10.10.2008 کو بھینسہ میں ایک مذہبی جلوس کے موقع پر مسلمانوں کی دوکانیں لوٹی گئیں، جہاں ایک منصوبہ بند طریقہ پر اشرار نے تلواروں اور لاٹھیوں کے ساتھ گھوم کر مسلمانوں کی دوکانوں کو آگ لگائی۔ مساجد کو جلایا گیا، ان کی بے حرمتی کی گئی، لیکن آج تک ان اشرار کو بھی گرفتار نہیں کیا گیا۔ چند بچے جو چودہ، پندرہ سال کے ہیں، ان کو گرفتار کر کے عدالت کی نظر کیا گیا، جبکہ اصل خاطیوں کو گرفتار نہیں کیا گیا، حالانکہ جن کی دوکانیں جلائی گئی ہیں، انہوں نے اپنی شکایات میں پولیس کو دوکان جلانے والے کا نام اور پتہ تک بتایا، لیکن یہاں پولیس کی کوئی کاروائی نہیں ہوتی، بلکہ مقامی پولیس کی طرف سے فرقہ پرستوں کی حوصلہ افزائی کی جاتی ہے۔ میں یہ کہنا چاہتا ہوں کہ حکومت کی طرف سے ایکس گریشیا کا اعلان کیا گیا، لیکن صرف مرنے والوں کو پیسے دئے گئے، دوکانات کی تباہی پر آج تک ان کو معاوضہ نہیں دیا گیا۔ وہاں سے جو رپورٹ مرتب ہو رہی ہے، مسلمانوں کی دکانوں کا اگر تخمینہ کیا جاتا ہے تو اس رپورٹ میں تعصب برتا جا رہا ہے، اگر پچاس ہزار کا نقصان ہوتا ہے، تو آر ڈی او کی طرف سے جو رپورٹ پیش کی جاتی ہے، اس میں پانچ یا دس ہزار بتایا جاتا ہے، جبکہ دیگر مذاہب کے افراد کے نقصانات پر لاکھوں روپے لکھے جاتے ہیں۔ آج تک حکومت کی طرف سے متاثرین کو معاوضہ نہیں دیا گیا، وہ امداد سے محروم ہیں۔ جو زخمی ہیں، ان کو بھی امداد نہیں دی گئی۔ آج فرقہ پرست عناصر آزادی کے ساتھ گھوم رہے ہیں۔ میرا آپ کے ذریعہ حکومت سے سوال ہے، کہ حکومت نے جس سختی سے فرقہ پرست طاقتوں کو کچلنے کا اعلان کیا تھا، اس کے سلسلہ میں کیا اقدامات کئے گئے ہیں؟ سی بی آئی انکوائری میں کیا پیش رفت ہوئی ہے؟ لیکن گرفتار شدہ لوگوں کے علاوہ بہت سے لوگوں مجرم ہیں جن کو گرفتار نہیں کیا گیا۔ ایک توازن قائم کرنے کے لئے مسلمان بچوں کو گرفتار کیا گیا، اور جھوٹے مقدمات میں ان کو ملوث کیا گیا۔ میرا آپ کے ذریعہ حکومت سے مطالبہ ہے کہ اس واقعہ میں جلد سے جلد ایک میٹنگ طلب کر کے اس واقعہ کی تفصیلات سے واقف کروائیں اور یہ بتائیں کے حکومت نے امداد کرنے کے بعد کیا اقدامات کئے ہیں۔ ایک لڑکا محبوب خاں کا جو ملٹری فورس میں ہے، بہار میں اپنے ملک کی سرحد کی حفاظت کرتا ہے، لیکن جو حفاظت کرنے والا ہے، اس کے ماں باپ غیر محفوظ رہے، جن کو زندہ جلا دیا گیا۔ کتنی شرم کی بات ہے آج ہمارے ملک میں، ہماری ریاست میں، ہمارے علاقہ میں مسلمانوں کی یہ قیمت ہے کہ ان کو زندہ جلا دیا گیا۔ محبوب خاں کے پیر کو کاٹ کر ان کو اذیتیں پہنچا کر ان کو زندہ جلا دیا گیا، یہ دردناک واقعہ، یہ درندگی کا مظاہرہ، یہ تو درندگی کی معراج ہے، حکومت کا کام ہے کہ اس قسم کے واقعات کو کنٹرول کرے۔ میں یہ کہوں گا کہ بجرنگ دل اور ہندو واہنی پر پابندی عائد کی جائے، حکومت ہند کو لیٹر لکھیں۔ چیف منسٹر صاحب نے وعدہ کیا تھا کہ ہم مرکزی حکومت کو لکھیں گے کہ ان تنظیموں پر امتناع عائد

کیا جائے، لیکن لیٹر لکھا گیا یا نہیں، آج تک اس کی کوئی اطلاع نہیں ہے۔ میں آپ سے یہی پوچھنا چاہتا ہوں کہ کیا مسلمانوں کے تحفظ کے لئے حکومت سنجیدہ ہے یا نہیں؟ مسلمانوں کو فرقہ پرست عناصر سے کیا خود مقابلہ کرنا پڑے گا، یا حکومت اس کی ذمہ داری لیتی ہے؟ پولیس کی یکطرفہ کاروائی ہوتی ہے۔ ایک طرف تو مسلمانوں کو فرقہ پرستوں سے مقابلہ کرنا پڑتا ہے تو دوسری طرف فرقہ پرست پولیس والوں سے مقابلہ کرنا پڑتا ہے، جو منٹوں میں جھوٹی کہانی بنا کر، واقعات کو توڑ مروڑ کر کہانی بنانے میں ماہر رہتی ہے۔ تو میں یہ چاہتا ہوں کہ اس کے اوپر حکومت سنجیدگی سے نوٹ لے اور جلد سے جلد اشرار کو گرفتار کرے۔ جب دو کانات کو جلایا گیا، وہاں پر تین لوگ شہید ہوئے، ان میں دو لوگ مسلمان ہیں، محمد سمیع اور شیخ قیوم، لیکن آج تک ان کے قاتلوں کا پتہ نہیں، مجرموں کے خلاف کوئی کیس رجسٹر نہیں کیا گیا ہے۔ جب اشرار کو گرفتار کیا جاتا ہے تو ان پر معمولی دفعات لگا کر گرفتار کیا جاتا ہے۔ اگر یہی واقعہ کسی مسلمان کے خلاف ہوتا تو مسلمانوں کے پورے گھروں کو تباہ کر دیا جاتا، لیکن آج مسلمانوں پر ظلم کرنے والے آزاد گھومتے ہیں، اور مسلمانوں کے ساتھ کوئی انصاف نہیں ہوتا۔ میں آج یہاں آخری مرتبہ یہ کہنا چاہتا ہوں کہ حکومت اس مسئلہ کو سنجیدگی سے لے۔ یہ تو حد ہوگئی کہ مسلمانوں کو زندہ جلا دیتے ہیں، اور مسلمانوں کے لئے کوئی کام کرنے والا، ان کے لئے کوئی آواز اٹھانے والا نہیں ہے، لیکن مجلس اتحاد المسلمین نے بروقت ان علاقوں میں پہنچ کر احتجاج کیا ،حکومت سے نمائندگی کی، ہوم منسٹر اور چیف منسٹر سے نمائندگی کی۔ ہم چاہتے ہیں کہ اس سلسلہ میں حکومت کی جانب سے کیا اقدامات کئے گئے ہیں، ان سے سب کو واقف کروائیں، اور جلد سے جلد اس کی ایک میٹنگ رکھیں، ہمارے سوالات کے جوابات دیں، وہاں کے اشرار کو فوری گرفتار کریں، اور بجرنگ دل پر فوری پابندی عائد کریں۔ شکریہ۔

ఉ.11.30

శ్రీ ధర్మాన ప్రసాదరావు: సభ్యులు ఇష్యూ గురించి వివరిస్తూ ఆవేదనను వ్యక్తపరచారు. సంబంధించిన మంత్రిత్వ శాఖకు చర్య తీసుకోవడానికిగాను పంపించడం జరుగుతుంది.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో పత్తి పంట, అదే విధంగా వేరుశనగ పంటకు సంబంధించిన రైతులు తీవ్రమైన ఆందోళనతో ఉన్నారు. దురదృష్టం ఏమంటే ఈ రోజు రైతుల బ్రతుకు ఎదురుచూపు బ్రతుకయ్యింది. ఆంధ్రప్రదేశ్‌లో వర్షాల కోసం, రుణాల కోసం, విత్తనాల కోసం, రసాయనిక ఎరువుల కోసం పోలీసు లాఠీ దెబ్బలు తింటూ, చివరకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పత్తి, వేరుశనగ ఈ రెండు పంటల విషయంలో పరిశీలించడానికి నేను రాయలసీమ, తెలంగాణా జిల్లాల్లో విస్తృతంగా పర్యటించాను. ఈ విషయం ముఖ్యమంత్రిగారికి స్వయంగా రెండు సార్లు కలిసి చెప్పాను. ఈ పంటలకు సంబంధించి విత్తనాల లోపం కారణంగా ఏ రకమైన దిగుబడి రావడం లేదు. ఈ పత్తికి సంబంధించి 6 అడుగులు పెరిగే పత్తి మొక్క కేవలం 3 అడుగులు కూడా పెరగలేదు. గత సంవత్సరం ఒక చెట్టుకు 150 పత్తి కాయలు దిగుబడి వస్తే, ఈసారి 15 నుండి 20 కాయల వరకూ ఒక చెట్టుకు వస్తోంది. గత సంవత్సరం ఎకరానికి 10 నుండి 15 క్వింటాళ్ల పత్తి వస్తే ఈ సంవత్సరం 3 నుండి 4 క్వింటాళ్ల పత్తి వచ్చింది. గత సంవత్సరం పత్తిసాగు చాలా బాగా పెరిగింది, గిట్టుబాటు ధర రావడంతో ఈ సంవత్సరం చాలా మంది రైతులు వరి మానివేసి 33 లక్షల ఎకరాలలో పత్తి సాగు చేశామన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం మైకో కంపెనీకి సంబంధించిన 'నీరజ' డబుల్ బి.టి.కి సంబంధించిన బ్రాండ్‌ని వాడారు. ఆ పత్తి చేను వేసుకున్నవారు పూర్తిగా నష్టపోయారు. ఒక రైతు మైకో కంపెనీ 'నీరజ' బ్రాండ్‌ని వాడిన అతను పూర్తిగా నష్టపోయారు. మరొక కంపెనీది వాడిన వారికి పత్తి దిగుబడి బాగా వచ్చింది. మైకో కంపెనీది వాడిన వారు పూర్తిగా నష్టపోయారు.

రాయలసీమలోని నాలుగు జిల్లాలు చూసినట్లయితే ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖామాత్యుల జిల్లాలలతోసహా వేరుశనగకి సంబంధించి మోకాళ్ల లోతు పంట పెరిగినా సదరు గింజలు రాలేదు. రాయలసీమలో వేరుశనగ, శెనగ పంటల చెట్లు పూర్తిగా వచ్చాయి కానీ దిగుబడి బాగా రాలేదు. ఈ రకంగా పత్తి ఎండిపోయింది. పత్తికి సంబంధించిన వేర్లు ఈ మైకో కంపెనీ విత్తనాలు వాడడం వాడడంవల్ల అన్ని చెట్లు ఈ విధంగా తయారయ్యాయి. వేరుశనగ కూడా చెట్టు పీకితే వేరుశనగ ఉండే దగ్గర ఏమీ లేదు. ఇది పంపిస్తున్నాను. దయచేసి ఈ విషయంలో ముఖ్యమంత్రిగారితో ఒక సమావేశం ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరించేలా చేయమంటున్నాను. రైతుల ఆత్మహత్యలు పెరిగాయి. ఇవి రెండూ ప్రధానమయిన పంటలు. ఆంధ్రప్రదేశ్‌లో ఆత్మహత్యలు చేసుకున్న రైతులు వేరుశనగ, పత్తి పంట రైతులు. ఈ సంవత్సరం ఇలాగే ఉంటే మళ్లీ ఆత్మహత్యలు పెరుగుతాయి. ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని నష్టపరిహారం చెల్లించవలసిందిగానూ, విత్తనాలు సరఫరా చేసే సంస్థల మెడలు వంచి అయినా రైతులకు న్యాయం చేకూర్చవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ దీనిని తమకు పంపిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః పంపించే అవసరం లేదు. మీరు చెప్పింది సరిపోతుంది.

( పంపించడం జరిగింది )

శ్రీ ఎం. హనుమంతరావుః వ్యవసాయ శాఖామాత్యుల దృష్టికి తీసుకువెళతాను.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి(మెదక్)ః అనేక రైతు సంక్షేమ పథకాలు చేస్తున్న ఈ ప్రభుత్వం మరొక అడుగు ముందుకు వేయాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో మెదక్ జిల్లాలో అనేక ప్రాంతాలలో వేలాది ఎకరాల వరి పంటకు అగ్గి తెగులు, దోమకాటు మొదలైనవాటి వల్ల సదరు పంటకు తీవ్రమైన నష్టం వాటిల్లింది. ముఖ్యంగా ఒక ఎకరానికి 25 క్వింటాళ్లు వచ్చే వరి పంట ఈ సంవత్సరం పూర్తిగా దెబ్బతింది. కేవలం 5 నుండి 6 క్వింటాళ్ల వరకు దిగుబడి రావడం, ముఖ్యంగా నా నియోజక వర్గంలో, అంటే మెదక్‌లో పాపన్నపేట తదితర మండలాల్లో చాలా ప్రాంతాలలో కేవలం గడ్డి మాత్రమే రైతు చేతికి వచ్చిన విషయం తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. సభలో రెవెన్యూ మంత్రిగారు కూడా ఉన్నారు. వారి దృష్టికి గతంలో తీసుకువెళ్లానని గుర్తు చేస్తున్నాను. ముఖ్యంగా చాలా మంది రైతులకు వరి పంట దిగుబడి చాలా తగ్గింది. చాలా ప్రాంతాలలో పూర్తిగా గడ్డి మాత్రమే చేతికి వచ్చింది. ముఖ్యంగా పత్తి పంటకు సంబంధించి ఎకరానికి కనీసం రు.15,000 నుండి రు.20,000 వరకూ నష్టపరిహారం ప్రభుత్వం ద్వారా ఆ రైతులందరికి చెల్లించాలి. ముఖ్యంగా సమగ్రమైన రిపోర్ట్‌ను వ్యవసాయ శాఖ ద్వారా తయారు చేయించి సదరు నివేదికను తెప్పించుకుని ఆ రైతులందరికి నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందనే ఆశాభావాన్ని తమ ద్వారా వ్యక్తపరుస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

డా. సిహెచ్. వంశీకృష్ణ(అచ్చంపేట)ః మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో కొన్ని మండలాల్లో వ ర్షపాతం బాగా తక్కువగా నమోదు అయింది. అటువంటి మండలాల్లో పంట నష్టం బాగా జరిగింది. సదరు మండలాలను గుర్తించి కరువు మండలాలుగా వాటిని ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. తగు చర్యలు గైకొంటాము.

శ్రీ పి. రాజన్నదొర(సాలూరు): ఈ ప్రభుత్వం వివిధ డిపార్ట్‌మెంట్‌లలో ఉద్యోగ నియామకాలకు సంబంధించి 39 సంవత్సరాల వరకూ వయా పరిమితిని పెంచడం జరిగింది. దీని వల్ల చాలా మంది నిరుద్యోగ యువత సంతోషంగా ఉన్నారు. చాలా హర్షదాయకమైన విషయం. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కాన్స్‌టేబుల్, ఎస్.ఐ., పోస్టులకు వయో పరిమితి పెంచలేదు. కాబట్టి గ్రామీణ యువత ఇబ్బంది పడుతోంది. అయితే సాలూరు నియోజకవర్గం నుండి 30 మంది ఎంపిక అయినా ఇంకా చాలా మంది వయో పరిమితి విషయంలో చాలా బాధ పడుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి, మంత్రిగారికి తెలిపేదేమంటే ఏ మాత్రం అవకాశం ఉన్నా మిగతా డిపార్ట్‌మెంట్స్‌కి ఏ విధంగా ఉద్యోగ విషయాల్లో వయో పరిమితి పెంచారో అదే విధంగా, పోలీస్ డిపాంర్ట్‌మెంట్‌లో కాన్స్‌టేబుల్స్‌కి, ఎస్.ఐ.,కి 30 సంవత్సరాల వరకూ వయో పరిమితి పెంచాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. హనుమంతరావు: సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రిగారి ద్వారా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఉ.11.40

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ పి. దొరబాబు(పిఠాపురం): అధ్యక్షా, మన ప్రధాని మన్‌మోహన్ సింగ్‌గారు, యు.పి.ఏ., ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధిగారు, గౌరవ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ప్రవేశపెట్టిన పథకాలకు సంబంధించి నేను చెప్పదలచాను. ముఖ్యంగా ఉచిత విద్య, రుణాల మాఫీ, జలయజ్ఞం ద్వారా మా ప్రాంత రైతులందరికి లబ్ధిచేకూరింది. పోలవరం, పుష్కర, ఏలేరు ఆధునికీకరణ, మహిళా సోదరీమణులందరికి పావలా వడ్డీకే రుణాలు మొదలైన పథకాలు ఉన్నాయి. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా సామాన్యుడు కూడా కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి ట్రీట్‌మెంట్ తీసుకొంటున్నారు. అలాగే ఎప్పుడో పక్కన పెట్టి ఉన్న కిలో రెండు రూపాయలకే బియ్యం పథకం మళ్లీ ఈ ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టడం, ఇందిరమ్మ గ్రామాల ద్వారా ఇళ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణం కొరకు లోన్స్ ఇవ్వడం, ముసలి వారు, పెద్ద వారు ఉన్నారో వారందరికి పెన్షన్స్ ఇచ్చే కార్యక్రమం, వికలాంగులకు పెన్షన్స్ ఇచ్చే కార్యక్రమం, వితంతువులకు పెన్షన్స్ ఇచ్చే కార్యక్రమం దగ్గర నుండి ఎస్.సి., ఎస్.టి స్కాలర్‌షిప్స్, కాపులకు ఫీజుల రద్దు మొదలగు పథకాలన్నింటికి ఆకర్షితుడనై, నా నియోజకవర్గ ప్రజలందరి అభీష్టం మేరకు నేను ఈ రోజు వేరే పార్టీలో చేరుతున్నాను. అయితే, నేను గెలిచి నైతికంగా బాధ్యత వహిస్తూ ఉన్న పార్టీ వేరే పార్టీ కాబట్టి ఈ రోజు శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను. నా రాజీనామా పత్రాన్ని స్పీకర్‌గారికి ఇస్తున్నాను.

**( సభ్యులు శ్రీ పి. దొరబాబు స్వయంగా స్పీకర్‌గారికి రాజీనామాను సమర్పించారు )**

శ్రీ జి.కిషన్ రెడ్డి: జీరో అవర్‌లో సమాధానాలు రావడం లేదు.

MR.SPEAKER: Now, we will be taking short discussions. జీరో అవర్‌లో సమాధానం అడుగుతున్నారు. జీరో అవర్‌లో రిప్లయి రాలేదన్నారు. Already the cabinet has decided earlier

also and I will verify and take it up. రిప్లయి రావడం లేదన్నారు. I reiterated again. మీరు ఏ ఇష్యూ టేకప్ చేశారో ఆ ఇష్యూ వ్యవసాయ శాఖామంత్రితో మాట్లాడి we will take it up. Now, leave it.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు మనం వచ్చి నాలుగున్నర సంవత్సరాలయింది. ఇది 12వ శాసనసభలో, 15వ సెషన్‌లో ఉన్నాము. ఎన్నిసార్లు చెప్పినా మంత్రులు తమరి మాట ఖాతరు చేయడం లేదు. ఎందుకు మేము జీరో అవర్‌లో మాట్లాడాలి? జవాబు పంపించకపోతే అధ్యక్షులుగా ఆ మంత్రి మీద ఏమి చర్య తీసుకున్నారు? ఈ మంత్రులు ఏమి చేస్తున్నారు? వారి బాధ్యత నిర్వర్తిస్తున్నారా? శాసనసభలో ప్రజలకు సంబంధించిన ప్రధానమైన ఇష్యూ శాసనసభ్యులు లేవనెత్తుతారు. అలాంటప్పుడు సదరు మంత్రులపై సరైన బాధ్యత నిర్వర్తించే విధంగా ఎందుకు చర్య తీసుకోవడం లేదు.

MR.SPEAKER: Kishan Reddy garu as far as Zero hour is concerned it is primarily bring to the notice of the House. We have gone one step forward ఎవరైతే సభ్యులు జీరో అవర్‌లో ఏదైనా సమస్య గురించి మెన్షన్ చేస్తారో ఆ అంశాన్ని శాసనసభ స్టాఫ్ సంబంధిత మంత్రిగారికి పంపించడం జరుగుతుంది. అక్‌నాలెడ్జ్‌మెంట్ ఉంటుంది. ఎవరు మెన్షన్ చేసిన అంశం మీద యాక్షన్ తీసుకున్నారు, తేసుకోలేదు మొదలైన అంశాలు వస్తాయి. But, fundamentally the government will acknowledge. కిషన్‌రెడ్డిగారు లేవనెత్తిన అంశం పరిశీలనలో ఉంది. It has been directed earlier. It will be done again. From our Legislative staff also we are forwarding to the Government. Now, short discussion on Babli project. Who is initiating from your side. Srihari garu before you begin your discussion షార్ట్ డిస్‌కషన్ కాబట్టి టైమ్ లిమిట్ పెడదాము. So it is quarter to twelve, if I allot two hours. Then, we can close it today in two hours. What I meant is అన్ని రాజకీయ పార్టీలు రెండు గంటల్లో పూర్తి చేస్తే, the Minister can reply. Keeping that in view, kindly confine observations and discussions within the time limit. What is the time limit I will decide and get it back. టైమ్ లిమిట్ ఎంత అనేది .... ఈ రోజు డిస్‌కషన్ పూర్తి చేసి ప్రభుత్వం నుండి రిప్లై రావాలంటే ప్రతీ పార్టీకి టైమ్ లిమిట్ ఉండాలి.

శ్రీ కడియం శ్రీహరి: ముందుగా తమ ద్వారా ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేయదలచాను. అంతర్జాతీయ నదీ జలాల వినియోగానికి సంబంధించిన విషయం. ఆంధ్రప్రదేశ్ యొక్క నీటి హక్కులను కాపాడుకోవలసిన సమస్య. తెలంగాణా ప్రాంత ప్రజల రైతాంగానికి జీవన్మరణ సమస్య. ముఖ్యమంత్రిగారు సభలో ఉంటే బాగుంటుందని మా విజ్ఞప్తి.

MR.SPEAKER: There is no dispute on that. You have conveyed it. The Minister is here.

శ్రీ కడియం శ్రీహరి: దానికి కారణం ఏమంటే, అఖిల పక్షం ముఖ్యమంత్రిగారిని కలిసినప్పుడు మేము గోదావరి నది మీద నిర్మాణం అవుతున్న ఈ ప్రాజెక్ట్ గురించి వారికి చెప్పినప్పుడు వారు కూడా ఆందోళన తెలిపారు. తప్పకుండా రాష్ట్రానికి సంబంధించినంతవరకూ మన హక్కులను కాపాడుకుంటాము. మనందరం కలిసి పోరాడి చేద్దామన్నారు. ఆ ఉద్దేశ్యంతో వారు సభలో ఉంటే బాగుంటుందని మరొకసారి తమ ద్వారా తెలియచేస్తున్నాను. ఇది మేజర్ ఇష్యూ కాబట్టి చెబుతున్నాను.

MR.SPEAKER: Srihari garu, please continue. ముఖ్యమంత్రిగారు కూడా వస్తారు.

శ్రీ కడియం శ్రీహరిః మంత్రిగారి మీద కూడా మాకు అపారమైన విశ్వాసం ఉంది. సమాధానం చెప్పలేరని కాదు. సమస్య పరిష్కారం కావాలి. ప్రధానంగా ఆయన నియోజకవర్గం పాలకొండలో లక్ష్మీకెనాల్ నుండి నీరు కావాలన్నారు.

మిస్టర్ స్పీకర్ః గౌరవసభ్యులు ప్రారంభం చేస్తే ప్రభుత్వం నుండి రిప్లై వస్తుంది. During the course of reply there will be interventions. Whatever you speak ఎక్కడ ఉన్నా రికార్డ్ ఉంటుంది. Record is there. Definitely, the Government will go through it, while replying they will respond to it. Please, continue.

శ్రీ కడియం శ్రీహరిః తమ ద్వారా చీఫ్‌విప్‌గారికి ఒక విజ్ఞప్తి. ఒకవేళ ముఖ్యమంత్రిగారు ఉంటే రమ్మనమనండి.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డిః కౌన్సిల్ జరుగుతోంది. తరువాత చెన్నారెడ్డిగారికి సంబంధించిన ప్రోగ్రామ్ ఉంది. ముఖ్యమంత్రిగారు అక్కడ నుండి వస్తారు. ముఖ్యమంత్రిగారు ఉంటే బాగుంటుందని అంటే, అటు వారి నాయకులు కూడా ఉంటే బాగుంటుంది.అది చూసుకుని అడిగితే బాగుంటుంది.

శ్రీ కడియం శ్రీహరిః బాధ్యత ఎవరికి ఉందనేది చూసి మాట్లాడితే మంచిది. మొన్న వారి దగ్గరకు వెళ్లి మాట్లాడాము కాబట్టి వారు ఉంటే బాగుంటుందనితప్ప రాజకీయం చేయదలచుకోలేదు. అందుకే నేను విజ్ఞప్తి చేసాను.

MR.SPEAKER: Srihari garu you can take about half an hour. The debate will go about two and half hours and you complete in half an hour.

## లఘుచర్చ
## బాబ్లీ ప్రాజెక్టు గురించి

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, గోదావరి నది ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించినంతవరకూ దక్షిణ భారతదేశానికి సంబంధించినంతవరకూ ప్రజలందరూ ఒక పవిత్రమయిన నదిగా భావిస్తారు, పూజిస్తారు. గోదావరి నది షుమారు 1,465 కి.మీ. ప్రవహిస్తే, అందులో దాదాపు 765 కి.మీ. ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రవహిస్తోంది.

**ఉ.11.50**

గోదావరి నదీ జలాల పంపిణీ, వినియోగానికి సంబంధించి బచావత్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయబడింది. ఈ బచావత్ ట్రిబ్యునల్ అప్పటివరకు వివిధ రాష్ట్రాలలోని గోదావరి నదీ పరీవాహక ప్రాంతాల మధ్య వున్న ఒప్పందాల్ని క్రోడీకరించి గోదావరి వాటర్‌డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్ ద్వారా ఒక అవార్డు ఇవ్వడం

జరిగింది. ఆ అవార్డు 1980వ సంవత్సరం జూలైనుంచి అమలులోకి రావడం జరిగింది. ఆ అవార్డు ప్రకారం గోదావరి నదిలోని నికర జలాలను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి 1480 టిఎంసిలుగా వారు కేటాయించడం జరిగింది. అయితే 1980లో బచావత్ అవార్డు అమలులోకి రాకముందు 6వ తేది, అక్టోబర్,1975న హైదరాబాదులో అప్పటి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జలగం వెంగళ రావు గారు మరియు మహారాష్ట్ర ముఖ్యమంత్రి చవాన్ గారి మధ్య గోదావరి నదీ జలాల పంపిణీకి సంబంధించి ఒక సమావేశం జరిగింది. ఆ సమావేశంలో గోదావరి నదిలో లభించే నీటిని వినియోగించుకునే అతి కీలకమైన ఒక నిర్ణయం ఇరువురు ముఖ్యమంత్రుల సమావేశంలో తీసుకోవడం జరిగింది. వాటికి సంబంధించి రెండు పేరాగ్రాఫ్‌లు మాత్రం నేను ఇప్పుడు చదివి వినిపిస్తాను. అందులో మొదటిది......

Maharashtra can use for their beneficial use all waters up to Python Dam on the Godavari and up to Siddeshwara Dam site on Poorna.

ఇక రెండవది......... From the waters in the areas of Godavari basin below Python Dam, on the Godava ri and below Siddeshwara Dam site on Poorna and below Nizam Sagar Dam site on Manjira basin and up to Pochampad Dam on Godavari, Maharashtra can utilize the water not exceeding 60 TMC for new project including any additional use over and above the present sanctioned or cleared utilization as the case may be. ఇది ఒక ఇంపార్టెంట్ పాయింట్. అంటే జైక్వాడి ప్రాజెక్టు అనేది ఔరంగాబాద్ దగ్గర వుంది. దాన్నే మనం పైథాన్ డ్యాం అంటాము. గోదావరి నదిలో లభ్యమయ్యే నీటిని వినియోగించుకునే విధంగా జైక్వాడి మరియు పోచంపాడు మధ్యన..... పోచంపాడు ప్రాజెక్టు అంటే ఇప్పుడు మనం పిలుస్తున్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు మధ్యన 422 కిలోమీటర్ల పొడవున ప్రవహించే గోదావరి నదిలో పైథాన్ డ్యాంకు దిగువన, సిద్ధేశ్వరం డ్యాంకు దిగువన, ఎస్ ఆర్ఎస్‌పికి ఎగువన నదీ పరీవాహక ప్రాంతంలో 60 టిఎంసిలు మహారాష్ట్ర వాళ్లు వాడుకునే విధంగా ఇరువురు ముఖ్యమంత్రుల మధ్య ఒక అంగీకారం కుదిరింది. దాని మేరకు మహారాష్ట్ర ప్రభుత్వం ఐదు ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టింది. అందులో ఒకటి మాజల్‌గావ్ - 12.4 టిఎంసిలు.,దూద్‌నా- 14 టిఎంసిలు., మంజీరా- 11.2 టిఎంసిలు., తెర్నా- 11టిఎంసిలు., విష్ణుపురి- 11.4 టిఎంసిలు చొప్పున 60 టిఎంసిల నీటిని వినియోగించుకునే విధంగా ఇరువురు ముఖ్యమంత్రుల మధ్య కుదరిరిన ఒప్పందం మేరకు మహారాష్ట్ర ఈ ఐదు ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం జరిగింది అదే బచావత్ అవార్డులో ఇంకొక సెకండ్‌క్లాజ్‌లో........

Andhra Pradesh can go ahead with building its Pochampad Project with FRL 1091 under 1093 MWC and is free to utilize all the balance water. ఇక్కడ ఈ వర్డింగ్ వెరీ ఇంపార్టెంట్. "our state is free to utilize all the balance water up to Pochampad Dam site, in any manner it chooses for its beneficial use. Maharashtra will take necessary action to acquire any land or structures that may be sub-merged under Pochampad project and Andhra Pradesh agrees to bear the costs of acquisition, the costs of rehabilitation of the displaced families and the costs of the constructions of some bridges and roads that may become necessary." చివరిగా "Maharashtra also agrees to the sub-mergence of rivers and stream, beds.

దయచేసి మంత్రి గార్ని ఈ పాయింట్ అండర్‌లైన్ చేసుకోవాలని కోరుతున్నాను. చాలా క్లియర్‌గా మహారాష్ట్ర కూడా ఒప్పుకుంది. ఈ అగ్రిమెంటు ప్రకారం మనం పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం

చేసుకున్నాము. పోచంపాడు ప్రాజెక్టును ఆ రోజు 112 టిఎంసి నీటి నిల్వ సామర్థ్యంతో 1963లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు శంఖుస్థాపన చేశారు. దానికి సంబంధించి స్టేజ్ వన్ పనులు ఇంకా జరుగుతున్నాయి. స్టేజ్ టు పనులు ఇంకా జరుగుతున్నాయి. ఇంకా ఎస్ఆర్ఎస్పి వరద కాలువ పనులు కూడా జరుగుతున్నాయి. ఈపనులన్నీ ఇంకా నత్తనడకన జరుగుతూనే వున్నాయి. ఎస్ఆర్ఎస్పి ఇంతవరకు పూర్తి కాలేదు. ఇంకా అసంపూర్తిగానే వున్నది. స్టేజ్ వన్ ఎస్ఆర్ఎస్పికి కూడా టేలెండ్ భూములకు మనం ఇంతవరకు నీటిని అందించలేని పరిస్థితిని గమనిస్తున్నాము. ఈ పరిస్థితుల్లో వాస్తవంగా ఎస్ఆర్ఎస్పి స్టేజ్ వన్ కొరకు ఎవాపొరేషన్, ఎన్‌టిపిసి మిగతా అన్నీ కలిపి తొమ్మిది లక్షల అరవై ఎనిమిది వేల ఎకరాలకు 145 టిఎంసిలు అవసరమన్న అంచనా వేయడం జరిగింది. ఈ రోజున్న పరిస్థితి మీకు తెలియనిది కాదు. 112 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యంతో తయారు చేసిన ఎస్ఆర్ఎస్పి ఈనాడు ఇసుకమేటలు మరియు ఇతర అనేక కారణాల వలన నీటి పారుదల రంగ నిపుణులు చెబుతున్న వివరాల మేరకు ప్రస్తుతం 87 టిఎంసి నీటి నిల్వ సామర్థ్యానికే కుదించుకుపోయింది. ఈ విధంగా ఎస్ఆర్ఎస్పి నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా 25 టిఎంసిలు తగ్గిపోయిన ఈ పరిస్థితుల్లో మహారాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్ ఇరువురు రాష్ట్ర ముఖ్య మంత్రుల మధ్య ఆరవ తేది అక్టోబర్,1975న హైదరాబాదులో కుదిరిన ఒప్పందం తరువాత బచావత్ గారు మహారాష్ట్ర-మధ్యప్రదేశ్, మహారాష్ట్ర-ఆంధ్రప్రదేశ్, ఆంధ్రప్రదేశ్-కర్నాటక, ఆంధ్రప్రదేశ్-అప్పుడున్న ఒరిస్సా...... ఈ రాష్ట్రాల మధ్య కుదిరిన మొత్తం పది అగ్రిమెంట్లను క్రోడీకరించి ఆ అవార్డు తయారు చేశారు. క్రిష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్ చాలా స్పష్టంగా ఏ రాష్ట్రానికి ఎంత అని ఎన్‌బ్లాక్ అలాట్‌మెంట్ ఎలొకేషన్ ప్రాజెక్టువైజ్‌గా ఇచ్చారు. కాని గోదావరి వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్‌కు సంబంధించి అలాంటి అలొకేషన్స్ లేవు. అప్పటి వరకు రాష్ట్రంలో ముఖ్యమంత్రుల మధ్య కుదిరిన ఒప్పందాల మేరకు మాత్రమే అమలులోకి తీసుకొచ్చి అవార్డు ఇవ్వడం జరిగిందని నేను మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. అయితే ఈ పరిస్థితుల్లో మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాల్ని పట్టించుకోకుండా కేంద్ర జల సంఘం ఆదేశాలు లేకుండా, ఇతర రాష్ట్రాలలోని నదీ పరీవాహక ప్రాంతాలకు వారి యొక్క ప్రాజెక్టు నిర్మాణాల సమాచారం ఇవ్వకుండా గోదావరి నదిపై అక్రమ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది. ముందుగా వారు శ్రీరాంసాగర్ జలాశయంలో బాబ్లీపాజెక్టు నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ ప్రాజెక్టుకు ఆగస్టు 9వ తేదీన, 2004లో భూమి పూజ చేశారు. జనవరి ఒకటవ తేదీ, 2005నుండి పనులు ప్రారంభించారు. నిజామాబాదు జిల్లా తెలుగుదేశం పార్టీ వాళ్లు ఆ విషయాన్ని తెలుసుకొని మే ఐదవ తేది,2005న ఆ ప్రాజెక్టు సైట్ దగ్గరకెళ్లి చూసి, ఆందోళన వెలిబుచ్చడం జరిగింది. ఆ తరువాత మా వరంగల్ జిల్లా తెలుగుదేశం పార్టీ వాళ్లందరం మేనెల ఏడవ తేదీన బాబ్లీపాజెక్టును సందర్శించడం జరిగింది. ఆ తరువాత మే 11వ తేది, 2005న హైదరాబాదు నుండి తెలుగుదేశానికి చెందిన ఒక డెలిగేషన్ బాబ్లీ ప్రాజెక్టును సందర్శించడం జరిగింది. ఆ మరుసటి రోజునే, అనగా మే 12వ తేది, 2005న మేము ముఖ్యమంత్రి గారిని వారి ఛేంబర్స్‌లోకలిసి శ్రీరాంసాగర్ జలాశయంలో మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం చేస్తున్న బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే అడ్డుకోవాలని కోరుతూ వారి దృష్టికి తీసుకురావడం జరిగింది.
మ.12.00

కానీ దురదృష్టం ఏమంటే, అప్పుడు బాబ్లీ ప్రాజెక్టు గురించి మన రాష్ట్ర ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రిగారు గానీ, భారీ నీటిపారుదల శాఖామాత్యులు గానీ, అదే విధంగా కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రి జీవన్‌రెడ్డిగారు గానీ, విప్ శ్రీధర్‌బాబుగారు గానీ ఏమన్నారంటే – ఇది మామూలుగా మహారాష్ట్ర ప్రభుత్వం చిన్నగా చెక్‌డ్యాము నిర్మాణం చేస్తున్నారు, ఆ చెక్‌డ్యాము మీద తెలుగుదేశం పార్టీ వాళ్లు ఆందోళన చేస్తున్నారు, దీన్ని కావాలని రాజకీయం చేస్తున్నారని చెప్పి వీళ్లు ఆనాడు మాట్లాడడం జరిగింది.

ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్టేటుమెంటు, పొన్నాల లక్ష్మయ్యగారు ఇచ్చిన స్టేటుమెంటు, జీవన్‌రెడ్డిగారు ఇచ్చిన స్టేటుమెంటు, అలాగే శ్రీధర్‌బాబుగారు ఇచ్చిన స్టేటుమెంటు, ఏఏ తేదీలలో వీళ్లు ఏమేమి మాట్లాడారో ఆ స్టేటుమెంట్లు నాదగ్గర వున్నాయి సార్. వాటిని మీదృష్టికి తీసుకరావడానికి నేను సిద్ధంగా వున్నాను. బాబ్లీ ప్రాజెక్టు విషయంపై మేము ముఖ్యమంత్రిగారిని కలిసిన తర్వాత 19.5.2005 నాడు మన రాష్ట్రానికి సంబంధించిన ఇంజినీర్ల టీమును బాబ్లీకి పంపడం జరిగింది.

శ్రీ టి. జీవన్ రెడ్డి : మేము ఇచ్చిన స్టేటుమెంటు ఏమిటో చెప్పమనండి సార్.

శ్రీ కడియం శ్రీహరి : మహారాష్ట్ర నిర్మిస్తున్న బాబ్లీ ప్రాజెక్టు చాలా చిన్న ప్రాజెక్టు, అది చెక్‌డ్యాము లాంటిది, దాని వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నష్టం జరగదు, ప్రమాదమేమీ లేదు. దాన్ని మంచినీటి కోసం వాళ్లు నిర్మాణం చేసుకుంటున్నారు, కావాలని తెలుగుదేశం పార్టీ వాళ్లు దీన్ని రాజకీయం చేస్తున్నారని చెప్పి జీవన్‌రెడ్డిగారు కరీంనగర్ నుంచి మాట్లాడారు. ఆ స్టేటుమెంటు నాదగ్గర వుంది.

శ్రీ టి. జీవన్ రెడ్డి : Definitely తెలుగుదేశం పార్టీవాళ్లు రాజకీయం చేస్తున్నారు. దాంట్లో ఎటువంటి అనుమానం లేదు. బాబ్లీ ప్రాజెక్టు ఏదైతే వుందో అది ఈనాడు సుప్రీంకోర్టు తీర్పు కొరకు వేసి చూస్తున్నది. The Supreme Court has given an Interim Order. ఏ పరిస్థితుల్లో కూడా మహారాష్ట్ర ప్రభుత్వం శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన గోదావరి ఇన్‌ఫ్లోను నిలపడానికి అవకాశం లేకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది సుప్రీంకోర్టు . కన్‌స్ట్రక్షన్‌కు సంబంధించి కూడా వాళ్లు ఒకవేళ ఏదైనా నిర్మాణం చేపడితే, సదరు నిర్మాణం సుప్రీంకోర్టు అంతిమ తీర్పుకు లోబడి ఉంటుంది చెప్పడం జరిగింది. సుప్రీంకోర్టు తుది తీర్పు వరకు గేట్లను ఏర్పాటు చేయకుండా కూడా .........

శ్రీ కడియం శ్రీహరి : సార్, జీవన్‌రెడ్డిగారు రిప్లై ఏమైనా ఇస్తున్నారా? ఏమిటి సార్ ఇదీ?

శ్రీ టి. జీవన్ రెడ్డి : This is what I said to the Press. గేట్లను పెట్టకూడదని కూడా క్లియర్‌గా వుంది. సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ మరియు మహారాష్ట్ర ప్రభుత్వాల మధ్య నడుస్తున్న వివాదంలో తెలుగుదేశం పార్టీ మరియు తెలంగాణా రాష్ట్ర సమితి వాళ్లు స్వయంగా implead అయి వారి వాదనలను వినిపించారు. తెలుగుదేశం పార్టీ న్యాయవాది సుప్రీంకోర్టులో వాదనలను వినిపించిన తర్వాత, తదుపరి సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుకు whether we are bound by it or not? Whether Maharashtra Government or Andhra Pradesh Government, whoever may be, we are bound by it. What I said to the Press was also..... ఏ పరిస్థితుల్లోనూ బాబ్లీ నిర్మాణంతో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతాంగానికి సంబంధించి ఒక్క సెంటుకు కూడా నష్టం జరగకుండా చూస్తామని చెప్పాం . ఆనాడు ఆల్మట్టి డ్యాము నిర్మాణం చేపడుతున్నపుడు ఈ శ్రీహరిగారు ఎక్కడున్నారు? వాళ్లంతా ఇక్కడే వున్నారు, ఆనాడు అది వారికి కనబడలేదు. వీళ్లు పది సంవత్సరాలు అధికారంలో వుండి గోదావరి నదీ జలాలు వృధాగా సముద్రంలో కలిసిపోతుంటే , ఇదే శ్రీహరిగారు ఇరిగేషన్ శాఖామాత్యులుగా వుండి కేవలం దేవాదులకు శంఖుస్థాపన చేసి, except mobilization of advances , ఒక్క రూపాయి కూడా దానికి ఖర్చు పెట్టిన పాపాన పోలేదు. ఈరోజు మీరా మాగురించి మాట్లాడేది?

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, మంత్రిగారు ఎంత బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారంటే, 2005 లో మంత్రిగారు బాబ్లీ ప్రాజెక్టుకు సంబంధించి దినపత్రికల ద్వారా దాని ప్రభావం గురించి మాట్లాడారు. మంత్రిగారు తెలుసుకోవాలి, లేకుంటే వారి కొలీగ్ దగ్గర నుంచైనా విషయాలు తెలుసుకోవాలి. 2005 లో బాబ్లీకి సంబంధించిన కేసు సుప్రీంకోర్టులో లేదు. మీరు తెలిసి మాట్లాడుతున్నారో, తెలియ మాట్లాడుతున్నారో, అసలు ఎందుకు మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడం లేదు.

(ఈ దశలో మంత్రి శ్రీ టి. జీవన్‌రెడ్డిగారు ఏదో చెప్పడానికి ప్రయత్నిస్తున్నారు.)

MR. SPEAKER : Mr. Srihari has made certain observations. He said that he got some information . Both of you sit down for a minute.

శ్రీ కడియం శ్రీహరి: (మైకు లేకుండా) 2005 లో మీరు ఆవిధంగా స్టేటుమెంటు ఇచ్చారని నిరూపించలేకపోతే నేను రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నాను. మీరు సిద్ధంగా వున్నారా?

MR. SPEAKER : Srihari garu is participating in the debate. వారి వెర్షన్ వారు చెబుతున్నారు. ఆ సమయంలో వారు సర్టెన్ కామెంట్స్ చేశారు. వాటికి ఆధారంగా సర్టెన్ న్యూస్ పేపర్స్ క్లిప్పింగ్స్ తన దగ్గర వున్నాయని చెబుతున్నారు. If Sriharigaru passes on those clippings to me, I will pass on them to you Ministergaru. You can definitely clarify on it.

శ్రీ టి. జీవన్ రెడ్డి : 2005 లో సుప్రీంకోర్టులో బాబ్లీ ప్రాజెక్టు వివాదం లేదని గౌరవ సభ్యులు చెప్పింది సత్యం . 2005 ను నేను ఏ సందర్భంగా కోట్ చేశాను ? తెలుగుదేశం పార్టీ వాళ్లు దీన్ని రాజకీయం చేస్తున్నారని చెప్పడానికి నేను దాన్ని కోట్ చేశాను. బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఏ పరిస్థితుల్లో కూడా శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు ఆయకట్టుకు నష్టం రాకుండా చూస్తామని చెప్పామే గానీ నష్టం రాదని చెప్పలేదు. That is clear. Definitely I quoted Supreme Court judgment. ఎందుకు కోట్ చేశానంటే, తెలుగుదేశం పార్టీ వాళ్లు చేసిన రాజకీయ ఆరోపణలకు జవాబుగా చెప్పానే తప్ప not pertaining to my statement. That statement was different. This government is committed. బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణంతో శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతాంగానికి ఏ పరిస్థితుల్లో కూడా నష్టం రాకుండా చూడడం జరుగుతుందని మేము చెప్పాం . Sir, today there are various newspapers. మేము ఒక వార్త చెబితే దాన్ని నాలుగు పేపర్లు నాలుగు రకాలుగా రాస్తున్నాయి.

MR. SPEAKER : He set the records straight now.

శ్రీ కడియం శ్రీహరి : మిత్రులు, మంత్రి జీవన్ రెడ్డిగారు రెండు విషయాలు తెలుసుకోవాలి. ఒకటి – నేను 2005 కు సంబంధించిన విషయం చెప్పాను. 2005 లో తెలుగుదేశం పార్టీ ప్రతినిధుల బృందం బాబ్లీ ప్రాజెక్టుకు వెళ్లి అక్కడ జరిగే పనులను పరిశీలించి, మే 12, 2005 నాడు గౌరవ ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లి, వారికి అన్ని వివరాలు చెప్పి, ఆ ప్రాజెక్టును అడ్డుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరాం . ఆనాడు ముఖ్యమంత్రిగారు, జీవన్‌రెడ్డిగారు, పొన్నాల లక్ష్మయ్యగారు, శ్రీధర్‌బాబుగారు ఏ రకమైన ప్రకటనలు ఇచ్చారన్నది పేపర్లలో వున్నాయి. ఇది మామూలుగా ఒక చెక్‌డ్యాం, వాళ్లు తాగునీటి కొరకు దీన్ని నిర్మాణం చేసుకుంటున్నారు. దీన్ని కావాలని తెలుగుదేశం పార్టీ వాళ్లు రాజకీయం చేస్తున్నారని చెప్పి 2005 లో

స్టేటుమెంట్లు ఇచ్చారు. అవన్నీ నాదగ్గర వున్నాయి. మీద్వారా వాటిని ముఖ్యమంత్రిగారికి, జీవన్‌రెడ్డిగారికి, పొన్నాల లక్ష్మయ్యగారికి, శ్రీధర్‌బాబుగారికి పంపిస్తాను, వాటిని వెరిఫై చేసుకోమని వారికి చెప్పండి.

రెండు – బాబ్లీకి సంబంధించిన విషయం ఒక్కటే సుప్రీంకోర్టులో వుంది. గోదావరి నదిపై నిర్మాణం జరుగుతున్న మిగతా పదకొండు ప్రాజెక్టులకు సంబంధించిన ప్రస్తావన ఎక్కడా లేదని జీవన్‌రెడ్డిగారు తెలుసుకుంటే మంచిదని నా అభిప్రాయం . విషయం తెలుసుకోకుండా ఎదురుదాడి చేయడం మంచిది కాదు. తెలంగాణాకు సంబంధించి ప్రత్యేకంగా యస్సారెస్పీ క్రింద మీరున్నారు, వారున్నారు, మేమూ వున్నాం, మనమందరికీ కూడా తీవ్రంగా నష్టం జరిగే ప్రమాదం వుంది. దయచేసి రాజకీయాలు చేయకుండా గోదావరి మీద మహారాష్ట్ర నిర్మిస్తున్న ప్రాజెక్టులను ఏవిధంగా అడ్డుకోవాలో ఆలోచన చేయండి . మీరు, మేము కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఆ ప్రాజెక్టులను ఎలా అడ్డుకోవాలో ముఖ్యమంత్రిగారికి సలహాలు ఇవ్వండి, లేదా ప్రభుత్వానికి సలహాలు ఇవ్వండి. వాస్తవాలు చెబుతుంటే దాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నం చేయడం సరైనది కాదు.

(ఈదశలో మంత్రి శ్రీ టి. జీవన్‌రెడ్డి ఏదో చెప్పడానికి ప్రయత్నిస్తున్నారు.)

Sir, I am not yielding. This is not at all good on his part.

MR. SPEAKER : Jeevanreddy garu, let him complete. I will give you an opportunity.

శ్రీ కడియం శ్రీహరి : మేము మే 12, 2005 నాడు ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లి విషయాలు చెప్పిన తర్వాత, ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు 19.5.2008 నాడు మన ఇంజనీర్లు బాబ్లీకి వెళ్లడం జరిగింది. వాళ్లు అక్కడికి వెళ్లొచ్చి – శ్రీరామ్‌సాగర్ జలాశయంలోనే బాబ్లీ నిర్మాణం జరుగుతోంది, మహారాష్ట్ర వాళ్లు అన్ని ఒప్పందాలను ఉల్లంఘించి నిర్మాణాలు చేస్తున్నారు, దాన్ని అడ్డుకోవలసిన అవసరం వుందని ముఖ్యమంత్రిగారికి, సంబంధిత మంత్రిగారికి వివరించడం జరిగింది.

మ.12.10

దాన్ని ఆధారంగా చేసుకుని తే.18.6.2005నాడు అందరూ ఎమ్‌పిలను తీసుకొని కేంద్ర జలవనరుల శాఖా మంత్రిని మన మంత్రిగారు కలవడం జరిగింది. ఈ లోపున నిర్మాణం జరుగుతూనే ఉంది. మేము దానికి ఆందోళన చేస్తూనే ఉన్నాము. దాని గురించి ప్రభుత్వం దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకువస్తూనే ఉన్నాము. అయినా పట్టించుకోలేదు. తరువాత తే.4.4.2006న కేంద్ర జలవనరుల శాఖామంత్రి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. దానిలో కేంద్ర జల సంఘం సాంకేతిక నిపుణులు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ప్రతినిధుల ఆధ్వర్యంలో బాబ్లీ ప్రాజెక్టు వ్యవహారాల పరిస్థితులను మే 26వ తేది లోపల నివేదిక సమర్పించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కమిటీ నివేదిక సమర్పించే వరకు బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణాన్ని మహారాష్ట్ర నిలుపుదల చేయాలని కూడా నిర్ణయించడం జరిగింది. దానికంటే ముందు కేంద్ర జలవనరుల సంఘం మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ అధికారులను పిలిచి అడిగింది. మీకు కేంద్ర జలవనరుల సంఘం అనుమతి, ప్లానింగ్ కమీషన్ అనుమతి ఉందా అని మహారాష్ట్రను అడగడం జరిగింది. ఏ రకమైన అనుమతులు లేకుండా నిర్మాణాలు ఎలా చేస్తున్నారని, బాబ్లీని వెంటనే ఆపాలని కేంద్ర జలవనరుల సంఘం, కేంద్ర జలవనరుల శాఖామంత్రిగారు మహారాష్ట్రను ఆదేశించడం జరిగింది. వారి ఆదేశాలను పరిగణనలోనికి తీసుకోకుండా

యథావిధిగా నిర్మాణం చేయడం జరిగింది. ముఖ్యమంత్రుల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలలో భాగంగా టెక్నికల్ కమిటీ రెండుసార్లు కూర్చోవడం జరిగింది. అప్పుడు వారు కొన్ని అబ్జర్వేషన్స్ చేశారు. మొదటిది the capacity of the barrage should be reduced to the bare minimum requirement of Government of Maharashtra which has been assessed by them as 1.09 tmc. From the area capacity ratio submitted by the Government of Maharashtra it was observed that at an FRL of 344.2 km., the capacity of the Babli Barrage reservoir is 1.038 tmc and at FRL 334.6 km. the capacity is 1.16 tmc. Therefore, if the FRL is kept at 334.5 Mts., the requirement of Government of Maharashtra can be met and this will reduce the height of the gates by 3.5 Mts. Gates will be closed only after 28th October depending on the inflows and the storage conditions of the SRSP to be mutually agreed by both the concerned States. ఈ రకమైన రిపోర్టు టెక్నికల్ కమిటీ ఇస్తే under the existing circumstances, this was discussed by the Committee as a viable option for consideration for amenable settlement of the issue. ఆ రోజు టెక్నికల్ రిపోర్టు ఇస్తే దీనిని సిడబ్ల్యుసి ఇదొక వయబుల్ ఆప్షన్‌గా రిఫర్ చేస్తే ఆ మీటింగుకు వెళ్లిన మన అధికారులు రిజెక్ట్ చేయకుండా మేము దీనిని ఒప్పుకోవడం లేదు , శ్రీరాంసాగర్‌లోని జలాశయంలోని బాబ్లీ నిర్మాణం జరుగుతుంది, ఏ రకమైన సవరణలకు ఒప్పుకోము, నీటి నిలువ సామర్థ్యం పెంటే ప్రయత్నం చేసినా మేము సిద్ధంగా లేమని ఆ రోజు మన అధికారులు రిజెక్ట్ చేసి ఉంటే బాగుండేది . వారు ఏమి చేశారంటే ఈ ఆప్షన్ మీద మా రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగి మళ్లీ వస్తామని రావడం జరిగింది. మన రాష్ట్ర ప్రభుత్వం చాలా ఆలస్యంగా, మేము రిజెక్ట్ చేస్తున్నట్టుగా ప్రతిపాదనలు పంపడం జరిగింది. తే.26.5.2006న ఈ రిపోర్టు సబ్‌మిట్ చేయక ముందునుంచే 1.5.2006 నుండే బాబ్లీ పనులు ప్రారంభించడం జరిగింది. ముఖ్యమంత్రుల ఒప్పందంలో కుదుర్చుకున్న మేరకు రిపోర్టు సబ్‌మిట్ చేయడమే ఒక డెడ్‌లైన్‌గా పెట్టుకున్నారు. కాని రిపోర్టులో ఉన్న అంశాలను పరిశీలించి మరల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేసి ముందుకు పోవాలన్న ఆలోచన వారికి ఆ నిమిషంలో రాలేదు. రిపోర్టు సబ్‌మిట్ చేశాము కాబట్టి కేంద్ర జలవనరుల సంఘం కూడా మహారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆల్టర్నేటివ్ ప్రపోజల్‌కు అంగీకారం తెలిపింది కాబట్టి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఏ రకమైన అభ్యంతరం రాలేదు కాబట్టి మా నిర్మాణం కొనసాగిస్తామని జూన్ 1, 2005 నుండి తిరిగి వారి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ పరిస్థితులలో తే.3.7.2006లో తిరిగి ప్రతిపక్షాలన్నీ ఆందోళన చేసిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం తిరిగి తే.3.7.2006న సుప్రీంకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ వేయడం జరిగింది. తే.10.4.2007న తెలుగుదేశం బృందం బాబ్లీ ప్రాజెక్టును సందర్శించడం జరిగింది. మహారాష్ట్ర పోలీసులు మమ్ములను అడ్డుకొని లాఠీఛార్జి చేయడం జరిగింది. తే.24.4.2007న పోచంపాడు వద్ద తెలుగుదేశం పార్టీ పెద్దయెత్తున వేలమంది రైతులను సమీకరించి ఆందోళన చేయడం జరిగింది. తే.3.7.2006లో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున పాల్గొన్న అడ్వకేట్లు సమర్థవంతమైన వాదనలు వినిపించకపోవడం వల్ల తే.26.4.2007న బాబ్లీ కేసులో సుప్రీంకోర్టు ఇంటీరియమ్ ఆర్డర్ పాస్ చేయడం జరిగింది.

(డా.జి. కుతూహలమ్మ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

The State of Maharashtra may go ahead with the construction of Babli barrage. It shall not install the proposed gates until further orders. ఇది మొదటి ఆర్డర్. అందులోనే As the State of Maharashtra is permitted to proceed with the construction at its own risk, it will not claim any equity by reason of the construction being carried on by it.

వాటిని ఆధారంగా చేసుకొని మహారాష్ట్ర ప్రభుత్వం బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణాన్ని ముందుకు తీసుకువెళుతూ వచ్చింది. బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం మొత్తం పూర్తి అయింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు

గేట్సు పెట్టడం ఒక్కటే ఆగిపోయింది. గేట్సు ఫ్యాబ్రికేషన్ కూడా పూర్తి అయింది. ఏ నిమిషంలో అయినా బాబ్లీ దగ్గర గేట్సు పెట్టే అవకాశాలున్నాయి. శ్రీరాంసాగర్ జలాశయంలో బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం చేస్తే అంతకు ముందు జరిగిన ముఖ్యమంత్రుల సమావేశాన్ని , బచావత్ అవార్డును ఉల్లంఘించినట్టు కాదా? నదీ ప్రవాహాన్ని అడ్డుకునే విధంగా నిర్మాణాలు చేస్తుంది. కేంద్ర జలవనరుల సంఘం అనుమతి, ప్లానింగ్ కమీషన్ అనుమతి లేకుండా నిర్మాణాలు చేస్తుంటే సమర్థవంతమైన వాదనలు వినిపించి మనం స్టే పొందకుండా ఇంటీరియమ్ ఆర్డర్స్ తెచ్చుకున్నాము. ఆ ఆర్డర్సుతోనే మనం గెలిచామని సంబరపడ్డాము. శ్రీరాంసాగర్ జలాశయంలో నిర్మాణం చేస్తే 1070 ఎఫ్ఆర్ఎల్ పెట్టి నిర్మాణం చేస్తుంటే శ్రీరాంసాగర్ నిండుగా ఉంటే బాబ్లీ గేట్లు తెరిస్తే అక్కడున్న జలాశయంలో ఉన్న నీటిని మహారాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకునే విధంగా వారు నిర్మాణం చేస్తుంటే మనం విజయం సాధించినట్టు అవుతుందా? నాకు అర్థం కాలేదు. బాబ్లీకంటే ప్రమాదకరమైన రీతిలో గోదావరి నది పైన బాబ్లీకి ఎగువన ఇంకొక 11 ప్రాజెక్ట్సు నిర్మాణం చేస్తున్నారు. ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. బచావత్ అవార్డు ప్రకారం , కేంద్ర జలవనరుల సంఘం అనుమతి ప్రకారం, ప్లానింగ్ కమీషన్ అనుమతి తీసుకొని నాందేడు వద్ద విష్ణుపురి ప్రాజెక్టు నిర్మాణం చేశారు. దాని నీటి నిల్వ సామర్థ్యం 3 టిఎమ్‌సి మాత్రమే. కాని 3 టిఎమ్‌సి నుండి 80 వేల ఎకరాలకు సాగునీరు అందించడమేకాక నాందేడు పట్టణానికి, చుట్టు ప్రక్కన ఉన్న 104 గ్రామాలకు నీరు అందిస్తున్నారు.

ము 12.20

విష్ణుపురి ప్రాజెక్టు డిజైను. మంత్రి పొన్నాల లక్ష్మయ్య గారు ఇంజనీరు, వారికి విష్ణుపురి ప్రాజెక్టు యొక్క డిజైన్లు ఏ రకంగా వుందో, మిగతా 12 ప్రాజెక్టుల యొక్క డిజైన్లు ఏ రకంగా వున్నాయో తెలుసు. మొత్తం రివర్‌లో రోడ్ కమ్ బ్యారేజ్ కట్టడం, నీటిని నిలువ చేయడం, రెండు వైపులా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ పెట్టడం, రైతులందరినీ అనాథరైజ్డ్ మోటార్స్ పెట్టుకునే విధంగా ప్రోత్సహించడం, 365 రోజులు నీటిని లిఫ్ట్ చేసుకునే విధంగా అక్కడ వాళ్లు ప్రయత్నం చేస్తున్నారు. దురదృష్టం ఏమిటంటే,బాబ్లి విషయాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే దాని పైన మేము ఆందోళన చేశాము, దాని పైన మేము సుప్రీంకోర్టుకు వెళ్లామని చెబుతున్నారు. బాబ్లితో సమానంగా మహారాష్ట్ర ప్రభుత్వం అన్ని ఒప్పందాలు ఉల్లంఘించి 12 ప్రాజెక్టులను నిర్మాణం చేస్తుంటే, నిద్రపోతున్నారా అని అడుగుతున్నాను. కనీసం ఎక్కడైనా ఈ 12 ప్రాజెక్టులకు సంబంధించిన ప్రస్తావన కేంద్ర జలవనరుల సంఘం దగ్గర కాని లేదా మహారాష్ట్ర ప్రభుత్వానికి గాని ఎప్పుడైనా మనం అభ్యంతరం తెలిపామా అని అడుగుతున్నాను. ఎక్కడైనా కేంద్ర జలవనరుల సంఘం మంత్రికి కానీ లేదా ప్రధాన మంత్రికి కానీ, యు.పి.ఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధి గారికి గాని మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపైన నిర్మాణం చేస్తున్న ఈ 12 ప్రాజెక్టుల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకించి తెలంగాణా ప్రాంతానికి తీరని అన్యాయం జరగబోతున్న విషయాన్ని ఎన్నడైనా వారి దృష్టికి తీసుకొచ్చామా అని నేను అడుగుతున్నాను. మేము మొన్న 17,18,19వ తేదీలలో తెలుగుదేశం పార్టీ ప్రతినిధుల బృంధం మహారాష్ట్రలోని ఈ అక్రమ ప్రాజెక్టులను సందర్శించడానికి వెళ్లడం జరిగింది. ప్రాజెక్టుల పనులు తీరు చూస్తే ఎంత వేగంగా ఆ ప్రాజెక్టులను పూర్తి చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందంటే, ఈ 12 ప్రాజెక్టుల నిర్మాణం కొరకు ప్రత్యేకంగా వారు ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. ఆ కార్పొరేషన్ ద్వారా జూన్, 2009 వరకూ ఈ 12 ప్రాజెక్టులు పూర్తయ్యే విధంగా వేగంగా పనులు చేస్తున్నారు. ప్రాజెక్టు దగ్గర సివిల్ వర్క్సుతోబాటుగా గేట్స్‌ని కూడా సైట్ దగ్గరనే ఫ్యాబ్రికేట్ చేస్తున్నారు. బాబ్లీని మనం సుప్రీంకోర్టు ఆదేశాలను

చూపించి బాబ్లీ దగ్గర గేట్లు పెట్టుకోకుండా అడ్డుకోగలుగుతామేమో గాని 12 ప్రాజెక్టుల దగ్గర గేట్లు పెట్టుకోకుండా అడ్డుకోడానికి మన దగ్గర ఏమీ లేదనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. బాబ్లీ ప్రాజెక్టుకు బహుశ: సుప్రీంకోర్టు ఆదేశాలున్నాయి కాబట్టి మహారాష్ట్ర ప్రభుత్వం గేటు పెట్టుకోకపోవచ్చు కాని ఆ పైన ఉన్న 12 ప్రాజెక్టులకు గేట్లు పెడితే ఏ రకమైన ప్రమాదం ముంచుకొస్తుందనేది ఒకసారి మీరందరూ కూడా ఆలోచించవలసిందిగా నేను కోరుతున్నాను. ఈనాడు 12 ప్రాజెక్టులు అప్పెగావ్ ప్రాజెక్ట్, హిరోడ్‌పూర్ ప్రాజెక్ట్, జోగులాదేవి ప్రాజెక్ట్, ముంగ్రుల్ ప్రాజెక్ట్, రాజాతక్లి ప్రాజెక్ట్, దాలేగావ్ ప్రాజెక్ట్, ముదుగల్ ప్రాజెక్ట్, మూలి ప్రాజెక్ట్, లోని సావంగి ప్రాజెక్ట్, డిగ్రాస్ ప్రాజెక్ట్, అందూరా ప్రాజెక్ట్, విష్ణుపురి ప్రాజెక్ట్‌లు. ఈ 12 ప్రాజెక్టుల పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. ఒకొక్క ప్రాజెక్టు మీద వంద నుండి నూట యాభై కోట్ల రూపాయల వరకూ ఖర్చు పెడుతున్నారు. ఔరంగాబాద్ దగ్గరున్న జైక్‌వాడి రిజర్వాయర్ మొదలుకొని పోచంపాడు ప్రాజెక్టు వరకూ 422 కిలోమీటర్ల పొడవున్న గోదావరి నదిపైన ఈ 12 ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతున్నాయి.

ఈ 12 బ్యారేజీల డిజైన్‌ను వారు ఎంత చక్కగా చేశారంటే, బాబ్లీ దగ్గర నీటిని నిలువ చేస్తే దాని ముందున్న అందూర ప్రాజెక్ట్ వరకూ నీరు ఎక్స్‌టెండ్ అవుతుంది. అందూర ప్రాజెక్ట్ దగ్గర నీటిని నిలువ చేస్తే ఆ నీరు డిగ్రాస్ వరకూ ఎక్స్‌టెండ్ అవుతుంది. డిగ్రాస్ దగ్గర నీటిని నిలువ చేస్తే ఆ నీరు లోని సావంగి వరకూ ఎక్స్‌టెండ్ అవుతుంది. అంటే మొత్తంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు మొదలుకొని జైక్వాడి ప్రాజెక్టు వరకూ ఈ 12 ప్రాజెక్టులు పూర్తయితే 422 కిలోమీటర్ల పొడవున గోదావరి నదిలో పది మీటర్లలోతున నీళ్లు ఉండే అవకాశం 365 రోజులూ ఉంది. అంటే 422 కిలోమీటర్ల పొడవున 500 మీటర్ల వెడల్పుతో పది మీటర్ల డెప్త్‌తో గోదావరి నదిలో నీరు నిలువ ఉంటే టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ చెప్పిన అంచనాల ప్రకారం యాభై టీయంసీల నీటిని నిలువ చేసుకునే అవకాశం ఉంది. అన్ని బ్యారేజీల దగ్గర, అన్ని ప్రాజెక్టుల దగ్గర ఇరువైపులా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ పెట్టి అనాథరైజ్డ్ పంప్స్ ఇచ్చి వంద టీయంసీల వరకూ కూడా నీటిని లిఫ్ట్ చేసుకునే అవకాశం ఉంది. ఒకసారి ఆలోచించండి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువన గోదావరి నదిలో వంద టీయంసీలు లిఫ్ట్ చేసే అవకాశం మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటే శ్రీరాంసాగర్‌కు చుక్క నీరు వచ్చే అవకాశం లేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉంది. అదే మేము ఆందోళన చేస్తున్నాము. ఇందులో రాజకీయాలు లేవని చెప్పి ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. దురదృష్టం ఏమిటంటే, మన నీటిపారుదల శాఖ ఏమి చేస్తుంది? మన నిఘా విభాగాలు ఏమి చేస్తున్నాయి? 2006లో వాళ్లు ఈ ప్రాజెక్టులు ప్రారంభించారు. 2008లో ఉన్నాము. జూన్, 2009లో ఆ ప్రాజెక్టులన్నీ పూర్తి కాబోతున్నాయి. రెండు సంవత్సరాలు గడిచినా మీ దగ్గర సమాచారం లేదంటే ఇంతకంటే సిగ్గుచేటు అయిన విషయం ఏమిటని అడుగుతున్నాను. ఒకవైపు మేము వెళ్లి ఈ సమాచారాన్ని తీసుకొస్తుంటే మహారాష్ట్రకు తెలుగుదేశం పార్టీ వాళ్లు రాజకీయం చేయడానికి వెళ్లారని మంత్రి గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులంటారు. మేము అన్ని రకాల ఇబ్బందులను ఓర్చి, వాస్తవంగా ఒక రాత్రి మేము దారి తప్పి గోదావరి నది వెంట కాలినడకన ప్రయాణం చేసి, మీకు ఇప్పుడు నా దగ్గరున్న ఫోటోలు కూడా ఇస్తున్నాను మంత్రి గారూ. మేము సైట్‌లో తీసిన ఫోటోలు మా దగ్గరున్నాయి. రాత్రి పూట వెళ్లి తీసుకొచ్చిన ఫోటోలు మా దగ్గరున్నాయి. ఆ రకంగా మేము 12 ప్రాజెక్టులను పరిశీలించి ఆ పనులు జరుగుతున్న విషయాలను చూచి ఆ మొత్తం ఫోటోలు, సీడీలు అన్నీ తీసుకొచ్చి ముఖ్యమంత్రి గారికి అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారు అవన్నీ చూసిన తరువాత స్పందించారు. 12 ప్రాజెక్టులు కడుతున్నారు, చాలా అన్యాయంగా కడుతున్నారు. I am also equally worried. తప్పకుండా మనందరం కలిసి ఈ ప్రాజెక్టులను అడ్డుకుంటామని చెప్పి వారు మాట్లాడడం జరిగింది. కాని, ఈరోజు దురదృష్టం

ఏమిటంటే, రాష్ట్ర ప్రభుత్వం ఎందుకో గాని నదీజలాల వినియోగం, పంపిణీకి సంబంధించి ఎగువ రాష్ట్రాలు ఒప్పందాలను ఉల్లంఘిస్తుంటే అడ్డుకోలేకపోతున్నారు.

ఈరోజు కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబునల్ విషయంలో కాని లేదా వంశధార ప్రాజెక్టుల విషయంలో గాని, గోదావరి వాటర్ డిస్‌ప్యూట్ విషయంలో గాని లేదా పెన్నా విషయంలో కాని ఎగువ రాష్ట్రాలతో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించే విషయంలో మనం నిర్లక్ష్యం వహించామనేది ఈరోజు చాలా స్పష్టంగా ఈనాడులో కూడా రావడం జరిగింది. నీరు వచ్చే దారేదని ఈనాడులో చాలా స్పష్టంగా చెప్పారు. చాలా పెద్ద ఐటెమ్ వచ్చింది. చాలా వివరంగా ఇచ్చారు. మన ప్రభుత్వం అంతర్ జలాల వివాదాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నది. అధికారులను ఎప్పటికప్పుడు మారుస్తున్నారు, పట్టించుకోవడం లేదు. దీనివల్ల మన రాష్ట్రానికి నదీజలాల పైన మనకున్న హక్కులను మనం పోగొట్టుకునే అవకాశం ఉందని చెప్పి కూడా చాలా స్పష్టంగా అందులో పొందుపరచడం జరిగింది. ఒక వైపు కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబునల్‌లో ఎగువన కర్నాటక ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రాజెక్టులను అడ్డుకోలేకపోయాము, కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబునల్‌లో మన అసమర్థ వాదన వల్ల, మన అడ్వొకేట్స్ యొక్క అసమర్థ వాదన వల్ల మనం నష్టపోవడం జరిగింది. ఈరోజున గోదావరి వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్‌లో కూడా మనం బాబ్లీ పైన సుప్రీంకోర్టులో వేసిన విషయంలో కూడా మన అడ్వొకేట్స్ యొక్క అసమర్థ వాదన వల్ల మనం నష్టపోతున్నాము. విచిత్రమైన విషయం ఏమిటంటే, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఎం.పి అయిన మధుయాష్కి గారు, టి.ఆర్.ఎస్‌కి సంబంధించిన ఎం.పి అయిన వినోద్‌కుమార్ గారు, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన మా వరంగల్ ఎం.పి ఎర్రబెల్లి దయాకర్‌రావు గారు వీళ్ల ముగ్గురూ సుప్రీం కోర్టులో కేసు వేశారు. అయితే సుప్రీంకోర్టులో కేసు వాదనకు వచ్చినప్పుడు రాష్ట్రప్రభుత్వం తరపునున్న న్యాయవాది వీళ్లకు లోకస్ స్టాండీ లేదు, వీళ్ల పిటీషన్‌ను ఎంటర్‌టెయిన్ చేయవలసిన అవసరం లేదని చెప్పి మహారాష్ట్ర అడ్వొకేట్ చెప్పవలసిన విషయాన్ని ఆంధ్రప్రదేశ్ అడ్వొకేట్ గారు చెప్పారు. అప్పుడు జడ్జి రవీంద్రన్ గారు అన్నారు. మీరు మహారాష్ట్ర ప్రభుత్వం తరపున వాదిస్తున్నారా లేక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున వాదిస్తున్నారా అని. వాళ్లు మీ రాష్ట్రానికి సంబంధించిన ఎం.పీలే కదా, మీకు వాళ్లు సపోర్ట్ చేస్తున్నారు కదా, మీకు వచ్చిన ఇబ్బంది ఏమిటని రవీంద్రన్ గారు అన్నారు. కాని, మన దగ్గర సమాధానం లేదు. రెండవ సారి ఇంకొక తప్పు జరిగింది. అది ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా వచ్చి ఉంటుంది. Parasaran మాట్లాడుతూ నోరుజారి ఇది రెండు రాష్ట్రాల మధ్యన జలవివాదాలకు సంబంధించిన విషయమని చెప్పారు. వెంటనే జడ్జి గారు అన్నారు. రెండు రాష్ట్రాల మధ్యన జలవివాదాలకు సంబంధించి ఇష్యూ అయితే మీరు ట్రిబునల్‌కి వెళ్లండి. ఇంటర్ స్టేట్ వాటర్ డిస్‌ప్యూట్ యాక్ట్ ప్రకారం మీరు ట్రిబునల్‌కి వెళ్లండి, మా దగ్గరకు ఎందుకు వచ్చారని అడిగారు. ఈ విధంగా మన వాదనలు సరైన విధంగా లేకపోవడం వల్ల బలమైన ఆధారాలుండి, హక్కులు ఉండి కూడా, వాళ్లకు అనుమతులు లేకుండా వాళ్లు ప్రాజక్టుల నిర్మాణాలు చేస్తున్నారు. నేను ముఖ్యమంత్రి గారికి, మీ అందరికీ ఒకే ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు 12 ప్రాజెక్టులు గోదావరి నదిపైన నిర్మాణం జరుగుతున్నాయి. జూన్, 2009 వరకూ అవి పూర్తయ్యే అవకాశం వుంది. వచ్చే వర్షాకాలం నాటికే అవన్నీ వాళ్లు ఆపరేట్ చేయాలనే ఆలోచన చేస్తున్నారు. మేము తెలుసుకున్న సమాచారం ప్రకారంగా రైతులందరికీ కూడా, ఒక్కొక్క రైతుకు ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున కో-ఆపరేటివ్ బ్యాంక్స్ ద్వారా, కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా వాళ్లు ఆర్థిక సహకారం అందజేస్తున్నారు. మీరు మోటార్స్ కొనుక్కోండి, 365 రోజులు గోదావరి నదిలో నీళ్లు ఉంటాయి, మీరు ఉపయోగించుకోండి అనే విధంగా వాళ్లు మాట్లాడుతున్నారు. కాని, ఈనాడు ఒక్క విషయం మనం గమనించాలి అధ్యక్షా. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ యొక్క నీటి నిలువ సామర్థ్యం 112 టి.యం.సిల నుండి 85 టి.యం.సిలకు పడిపోయింది.

మ. 12.30

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పైన ఒత్తిడి పెరుగుతుంది. శ్రీరాంసాగర్ స్టేజ్.1 క్రింద తొమ్మిది లక్షల అరవై ఎనిమిది వేల హెక్టార్లకు సాగు నీరు అందించే విధంగా మనం ఆయకట్టు తయారుచేసాము. అదే విధంగా ఎస్.ఆర్.ఎస్.పి రెండవ దశ క్రింద వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలలోని నాలుగు లక్షల నలభై వేల హెక్టార్లకు సాగునీరు అందించే విధంగా ఆయకట్టు తయారుచేస్తున్నాము. శ్రీరాంసాగర్ వరద కాలువ క్రింద కరీంనగర్, వరంగల్, నల్గొండ రెండు లక్షల ఇరవై వేల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా ఆయకట్టు డెవలప్ చేసాము. నిజామ్‌సాగర్ క్రింద ఉన్నటువంటి ప్రాంతానికి నీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఆలీసాగర్ గుత్పా ప్రాజెక్టులను తీసుకొచ్చాము. గుత్పా ద్వారా నిజామాబాద్‌లోని 38 వేల ఎకరాలకు నీరు అందిస్తున్నాము. అలీసాగర్ ద్వారా 54 వేల ఎకరాలకు నీరు అందిస్తున్నాము. ఈ రెండు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్. శ్రీరాంసాగర్ స్టేజ్.1, శ్రీరాంసాగర్ స్టేజ్.2, శ్రీరాంసాగర్ వరద కాలువ, సరస్వతి ఇవన్నీ ఎస్.ఆర్.ఎస్.పి పైన ఆధారపడి ఉన్నాయి. వీటి ద్వారా 17 లక్షల ఎకరాలకు సాగునీరు అందించవలసిన అవసరం ఉంది. అదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, నల్గొండ, ఖమ్మం జిల్లాలలో ఆయకట్టు విస్తరించబడి ఉంది. మనం జలయజ్ఞం ద్వారా అనేక ప్రాజెక్టుల నిర్మాణాలను చేపడుతున్నాము. తెలంగాణాలో అన్నీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ మాత్రం వేరు. అలాంటి ప్రాజెక్ట్‌కి సంబంధించి ఎగువ ప్రాంతంలో మహారాష్ట్ర ప్రభుత్వం 12 ప్రాజెక్టులను నిర్మిస్తుంది. వంద టి.యం.సిల నీరు అక్రమంగా వాడుకుంటుంది. దీని వల్ల 18 లక్షల ఎకరాలు ఎడారిగా మారే ప్రమాదం ఉందని తెలిసినా కూడా పట్టించుకోవడం లేదంటే విచారకరం. నేను ముఖ్యమంత్రి గారిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక వేళ శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఎండిపోతే, దిగువ ప్రాంతానికి నీరు రాకపోతే తెలంగాణా ప్రాంతమంతా ఎడారిగా మారే ప్రమాదం ఉంది. మన ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తవుతాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. అలాంటి పరిస్థితులలో ఈ ప్రాజెక్టును పట్టించుకోవలసిన అవసరం ఉంది. అన్నీ ఉల్లంఘించి మహారాష్ట్ర ప్రభుత్వం 12 ప్రాజెక్టులు కడుతుంటే చూస్తూ ఊరుకోవడం సమంజసం కాదు. రేపు ప్రజలెవరూ మనల్ని క్షమించరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. రాజకీయాలకు అతీతంగా మనం దీని పై దృష్టి సారించాలి. టి.డి.పి, కాంగ్రెస్ హయాంలో జరిగింది అని అనరు. పొన్నాల లక్ష్మయ్య గారు భారీ నీటి పారుదల శాఖా మంత్రిగా ఉన్నప్పుడు ఈ విధంగా జరిగిందని అంటారు. ఆ విధంగా మీకు మచ్చ ఉండిపోతుంది. కేవలం ఒక బాబ్లీ ప్రాజెక్ట్ గురించి మాత్రమే మాట్లాడం కాదు, 12 ప్రాజెక్టుల గురించి కూడా మాట్లాడవలసిన అవసరం ఉంది. పోరాటం చేయవలసిన అవసరం ఉంది. కేంద్రప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి, వాటిని అడ్డుకోవలసిన అవసరం ఉంది. మన ముఖ్యమంత్రి గారికి మన్మోహన్ సింగ్ గారి దగ్గర, సోనియాగాంధి గారి దగ్గర పలుకుబడి ఉంది కాబట్టి ఆ పలుకుబడిని ఉపయోగించి గోదావరి నదిపైన మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఈ అక్రమ ప్రాజెక్టులను ఆపించాలని కోరుతున్నారు. జలయజ్ఞం ద్వారా మీరు కాటన్ దొరలా మిగిలిపోతారని అనుకుంటున్నారేమో? తెలంగాణా ప్రజల తరపున మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. ఈ 12 ప్రాజెక్టులను అడ్డుకుని, తెలంగాణా భావాన్ని, ఎస్.ఆర్.ఎస్.పి కాపాడాలని కోరుతున్నాను. అందుకు మమ్మల్ని ఎక్కడికి రమ్మన్నా వస్తాము. తెలంగాణా భావాన్ని కాపాడుకుందాము. తెలంగాణాను ఎడారిగా మార్చి, పొట్ట చేతపట్టుకొని ప్రజలందరూ వలసలు వెళ్లే పరిస్థితిని తీసుకురావద్దని కోరుతున్నాను. ఏ రకంగా ఈ 12 ప్రాజెక్టులను ఆపాలనే విషయాన్ని ఆలోచించాలి.

అంతేకాని, ఎదురుదాడి చేసి తప్పించుకోవాలని చూస్తే రేపు మా తెలంగాణా ప్రజలు క్షమించరని గుర్తుపెట్టుకోవలసిందిగా ఈ సందర్భంగా తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

MADAM DEPUTY SPEAKER: I have an announcement to make.

## ప్రకటన

## బిల్సుకు ఎమెండ్‌మెంట్స్ గడువు గురించి

I am to announce to the House that the following Bills will be taken up by the Assembly in the evening sitting on Wednesday, the 3rd December, 2008 and the amendments to the Bills will be received today upto 5.00 p.m.

1. The Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2008 (L.A.Bill No.33 of 2008).

2. The Andhra Pradesh Farmers' Management of Irrigation Systems (Amendment) Bill, 2008 (L.A.Bill No.32 of 2008.)

## సభా కార్యక్రమము

## డీజిల్, పెట్రోలు, వంట గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ నిరసన చేస్తున్న ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడం గురించి

శ్రీ నోముల నర్సింహయ్య: ఈరోజు చాలా సీరియస్ ఇష్యూస్ పైన సభలో చర్చ జరిగింది. ఇంతకుముందు డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్‌కి సంబంధించి బయట ప్రొటెస్ట్ చేస్తుంటే పోలీసులు మా సి.పి.ఐ(యం) పార్టీ కార్యదర్శి అయిన రాఘవులు గారిని, సి.పి.ఐ పార్టీ కార్యదర్శ అయిన నారాయణను, ప్రతిపక్షనాయకులైన చంద్రబాబు నాయుడి గారిని అదే విధంగా టి.ఆర్.ఎస్ నాయకులను అరెస్ట్ చేశారు. సభ జరుగుతుంది కాబట్టి హోంమినిస్టర్ గారు వాస్తవ విషయాలు తెలియజేస్తే మంచిది. ప్రభుత్వం ఖచ్చితంగా ఒక ఆలోచనతో, ఈ విషయం పై స్పష్టంగా తమ అభిప్రాయాన్ని తెలియజేయడం మంచిదని మీ ద్వారా మనవి చేస్తున్నాను. గొంతు నొక్కే కార్యక్రమాలు సరైనవి కావని తెలియజేస్తున్నాను.

డా.ఎన్.జనార్ధన్‌రెడ్డి: అధ్యక్షా, మా లీడర్‌ని అరెస్ట్ చేశారు. మనం ఇంతకు ముందు సభలో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ పైన చర్చించుకున్నాము. వాటి ధరలను తగ్గించాలని డిమాండ్ చేసాము. దానికి సరైన సమాధానం ప్రభుత్వం నుండి రాలేదు. రాష్ట్రంలో కనీసం ఫ్రీడం అఫ్ స్పీచ్, ఫ్రీడం మూవ్‌మెంట్, ఫండమెంటల్ రైట్స్ అనేవి ప్రజలకు లేకుండా ముఖ్యంగా రాజకీయ నాయకులకు లేకుండా పరిపాలన సాగించడం బాధాకరం. తక్షణమే, హోం మినిస్టర్ గారిని, ముఖ్యమంత్రి గారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి. ప్రతిపక్షనాయకులను అన్యాయం అరెస్ట్ చేయడం తప్పు. హోంమినిస్టర్ గారిని వెంటనే సభలోకి రమ్మనండి. ఎందుకు అరెస్ట్ చేయవలసి వచ్చిందో చెప్పమనండి. దీనిని మేము తప్పు పడుతున్నాము. హోం మినిస్టర్ గారు వచ్చి స్టేట్‌మెంట్ ఇవ్వాలని మేము కోరుతున్నాము.

మేడమ్ డిప్యూటి స్పీకర్: క్యాబినెట్ మినిస్టర్స్‌కి జాయింట్ రెస్పాన్సిబిలిటీ ఉంటుంది. వారు హోంమినిస్టర్ గారి దృష్టికి తీసుకెళ్తారు.

మ.12.40

అధ్యక్షా, ఈ రోజు దేశవ్యాప్తంగా వామపక్షాలు, ఇతర ప్రతిపక్ష నాయకులు అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ అయిల్ ధరలు తగ్గిన నేపథ్యంలో మన దేశంలో పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గించడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిన అంశంపైన ఆందోళన చేస్తున్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి డా.కె.నారాయణ, సీపీఐ(యం) రాష్ట్ర కార్యదర్శి శ్రీ బి.వి.రాఘవులు, తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు శ్రీ కె.చంద్రశేఖరరరావు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకులు శ్రీ నారా చంద్రబాబునాయుడు హైదరాబాదులో శాంతియుతంగా ధర్నా చేస్తున్న సందర్భంలో పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని, వారిని పోలీసు స్టేషన్‌కు తరలించడాన్ని మేం నిరసిస్తున్నాం. ఈ అంశంపై హోంశాఖమంత్రి సభలో ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా ఆందోళనలు చేసే అవకాశం ఉన్నప్పటికీ అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తున్నాం. కావున దీనిపైన హోంమంత్రిగారు ఒక ప్రకటన చేయాలని మరోసారి మీద్వారా కోరుతున్నాం .

మేడం డిప్యూటీ స్పీకర్ : హోంమంత్రిగారికి చెబుతాం .

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, దేశంలో విపరీతంగా పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్య ప్రజల జీవితం అస్తవ్యస్తంగా తయారైన విషయం గురించి, జరిగిన సంఘటనల గురించి పొద్దున్నే సభలో చర్చించుకున్నాం. నిత్యావసరవస్తువుల ధరల పెరుగుదల విషయం, పెట్రోలు, డీజిలు ధరల విషయం చర్చించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంలో అన్ని పార్టీల నాయకులు అనగా సీపీఐ, సీపీఐ(యం), తెలంగాణ రాష్ట్ర సమితి, తెలుగుదేశం పార్టీలు నాయకులు రాష్ట్ర గవర్నర్‌ను కలిసి మెమోరాండం సమర్పించడానికి ప్రయత్నం చేస్తే వారిని అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగింది. మా పార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్‌రావుతోబాటు వివిధ పార్టీల నాయకులు నారాయణగారు, రాఘవులు గారు, చంద్రబాబు నాయుడుగారి లాంటి ప్రముఖులను కూడా అరెస్ట్ చేశారు. కాబట్టి తక్షణమే హోంమంత్రిగారు సభలో ప్రకటనచేసి, వారిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర సమితి పక్షాన డిమాండ్ చేస్తున్నాం .

శ్రీ టి.జీవన్‌రెడ్డి : అధ్యక్షా,........

(ప్రతిపక్ష సభ్యులనుంచి అంతరాయం)

మేడం డిప్యూటీ స్పీకర్ : మీరు ముందు వారు చెప్పేది వినండి. మీరు హోంమంత్రిని పిలిపించమన్నారు. జాయింట్ రెస్పాన్సిబిలిటీగా ఆయన ఏమి చెబుతారో వినండి. మీకు నచ్చకపోతే నచ్చలేదని చెప్పండి.

(అంతరాయం)

హోంమంత్రిగారిని పిలిపిస్తాం, మీరు కూర్చోండి. అన్ని శాసనసభ పక్ష నాయకులు హోంమంత్రిగారిని సభకు పిలిపించమన్నారు. మీరందరూ కూర్చోండి. నేను మంత్రిగారికి అవకాశం ఇచ్చాను. స్విచ్ వేయగానే బల్బ్ వెలిగినట్లుగా వెంటనే హోంమంత్రిగారు వచ్చేస్తారా?

శ్రీ టి.జీవన్‌రెడ్డి : అధ్యక్షా, కొన్ని రాష్ట్రాలలో శాసనసభ ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో త్వరలో పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గిస్తామని కేంద్ర పెట్రోలియం శాఖమంత్రి శ్రీ మురళీ దేవరా ప్రకటించడంతో ఎన్నికల సంఘం వారికి నోటీసు ఇచ్చింది. ఉత్తర భారతదేశంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నప్పుడు ఎన్నికల కోడ్ అమలులో ఉండగా..............

(అంతరాయం)

గతంలో తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన అనుభవం కలిగిన నాయకులకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్న విషయం తెలియదా? ఎన్నికలు పూర్తయిన తరువాత పెట్రోలు, డీజిల్ ధరల తగ్గింపుపై నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని, సానుకూలంగా పరిశీలిస్తామని చెప్పినందుకే కేంద్ర ఎన్నికల సంఘం కేంద్ర పెట్రోలియం శాఖమంత్రిగారికి నోటీసు ఇచ్చింది. ఇటువంటి సందర్భంలో గౌరవ ప్రతిపక్ష నాయకులు పెట్రోలు, డీజిల్ రేట్లు తగ్గించాలని ఆందోళన చేయడం చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. కొత్త చుట్టాలు కలిసినా మాకు అభ్యంతరం లేదు. ఏదైనా పోరాటం చేస్తే ఒక పద్ధతి ప్రకారం చేయాలి. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా కేంద్ర ప్రభుత్వం పెట్రోలు ధరల తగ్గింపుపై నిర్ణయం తీసుకోలేదు. అది సాధ్యమవుతుందా చెప్పమని మీద్వారా గౌరవసభ్యులను కోరుతున్నాను.

(డా.నాగం జనార్ధనరెడ్డినుంచి అంతరాయం)

మేడం డిప్యూటీ స్పీకర్ : హోంమంత్రిగారిని సభకు పిలిపిస్తాం.

(తెలుగుదేశం, తెరాస, సీపీఐ, సీపీయం సభ్యులు తమ సీట్లనుంచి లేచారు)

వారిని పిలిపించి ప్రకటన చేపిస్తాను.

(అక్రమ అరెస్ట్‌లను ఖండించాలి అంటూ తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

జీవన్‌రెడ్డిగారూ, మీరు కూర్చోండి. హోంమంత్రిగారిని పిలిపించి ప్రకటన చేయించాలని అందరు ఫ్లోర్ లీడర్స్ అడిగారు. నేను వారిని పిలిపిస్తాను.

(అంతరాయం)

మీరు అడిగినవన్నీ జరగవు.

డా.నాగం జనార్ధనరెడ్డి : అధ్యక్షా, సభను అయిదు నిమిషాలు వాయిదావేసి హోంమంత్రిని పిలిపించండి.

మేడం డిప్యూటీ స్పీకర్ : మీరు చెప్పినదే జరగాలా? మేం చెప్పేది కూడా వినండి. నేను హోంమంత్రిగారిని పిలిపిస్తాను. మీరు కూర్చోండి.

డా.నాగం జనార్ధనరెడ్డి : ప్రధాన ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్లలో పెట్టడం అన్యాయం.

(అక్రమ అరెస్టులను ఖండించాలి అంటూ తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

మేడం డిప్యూటీ స్పీకర్ : రాజేందర్‌గారూ, మీరు మాట్లాడతారా, లేదా? మీరు ప్రాజెక్టులపై స్వల్పవ్యవధి చర్చమీద మాట్లాడండి. నేను హోంమంత్రిని సభకు పిలిపిస్తాను.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, ఈ అంశం పూర్తయిన తరువాత మాట్లాడతాను. ముందు అరెస్టుల అంశంపై మాట్లాడతాను.

మేడం డిప్యూటీ స్పీకర్ : మీరు ప్రాజెక్టుల అంశంపైన మాట్లాడతారా? లేదా? మీరు చర్చలో పాల్గొనరా?

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, అన్ని పార్టీల ప్రముఖ నాయకులు అరెస్ట్ అయ్యారు. సమస్య తీవ్రతను గుర్తించాలి. అన్ని పార్టీలనుంచి కోరుతున్నాం . దయచేసి హోంమంత్రిగారిని పిలిపించండి. గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు కావున వారితోనైనా ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి. అవసరమైతే పది నిమిషాలు సభ వాయిదా వేయండి.

మేడం డిప్యూటీ స్పీకర్ : దీనికి సభ వాయిదా వేయవలసిన అవసరం లేదు.

(అంతరాయం)

శ్రీ ఈటెల రాజేందర్ : గౌరవ ముఖ్యమంత్రిగారు సభలోనే ఉన్నారు కాబట్టి వారిని చెప్పమనండి. తరువాత నేను బాబ్లీ ప్రాజెక్టు అంశంమీద మాట్లాడతాను.

మేడం డిప్యూటీ స్పీకర్ : మీరు చర్చలో పాల్గొనరా?

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, బాబ్లీ ప్రాజెక్ట్ అంశం చాలా ముఖ్యమైనది. తప్పకుండా మాట్లాడతాను. పెట్రోలు ధరల తగ్గింపుపై ఆందోళన చేస్తున్న ప్రముఖ నాయకులు అరెస్ట్ అయ్యారు.

మేడం డిప్యూటీ స్పీకర్ : మీరు ఒక విషయం వినండి. అన్ని ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆందోళన చేస్తున్నప్పుడు అరెస్ట్ చేసిన విషయం మీరు సభ దృష్టికి తీసుకొచ్చారు. మీ పార్టీల నాయకులు కాబట్టి మీకు వెంటనే సమాచారం వచ్చింది. ప్రభుత్వం కానీ, హోంమంత్రిగానీ సమాచారం తెప్పించుకొని చెప్పాలా, వద్దా?

శ్రీ పయ్యావుల కేశవ్ : ప్రభుత్వం ఆదేశించింది కాబట్టే అరెస్టులు జరిగాయి.

(అంతరాయం)

మేడం డిప్యూటీ స్పీకర్ ః ప్రభుత్వం ఆదేశించిన కాపీ ప్రతిని నాకు ఇవ్వండి. రాజేందర్‌గారూ, మీరు చర్చలో పాల్గొంటారా? లేదా?

శ్రీ ఈటెల రాజేందర్ ః అధ్యక్షా, హోంమంత్రి సభకు రావాలి, సమాధానం చెప్పాలి.

మేడం డిప్యూటీ స్పీకర్ ః వారు సమాచారం సేకరించాలి కదా.

మ.12.50

(తెలుగుదేశం, సిపిఎమ్, సిపిఐ, టిఆర్ఎస్ పార్టీలకి చెందిన గౌ.సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు చేరుకున్నారు)
(అక్రమ అరెస్టులు ఖండించాలి అని తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ ః శ్రీధర్‌బాబు గారూ మాట్లాడండి.

శ్రీ డి.శ్రీధర్‌బాబు (మంథని)ః మేడమ్ డిప్యూటీ స్పీకర్, ఈ రోజు గౌరవ స్పీకర్ గారు బాబ్లీ ప్రాజెక్టు తెలంగాణాకు సంబంధించిన ప్రత్యేకమైన అంశాన్ని గురించి ప్రస్తావనకు అనుమతిస్తే, ఆ అంశం గురించి మాట్లాడనీయకుండా కావాలని రాజకీయం చేస్తున్న విషయాన్ని మీరు గుర్తించాలి. బాబ్లీ అంశంపై constructive criticism కూడా తీసుకొని ముఖ్యమంత్రి గారు రాబోయే కాలంలో ఏమి చేయాలి, సమిష్టిగా నిర్ణయం తీసుకొని ఏమి చేద్దామనే ఒక మంచి ఆలోచన తోటి పోతుంటే పొద్దున క్వశ్చన్ అవర్‌లో ఈ అంశం దృష్టికి తీసుకు వచ్చినా గానీ కేవలం రాజకీయం చేద్దామని చూస్తున్నారు. తెలంగాణా ప్రాంతం నాలుగు జిల్లాలకు సంబంధించిన ప్రత్యేకమైన అంశాన్ని పక్కదోవ పట్టిద్దామని ఆలోచన చేస్తున్నారు. మేము అప్పీల్ చేస్తున్నాం. దయచేసి ఆలోచన చేయమనండి. ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ. బాబ్లీ ప్రాజెక్టు గానీ దాని పైన కడుతున్న 11 ప్రాజెక్టులు గానీ, ఈ సెన్సిటివ్ విషయం గురించి చర్చించకుండా పక్కదోవ పట్టించడానికి ఆలోచన చేస్తున్నారు, దాన్ని విరమించుకోమని కోరుతున్నాను. కొత్త చుట్టరికం చాలా రోజులు నడవదని ఆలోచన చేయమని కోరుతున్నాను. కొత్తగా సంబంధాలు ఏర్పడ్డప్పుడు ఏ విధంగా ముందుకు వెళ్లాలని తెలియని సందర్భంలో ఉన్నారు. దయచేసి బయటకు వస్తే మీకు ప్రత్యేకత ఉంటుందని మనవి చేస్తున్నాను. ఈ తెలంగాణాలో ఉన్న నాలుగు జిల్లాల గురించి మాట్లాడనీయకుండా మిమ్మల్ని, మమ్మల్ని వ్యూహం ప్రకారం అడ్డుకుంటుంటే.. తెలంగాణా అంశం గురించి మాట్లాడుతుంటే టిఆర్ఎస్ వారు కూడా ముందుకు రావడమేమిటి? వారికి చిత్తశుద్ధి ఉందో లేదో అడగండి అధ్యక్షా. బాబ్లీ ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి, వ్యతిరేకిస్తున్న విధానాల గురించి వారు వినదలచుకోలేదు. కేవలం రాజకీయం చేద్దామనే ఉద్దేశంతో ఉన్నారు. మీ ద్వారా ప్రతిపక్ష సభ్యులను కోరేదేమంటే బాబ్లీ అంశంపై మాట్లాడనీయమనండి. తెలంగాణాకు సంబంధించిన అభివృద్ధి అంశాల గురించి కూడా పూర్తి స్థాయిలో మీరు ఆలోచన చేయాలి. తెలంగాణా అభివృద్ధి పట్ల గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తున్న కృషిని కూడా దృష్టిలో పెట్టుకోండి.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం వద్ద గట్టిగా నినాదాలు చేయసాగారు)

MADAM DEPUTY SPEAKER : The House is adjourned to meet again at 8.30 AM tomorrow the 3rd December, 2008.

(Then the House adjourned at 12.56 p.m., to meet again at 8.30 a.m. on Wednesday, the 3rd December, 2008.)